ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
27-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 146 పేజీలు: 10+4 వెల: 6.50

**షాంఘై ఉమ్మడి తీర్మానంపై సంతకం చేయని రాజ్‌నాథ్**

**ఇరాన్ అణు కేంద్రాలు పూర్తిగా ధ్వంసమే: ట్రంప్**

5లో

**మాదక ద్రవ్యాలు విక్రయిస్తే ఆస్తులు జప్తు**

ప్రజా పోలీసింగ్‌తో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపి

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో డిఅడిక్షన్ సెంటర్లు

అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవంలో సిఎం చంద్రబాబు



గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుంటూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# డ్రగ్స్, గంజాయిపై 'వార్'

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 26:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ నినదించింది. డ్రగ్స్, గంజాయిపై యుద్ధం ప్రకటిస్తున్నట్టు సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ యుద్ధానికి ఎవరైనా అడ్డువస్తే తొక్కుకుంటూ వెళ్తామని హెచ్చరించారు.గురువారం గుంటూరులో ఫీవర్ ఆస్పత్రి జంక్షన్ నుంచి మిర్చి దాబా వరకు గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి 'డ్రగ్స వద్దు బ్రో' బ్యానర్ పట్టుకుని సీఎం నడిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలంటూ ప్రతిజ్ఞ చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిస చేసి... సమాజాన్ని పీడిస్తున్న మాఫియాను తరిమేద్దామని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే ఆస్తుల జప్తే. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడుతున్నాం. ప్రపంచంతో పోటీ పడాల్సి ఉంది. ఈ తరహా సమస్యలు పెరిగితే ఇబ్బందులు వస్తాయన్నారు. గంజాయి రవాణా, సాగు చేసే వారికి అల్టిమేటం జారీ చేస్తున్నా. సాగుచేసినా, బయట నుంచి తీసుకువచ్చి విక్రయించినా సహించేది లేదన్నారు. ఏజెన్సీ ఏరియాలో గంజాయి సాగుచేసే వారికి ప్రత్యామ్నాయాలు చూపామని, ఇంకా అదే పని చేస్తామంటే >>2

**సైబర్ నేరాలపై వేటుకు బలమైన**

# చట్టాలవసరం

**దానిపై వచ్చే సమావేశాల్లో చర్చ: డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు**

**సచివాలయం, జూన్ 26,ప్రభాతవార్త :** బెట్టింగ్ యాప్స్,లోన్‌యాప్స్ వల్ల ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని,అటువంటి సైబర్‌క్రైమ్స్ నుండి ఆమాయకులను కాపాడేందుకు బలమైన చట్టాలు,వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్,ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ సీ ్పకర్ కె.రఘురామకృష్ణం రాజు తెలిపారు.ఈ అంశంపై ప్రజలను,ప్రభుత్వాని ్న,ప్రభుత ్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసేందుకు వచ్చే శాసనసభ సమావేశాల్లో చర్చ జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.గురువారం రాష్ట్ర శాసనసభ భవనంలోని తమ ఛాంబర్‌లో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖపట్టణం ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుతో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్‌కి సంబంధించి భీమవరం నుండి తమ పిటీషన్స్ కమిటీకి ఒక ముఖ్యమైన పిటిషన్ వచ్చిందన్నారు.ఆ పిటీషన్‌పైనేడు జరిగిన శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు.బెట్టింగ్ యాప్స్,లోన్ యాప్స్ ద్వారా జరిగే సైబర్‌క్రైమ్స్ రోజు రోజుకి పెరిగిపోతూ ప్రజల జీవితాలు తారు మారు అవుతున్నా టయని,ఒక్క తెలంగాణా రాష్ట్రంలోనే గత ఏడాది 950మోసపోయినట్లు అధికార నివేదిక తెలుపుతుందన్నారు.అయితే రాష్ట్రంలో ఎంతమంది మోసపోయారనే విషయం ఖచ్చితంగా తెలియదని, కాని కొన్ని వేల మందికి పైనే మోసపోయి ఉండవచ్చని, దేశ స్థాయిలో ఎంతమంది మోసపోయారనే విషయం ఊహించడమే కష్టమన్నారు.

ఇంత తీవ్రంగా జరిగే సైబర్ క్రైమ్స్ నియంత్రణకు ఉన్న చట్టాలు, వాటిలో తీసుకురావాల్సిన మార్పులు, పోలీసుశాఖ చేస్తున్న కృషి తదితర అంశాలపై కూలంకుషంగా చర్చించడం జరిగిందన్నారు. గతంలో గేమింగ్ చట్టం 2020 ప్రకారం స్కిల్ గేమ్‌ను బ్యాన్ చేయడం సరికాదని కొందరు హైకోర్టుకు వెళ్ళినప్పుడు, ఏది >>2


గురువారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన వైఎస్ఆర్‌సీపీ ప్రతినిధిబృందం

# జగన్‌పై తప్పుడు కేసులు పెడుతున్న ప్రభుత్వం

రాజ్‌భవన్‌లో గవర్నర్‌నుకలిసి ఫిర్యాదు చేసిన వైఎస్సార్సీ బృందం

**జడ్‌ప్లస్ ఉన్నా కనీస భద్రత కల్పించడం లేదని ఆరోపణ**

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విజయవాడ రాజ్ భవన్‌లో వైయస్ఆర్‌సీపీ ప్రతినిధి బృందం గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను కలిసి విజ్ఞప్తి చేసింది. ఆయనకు పలు అంశాలపై వినతి పత్రం సమర్పించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలన, అప్రజాస్వామిక విధానాలు, కక్షసాధింపులో భాగంగా అక్రమ కేసుల బనాయింపు, ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌కు భద్రత కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనంపై విజయవాడ రాజ్‌భవన్‌లో వైయస్ఆర్‌సీపీ ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, మాజీమంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, అంబటి రాంబాబు, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగు నాగార్జున, పేర్ని వెంకట్రామయ్య, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యేలు తాటిపర్తి చంద్రశేఖర్, బూసినె విరూపాక్షి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైయస్ఆర్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ తదితరులు గవర్నర్‌ను కలిసి, రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలపై, ప్రభుత్వం చట్ట విరుద్ధంగా వ్యవహారిస్తున్న తీరుపై ఆయనకు వివరించారు. రాష్ట్రంలో >>2

**జగన్ క్వాష్ పిటిషన్‌పై**

# విచారణ నేటికి వాయిదా

**సింగయ్య మృతికేసులో జగన్-ఎ2**

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన కేసును క్వాష్ చేయాలని జగన్ సహా పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై నేడు న్యాయస్థానం విచారణ జరిపింది. డాక్యుమెంట్స్ సమర్పించేందుకు అడ్వకేట్ జనరల్ సమయం కోరారు. అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం పిటిషన్లపై తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. గుంటూరుజిల్లా రెంటపాళ్ల గ్రామ పర్యటన సందర్భంగా వాహనం ఢీకొని చీలి సింగయ్య మృతి చెందిన కేసులో మాజీ సిఎం రెండో నిందితుడిగా ఉన్నారు. దుర్గారావు అనే >>2

# సింగయ్య మృతి కేసు ప్రత్యక్ష సాక్షులను ప్రశ్నించిన పోలీసులు

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం జగన్ కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తులో భాగంగా పోలీసులు పలువురిని విచారిస్తున్నారు. నెల 16న ఏటుకూరు బైపాస్ సమీపంలో ఘటన జరగ్గా ప్రత్యక్షంగా చూసిన వారిని ఇప్పటికే కొందరిని పిలిచి ప్రశ్నించారు. ఆ సమయంలో ఏం జరిగింది.జగన్ ప్రయాణిస్తున్న కారు కింద సింగయ్య ఎలా పడిపోయాడు, >>2

# 'స్పేస్'లో ఏపి అగ్రగామి

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేలకోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరు పతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి...2025-2035 కాలానికి సంబం ధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. గురువారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థా నంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

**రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంతో 'స్పేస్ పాలసీ'**

**ప్రత్యక్షంగా 5 వేలు, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి**

**తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీల ఏర్పాటు**

**'పాలసీ 4.0'పై సమీక్షించిన సిఎం చంద్రబాబు**

**భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే**

సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తు న్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో అనుక్షణం నూతన ఆవిష్కరణలు చోటు చేసుకుం టాయని వివరించారు స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు >>2



# ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించిన శుక్లా, మరో ముగ్గురు

**విజయవంతంగా సాగిన డాకింగ్ ప్రక్రియ**

**పరిశోధనలకోసం 14 రోజులు అంతరిక్ష కేంద్రంలోనే**

**మానవసహిత అంతరిక్ష యాత్రలకు ఇది మరో ముందడుగు: శుక్లా**

2లో


గురువారం రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టును ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి షెకావత్. చిత్రంలో ఎంపీ పురందేశ్వరి, డి.సిఎం పవన్ తదితరులు

# పర్యాటకానికి పెద్దపీట

**రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టు, బొమ్మూరులో సైన్స్ కేంద్రం ప్రారంభించిన కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 26(ప్రభాతవార్త):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంయుక్త అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు సాధ్యం అని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. రాజమహేంద్రవరం పుష్కర ఘాట్‌లో రూ.94.44 కోట్లతో నిర్మించనున్న అఖండ గోదావరి ప్రాజెక్టు, బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మించిన సైన్స్ కేంద్రాన్ని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గురువారం ప్రారంభించారు.దివాన్ చెరువులో రూ. 30 కోట్లతో నిర్మించినున్న అటవీ అకాడమీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంఖుస్థాపన చేశారు. ముందుగా మంత్రులు గోదావరి ఫోటో ఎగ్జిబిషన్, అటవీ శాఖ ఫోటో ఎగ్జిబిషన్ను వీక్షించారు. అనంతరం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తి చేసి ఎనిమిది వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి ఉంటుందన్నారు. 2035 నాటికి 35 లక్షల పర్యాటకులు రావడం లక్ష్యం అన్నారు. స్వదేశీ దర్శన్, ప్రసాద్, శాస్కి, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ (సిబిడిడి) తదితర స్కీమ్ వలన పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్రం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ప్రపంచ ఆర్థిక టూరిజం అండ్ ట్రావెల్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 54వస్థానంలో ఉన్న ఇండియా 39వ స్థానానికి చేరుకుందన్నారు. మన దేశం టాప్ 10 దేశాల్లో >>2





గురువారం సిఎం చంద్రబాబుతో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ భేటీ అయిన దృశ్యం, ఫోటోలో మంత్రి లోకేష్ ఉన్నారు.

# డబులింజన్ సర్కార్‌తో అద్భుత ఫలితాలు

## ప్రజాస్వామ్య వ్యవస్థను ఎమర్జెన్సీ నిర్వీర్యం చేసింది: కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను ఎమర్జెన్సీ నిర్వీర్యం చేసిందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ చీకటి రోజులను గుర్తుపెట్టుకుంటేనే ఎంతటి నియంతృత్వాన్ని దేశం చవిచూసిందో అర్థమవుతుందన్నారు. 1975 జూన్ 25వ తేదిన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి ఆరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్షలమందిపైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి ఆరాచకాలకు పాల్పడ్డారు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. గజేంద్రసింగ్ షెకావత్ గురువారం ఎపిలో పర్యటించారు.రాజమండ్రిలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం విజయవాడ బిజెపి ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితులపై జరిగిన నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తుచేసుకుంటుందన్నారు. నేటికీ కాంగ్రెస్ ఈ దుశ్చర్యను ఖండించకుండా, పశ్చాత్తాపంలేకుండా ఉండటం చాలా దురదృష్ట కరం. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పాయ్, వంటి ఎంతోమంది నేతలు అప్పటి పోరాటాలకు నేతృత్వం వహించారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి భారీ మూల్యం చెల్లించిన ఈ చారిత్రాత్మక పోరాటం చేసిన వీరులను దేశం కృతజ్ఞతతో నేడు గుర్తుచేసుకుంటుంది. దేశం వారికి సదాగౌరవం ఇస్తుంది. నేటి తరాలకు ఎమర్జెన్సీ రోజులను వివరిస్తాం అని షెకావత్ పేర్కొన్నారు. అనంతరం ఆయన ఉండవల్లి చేరుకున్నారు.మంత్రి నారా లోకేష్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన చంద్రబాబు నివాసంలో వెళ్లారు. షెకావత్, చంద్రబాబు ఒకరినొకరు ప్రేమ పూర్వకం ఆలింగనం చేసుకున్నారు.తరువాత సిఎం చంద్రబాబు,కేంద్రమంత్రి షెకావత్‌లతో పాటు మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎపికి చాలా ప్రాజెక్టులువున్నాయి. వాటిలో ఒకటి రాజమండ్రిలో ఈరోజు ప్రారంభించాం. సిఎం చంద్రబాబు నాయుడుని కలిసి పలు ప్రాజెక్టులపైకూడా చర్చించనున్నాం.ఇరిగేషన్, టూరిజంఅభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు. ప్రణాళిక బద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తాం అనిఅన్నారు. మరోవైపు, పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. ఇప్పుడు పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించ వచ్చు అన్నారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని కేంద్రమంత్రి వెల్లడిం చారు. ఎపికి పర్యాటక రంగాభివృద్ధికి రూ.450కోట్లు కేటాయించామన్నారు.కేంద్రంలో ప్రధానిమోడీ, ఏపీ చంద్రబాబు దూరదృష్టితో అభివృద్ధి కోసం ఆలోచన చేస్తారన్నారు.డబుల్ ఇంజిన్‌ప్రభుత్వం మంచి ఫలితాలు సాధిస్తుందన్నారు.

# ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించిన శుక్లా, మరో ముగ్గురు

**న్యూఢిల్లీ,జూన్ 26:** భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్ పైలట్, వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షయానం సరికొత్త రికార్డు సాధించాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా రికార్డుకెక్కారు. యాక్సియం4 మిషన్‌లో భాగంగా నింగిలోకి దూసుకెళ్లిన ఆయన ప్రస్తుతం భూకక్ష్యలో పరిభ్రమిస్తున్నారు. గురువారం సాయంత్రానికి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అంతరిక్షం నుంచి ఆయన లైవ్‌కాల్‌లో మాట్లాడుతూ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం అద్భుతంగా ఉందని, భారరహిత స్థితిలో నడవడం వంటివి చిన్నపిల్లాడిలా నేర్చుకుంటున్నానని ఆయన తెలిపారు. భారత కాలమానం ప్రకారం నిన్న మధ్యాహ్నం 12:01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి శుభాంశు శుక్లా సహా మొత్తం నలుగురు వ్యోమగాముల బృందం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయలుదేరిన విషయం తెలిసిందే. ఈ వ్యోమనౌక గురువారం సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానం అయింది. ఈ బృందం అక్కడ 14 రోజుల పాటు ఉండి పలు కీలక పరిశోధనలు చేపడుతుంది. దాదాపు 41 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఒక భారతీయుడు అంతరిక్షంలోకి అడుగుపెట్టడం ఇదే తొలిసారి. అంతరిక్షం నుంచి లైవ్‌కాల్‌లో శుభాంశు శుక్లా మాట్లాడుతూ అంతరిక్షం నుంచి అందరికీ నా నమస్కారాలు. తోటి వ్యోమగాములతో కలిసి ఇక్కడ ఉండటం ఎంతో ఆనందంగా ఉంది. ఇది ఒక గొప్ప ప్రయాణం. 30 రోజుల క్వారంటైన్ అనంతరం ఇప్పుడు ఐఎస్ఎస్‌కు చేరుకోబోతున్నాం. ఈ ప్రయాణంలో నాకు అన్ని విధాలా సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలని పేర్కొన్నారు. తమతో పాటు జాయ్ అనే ఒక బేబీ హంస బొమ్మను కూడా తీసుకెళ్తున్నామని, భారతీయ సంప్రదాయంలో హంస విజ్ఞానానికి ప్రతీక అని ఆయన వివరించారు. దాదాపు 15 నిమిషాల పాటు సాగిన ఈ లైవ్‌కాల్‌లో శుభాంశు తన అనుభూతులను వివరిస్తూ భారరహిత స్థితికి ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నాను. అంతరిక్షంలో ఎలానడవాలి? ఎలా ఆహారం తీసుకోవాలి? వంటి విషయాలను ఒక చిన్నపిల్లాడిలా నేర్చుకుంటున్నాను. ఇక్కడ గడిపే ప్రతీ క్షణాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నాను. నా భుజంపై మన మువ్వన్నెల పతాకం ఉంది. అది చూసినప్పుడల్లా ఈ ప్రయాణంలో నేను ఒంటరిని కానని, కోట్లాది మంది భారతీయులు నాకు తోడుగా ఉన్నారనే ధైర్యం కలుగుతుందన్నారు. రోదసీయానంలో నాది ఒక చిన్నఅడుగే కావచ్చు, కానీ భారత మానవ సహిత అంతరిక్ష యాత్రలకు ఇది ఒక ఘనమైన ముందడుగు.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వీలైనంత ఎక్కువ సమయం గడపాలని, నా అనుభవాలను మీ అందరితో పంచుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని శుభాంశు శుక్లా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుభాంశుతో ఉన్న బృందం ఐఎస్ఎస్‌లో 14 రోజులపాటు గడిపి సుమారు 60కిపైగా ప్రయోగాలుచేస్తారు. హ్యూమన్ ఫిజియాలజీ, న్యూట్రిషన్, సీడ్ జెర్మినేషన్‌లలో మైక్రో గ్రావిటీ పరిశోధనలున్నాయి. అలాగే ప్రధానిమోడీతో సంభాషించడంసహా అంతరిక్షం నుంచే శుక్లా పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యోమగాములు 14రోజులు స్థానికంగా లభించే ఆహారాన్నే స్వీకరిస్తారు.

# అమరావతిలో ఇంటిగ్రేటెడ్ రాష్ట్ర సచివాలయం, హెచ్‌ఒడి టవర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో ఇంటిగ్రేటెడ్ రాష్ట్ర సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసింది. టెండర్లలో లి1 గా నిలిచిన సంస్థల బిడ్లను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన కేబినెట్‌లో బిడ్లను ఖరారు చేసి మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.ంటిగ్రేటెడ్ సచివాలయం నిర్మాణ పనులను ఎన్‌సీసీ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. హెచ్‌వోడీ, జీఏడీ టవర్ నిర్మాణ పనులను ఈ సంస్థ పూర్తి చేయనుంది. రూ.882.47 కోట్లతో సచివాలయంలోని జీఏడీ టవర్ నిర్మాణం జరగనుంది. సచివాలయంలోని 1, 2 హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ పనులను షాపూర్జీ పల్లోంజీ అండ్ కంపెనీ లిమిటెడ్ దక్కించుకుంది. 1487కోట్ల రూపాయలతో 1,2 హెచ్‌వోడీ టవర్లు నిర్మించనున్నారు. 3, 4 హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ సంస్థ దక్కించుకుంది. 1,303 కోట్లతో 3,4 హెచ్‌వోడీ టవర్ల నిర్మించనున్నారు. ఎల్1 బిడ్డర్లకు ప్రతిపాదిత పనులు అప్పగించాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సీఆర్డీఏ కమిషనర్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. ఇ3 రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేసారు.వీటితో పాటు అమరావతిలో ని3 రోడ్డు (ఫేజ్ 3) విస్తరణకు సైతం నిధులు మంజూరు చేసింది. రూ.682.99 కోట్ల నిధులకు పరిపాలనా అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. వంతెనలు, అండర్‌పాస్‌లు, 6లేన్లఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, ఎన్‌హెచ్16కి ఈ3 రోడ్డు అనుసంధానించే పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. తగినచర్యలు తీసుకోవాలని అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఎండీకి ఆదేశిస్తూ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. అదే విధంగా ప్రభుత్వ సముదాయ ప్రాంతం లేఅవుట్‌లలో మౌలిక సదుపాయల కల్పనకు నిధులు కేటాయించారు. రోడ్లు, డ్రెయిన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ కల్పనకు, యుటిలిటీ డక్ట్‌లు, పునర్వినియోగ నీటి లైన్, అవెన్యూ ప్లాంటేషన్ నిర్మాణం కోసం నిధులు విడుదలకు లైన్ క్లియర్ అయింది.

## జూలై 9న వైద్యారోగ్య శాఖ ఉద్యోగుల సమ్మె

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్యశాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ దేశవ్యాప్తంగా జులై 9న సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నట్లు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగన్మోహనరావు తాళ్లూరివెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శికి సమ్మె నోటీసు ఇచ్చినట్లు వెల్లడించారు. ఉద్యోగులకు నష్టం చేసే కార్మిక చట్టాలను రద్దుచేయాలని అందర్నీ రెగ్యులర్ చేయాలని,ఈలోగా ఎంటీఎస్ అమలుచేయాలనే డిమాండ్లతో దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.

# బలమైన చట్టాలవసరం

>> స్కిల్ గేమ్,ఏది లక్ గేమ్ అనేదాన్ని నిర్ణయించేందుకు ఒక కమిటీని వేయమని కోర్టు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు.ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించడంతో ప్రభుత్వం ఒక కమిటి వేయగా, 2023 ఆగస్టులో ఆ కమిటీ నిర్ణయాన్ని వెలిబుచ్చడం జరిగిందన్నారు.గత ఏడాది ఆగస్టులో హైకోర్టులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయగా నేటి వరకు ఆ కేసు విచారణకు రాలేదన్నారు.కేసు త్వరగా విచారణకు వచ్చే విధంగా అడ్వకేట్ జనరల్ ద్వారా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలు మోసపోకుండా, ఆత్మహత్యలు చేసుకోకుండా చూసేందుకై శాసనసభ ద్వారా సైబర్ చట్టాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.సైబర్ నేరాలకు ప్రజలు గురికాకుండా ఉండేందుకు సైబర్ నేరాలపై సినీ నటులు,ప్రముఖుల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆయన తెలిపారు.ఈ విషయాలపై మరింత లోతుగా చర్చ జరిపి తగు చర్యలు తీసుకునే విధంగా వచ్చేనెల 18వ తేదిన జరగనున్న పిటీషన్ల కమిటీ సమావేశానికి ఐటి,హోంశాఖ ఉన్నతాధికారులు కూడా హాజరు కావాలని కోరడం జరిగిందన్నారు.అంతకు ముందు శాసనసభ కమిటీ హాల్లో చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణ రాజు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటీసన్ల కమిటీ సమావేశంలో శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్,సూర్యదేవర,కమిటీ సభ్యులు, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ,గంటా శ్రీనివాసరావు, పి.విష్ణు కుమార్ రాజు,పల్లా శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులు పెడుతున్న ప్రభుత్వం

>> ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజ్‌భవన్ బయట శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ...చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని చేస్తున్న అఘాయిత్యాలు, మాజీ సిఎం వైయస్ జగన్‌కు కల్పించాల్సిన భద్రతను విస్మరించడం, ఆయన పర్యటనల సందర్భంగా అక్రమ కేసులను బనాయిస్తున్న విధానాలపై గవర్నర్ దృష్టికి తీసుకువెళ్ళాం. ఇవి అప్రజాస్వామికం, గతంలో ఎవరూ ఇటువంటి చర్యలకు పాల్పడలేదు, కూటమి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్న వైనంపై గవర్నర్‌కు వివరించాం. ఇటీవల సత్తెనపల్లిలో జరిగిన వైయస్ జగన్ పర్యటన సందర్భంగా ఒక వాహనం ఢీ కొని సింగయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ దుర్ఘటనపై స్వాక్షాత్తు పల్నాడు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ ప్రమాదానికి వైయస్ జగన్‌కు చెందిన కాన్వాయి వాహనాలు కారణం కాదు, వేరే ప్రైవేటు వాహనం ఢీ కొట్టడంవల్లే ఈప్రమాదం జరిగిందని చాలా స్పష్టంగా ప్రకటించారు. ఈ ప్రమాదంలో సింగయ్య గాయపడటంతో పోలీసులే అతడిని ఆసుపత్రిలో చేర్పించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన జరిగిన మూడు రోజుల తరువాత హటాత్తుగా పోలీసుల తీరు మారింది. ఈ సంఘటన వైయస్ జగన్ ప్రయాణించిన కారు ఢీకొనడం వల్లే జరిగిందటూ, ఎప్పుడూ చరిత్రలో జరగని విధంగా కారులో ప్రయాణిస్తున్న వారిపైన కూడా కేసులు నమోదు చేశారు. ఆ కారునుకూడా సీజ్‌చేసి తీసుకువెళ్లారు. ఈ ప్రభుత్వంఎటువంటి అరాచకంకు పాల్పడుతుందో దీని ద్వారా రాష్ట్రప్రజలందరికీ అర్థమవుతోంది. ఏదో ఒక విధంగా వైయస్ఆర్‌సీ నేతలను భయపెట్టాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఉంది. అరచేతిని అడ్డం పెట్టి సూర్యుడిని అడ్డుకోవాలని చూడటం వారి అవివేకం. వైయస్ జగన్ దేశంలోనే అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుడు, ఆయన పర్యటనకు భద్రతకల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఆయన ఎక్కడకు వెళ్లినా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారనే సమాచారం, ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లు ప్రభుత్వం వద్ద లేవా? ఎందకు దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయడం లేదని ప్రశ్నిస్తున్నాం.వైయస్ జగన్ పర్యటన సందర్భంగా ఆయన కాన్వాయిచుట్టూ వందలమంది ప్రజలు ఉన్నారు. ఆయనకు పోలీస్‌భద్రత ఇచ్చామని చెబుతుంటే, అంత మంది ఆయన ప్రయాణిస్తున్న కారుకు అత్యంత సమీపంలోకి ఎలా వస్తున్నారు? సింగయ్య నిజంగానే వైయస్ జగన్ వాహనం కింద పడితే ఆ కారుకు ముందు ఉండాల్సిన పోలీస్ ఎస్కార్ట్ వాహనాలు, దానిలోని పోలీసులు, రోప్ పార్టీ ఎందుకు చూడలేదు? ఈ ఘటనపై జిల్లా ఎస్పీ ఏసమాచారం ప్రకారం మొదట వివరాలను వెల్లడించారు? ఈ కుట్రనే గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని బొత్స అన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి త్వరలో మంత్రుల కమిటీ

### ఏపిఎన్జీఓ సంఘం నాయకులు

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్లు ఏపి ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్ దివి రమణ తెలిపారు. సచివాలయంలో బుధవారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌ను ఏపిఎన్జీఓసంఘం ప్రతినిధుల బృందం కలిసింది. ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ వేయాలి. జులై 2023 నుంచి పీఆర్సీ ఇవ్వాలి. ఉద్యోగుల ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలి. గ్రామ వార్డు సచివాలయాల మిగులు ఉద్యోగులను వివిధ శాఖల్లో సర్దుబాటు చేయాలి. పదోన్నతులు కల్పించాలి అని సంఘం నేతలు కోరారు.

## పర్యాటకానికి పెద్దపీట

>> ఒకటిగా ఉండాలన్నది లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ లో స్వదేశీ దర్శన్ స్కీమ్ ద్వారా 2015-17లో కాకినాడ హోప్ ఐల్యాండ్,కోరంగి వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, పులికాట్ సరస్సు, మైపాడు బీచ్, ఇసుకపల్లిలో సర్క్యూట్, బుద్ధిస్ట్ సర్క్యూట్‌లో భాగంగా శాలిహుండం, బావికొండ, అమరావతికి సహకారం అందించామని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రానికి సుమారు రూ.450 కోట్లతో ఏడు టూరిజం ప్రాజెక్టులు మంజూరయ్యా యన్నారు . విశాఖ స్టీల్ ప్లాంట్ స్టీల్ ప్రైవేటీకరణ జరగకుండా కాపాడడం, పోలవరం ప్రాజెక్టు విషయంలో కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రానికి 974 కి.మీల సుదీర్ఘ సముద్రతీరం, గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి, ఇంకా ఎన్నో చిన్న నదులు ఉన్నాయని తెలుపుతూ నదీ పరివాహక ప్రాంతాల్లో రివర్ ఫ్రంట్ ఏరియా ఉంటుందని, విదేశాల్లో ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ లుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా ఇన్ చార్జి మంత్రి , నీటి పారుదల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ టూరిజానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఎంపీ పురందేశ్వరీ మాట్లాడుతూ వికసిత్ రాజమహేంద్రవరంలో భాగంగా అఖండ గోదావరి ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసి రాజమహేంద్రవరం నగరం రానున్న పుష్కరాలకు అభివృద్ధి చేసి హోటల్స్, రెస్టారెంట్లు, రవాణా తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా అరకు, బొర్రా గుహలు, లంబసింగి, సూర్యలంక బీచ్ లను అభివృద్ధి గురించి వివరించారు. ప్రసాద్ స్కీమ్ ద్వారా ఆధ్యాత్మిక టూరిజం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నవరం దేవాలయంలో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, పనులు ప్రారంభమైనాయని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 27-06-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
విదియ ఉ.11.24
పునర్వసు ఉ.7.23
వర్జ్యం మ.3.06-సా.4.40
దు.ఉ.8.15-9.07, 2) మ.12.38-1.29
శుభసమయం : ఉ.5.30-6.00, 2) సా.6.30-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** గృహనిర్మాణ ఆలోచనలు నెమ్మదిగా కార్యరూపం దాలుస్తాయి. మిత్రుల కలయిక.

**వృషభం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో అప్రమత్తంగావుండటం అన్నివిధాలా మంచిది.

**మిథునం:** భూ వివాదాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో పరిచయాలు.

**కర్కాటకం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** అన్ని వ్యవహారాలలో ఊహించని విధంగా విజయం సాధిస్తారు. ధన, వస్తులాభాలు.

**కన్య :** మానసిక ఉల్లాసంతో ముందుకుసాగి కొత్తపనులు సైతం ప్రారంభిస్తారు.

**తుల :** కుటుంబ సభ్యుల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. చేపట్టిన పనులలో జాప్యం తప్పదు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత సంతోషం కలుగుతుంది. వాహన సౌఖ్యం.

**మీనం :** మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. వస్తుకొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గుంటూరులో గురువారం గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా జరిపిన ర్యాలీలో సిఎం చంద్రబాబు

# డ్రగ్స్, గంజాయిపై 'వార్'

>> చూస్తూ ఊరుకోమని తెలిపారు. టెక్నాలజీతో డ్రోన్లు వినియోగించి నేర నియంత్రణ చేస్తున్నామని, సిసిటివి కెమెరాలతో నేరాలు జరక్కుండా చూస్తున్నామని సిఎం తెలిపారు. కేసులు పెట్టడమే కాదు.. గంజాయి, డ్రగ్స్ విక్రయించిన వారి ఆస్తులు కూడా జప్తు చేస్తామని, జప్తు చేసిన ఆస్తుల నుంచి వచ్చిన ఆదాయంతో డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు.. అవగాహన కల్పించేందుకు వినియోగిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా మాదక ద్రవ్యాల నియంత్రణపై సమీక్ష చేయలేదని, గంజాయి వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమమూ చేపట్టలేదన్నారు డ్రగ్స్ గురించి పోరాడితే కేసులు పెట్టారని, టిడిపి కార్యకర్తలపై దాడులు చేశారన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గంజాయి, డ్రగ్స్ సమస్య 'కూటమి' ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిందన్నారు. కష్టపడైనా సరే ఎదురొడ్డి రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యతను తీసుకున్నామని, రాజకీయాల్లో ఉండే వ్యక్తులు ఆదర్శంగా ఉండాలని, కానీ గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లతో మాజీ సీఎం దెబ్బతిన్నవాళ్లను పరామర్శిస్తున్నారని అన్నారు. వారిని ప్రోత్సహిస్తూ, పరామర్శిస్తున్నారని అన్నారు. రాజకీయ ముసుగు వేసుకుని దాన్ని తొలగించి కట్టడి చేస్తామని, గంజాయి విక్రయించేవారికి.. వారికి సహకరించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రతిపక్షాలు ముందుకు రావాలని, ప్రజలకు మంచి చేసే ఓట్లు వేయించుకోవాలని, అంతే కానీ.. గంజాయి బ్యాచ్‌ను సపోర్ట్ చేస్తూ తప్పుడు కార్యక్రమాలు చేయొద్దు." అని ముఖ్యమంత్రి హితవు పలికారు.

2047కి తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలన్నదే నా ఆకాంక్ష. అందుకే ఇప్పటి నుంచే గంజాయి వంటి సమస్యల్ని పరిష్కరించుకుని ముందడుగు వేయాలని సిఎం అన్నారు.మత్తు నుంచి యువతను బయటకు తెస్తామని, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల బారిన పడిన యువతను బయటకు తెచ్చేలా కార్యాచరణ చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న గంజాయిలో ఒడిశా, ఎపిలోనే 50 శాతం సాగు అవుతోందని, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గంజాయికి కేంద్రంగా విశాఖ ఉండటం అత్యంత బాధాకరమని అన్నారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయంలో 2 శాతాన్ని మాదకద్రవ్యాల నియంత్రణకు ఖర్చు చేస్తున్నామని, మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారం పెద్ద ఎత్తున చేస్తున్నామని తెలిపారు. విశాఖ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతిలలో ఎన్డీపీఎస్ కేసుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెడుతున్నాం. అన్ని జిల్లాల్లోనూ నార్కోటిక్స్ కంట్రోల్ సెంటర్లు పెట్టామని, పాఠశాలల్లో ఈగల్ క్లబ్బులు ఏర్పాటు చేశామన్నారు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో మూడు ప్రాంతాల్లో డీఅడిక్షన్ సెంటర్లతో పాటు రాష్ట్రంలో 56 డీఅడిక్షన్ సెంటర్లు పెడుతున్నామని సిఎం వెల్లడించారు. గంజాయి నివారణకు ప్రజలు కూడా సహకరించాలని, సెలబ్రిటీలు కూడా వీటికి వ్యతిరేకంగా ప్రజాచైతన్యం కోసం ప్రచారం చేయాలన్నారు. డ్రగ్స్, గంజాయిపై ఫిర్యాదులకు వాట్సాప్, టోల్ ఫ్రీ నెంబర్లుమత్తుపదార్థాలను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు బాధ్యత తీసుకోవడమే కాదని.. దీనికి ప్రజా మద్దతు కూడా అవసరమని చంద్రబాబు అన్నారు. ప్రజా పోలీసింగ్ ద్వారానే డ్రగ్స్, గంజాయిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టగలమని స్పష్టం చేశారు.

డ్రగ్స్ నియంత్రణకు ఏర్పాటు చేసిన ఈగిల్ టాస్క్ ఫోర్సు ఫిర్యాదుల కోసం వాట్సాప్, టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని చెబుతూ, ఈ టోల్ ఫ్రీ, వాట్సప్ నెంబరును ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. టోల్ ఫ్రీ నెంబరు 1972, వాట్సప్ నెంబరు 8977781972లను సీఎం విడుదల చేశారు. ఈ నెంబరకు సమాచారం అందించి డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సిఎం పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నివారణకు పని చేసిన వివిధ వ్యక్తులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులను సిఎం చంద్రబాబు సన్మానించారు.

# 'స్పేస్'లో ఎపి అగ్రగామి

>> సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్లవరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడు లను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టు బడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశం పైనా సమీక్షలో చర్చించారు.

**టెక్నాలజీకి లేపాక్షి స్పేస్ సిటీ**

రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధానత్య ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లుసేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి.

**తయారీ రంగానికి తిరుపతి స్పేస్ సిటీ**

తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ,శాటిలైట్‌పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్‌కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్ ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్‌సిటీ నుంచి-శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

**గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 శాతం వాటా**

గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ 2023... 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్‌స్పేస్ స్టేషన్, నెక్స్ట్ జెనరేషన్ లాంచ్ వెహికల్, శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణంవంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ను రూపొందిస్తోంది.

# విచారణ నేటికి వాయిదా

>> వ్యక్తి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా 105, 49 సెక్షన్లను నమోదు చేశారన్నారు. తనపై నల్లపాడు పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని క్వాష్ పిటిషన్‌లో జగన్ కోరారు. జగన్ వ్యక్తిగత కార్యదర్శి కె. నాగేశ్వరరెడ్డి (ఏ3), వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి (ఏ4), మాజీ మంత్రులు పేర్ని నాని (ఏ5), విడదల రజిని (ఏ6) లు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గుంటూరు జిల్లా పర్యటన సందర్భంగా వాహనం ఢీకొని చీలి సింగయ్య అనే దళితుడు మృతిచెందిన కేసులో రెండో నిందితుడు, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం హైకోర్టులో వ్యాజ్యం వేసారు. తనపై నల్లపాడు పోలీసులు నమోదుచేసిన కేసును కొట్టేయాలని కోరారు. తాను ప్రయాణిస్తున్న వాహనం బరువు ఇరువైపులా నిల్చున్న గార్డులతో కలిపి 4,000 కిలోల వరకు ఉంటుందన్నారు.

మృతుడు సింగయ్య గాయాలను చూస్తే అతడు ఆ వాహనం కిందపడి నలిగినట్లు లేదని, పోలీసుల వాదన నమ్మదగినదిగా లేదని ఆరోపించారు. తాను ప్రజలను కలవకుండా అడ్డుకోవాలనే రాష్ట్రప్రభుత్వం ఈ కేసులో ఇరికించిందని జగన్ పిటిషన్‌లో వెల్లడించారు. అమాయకుడినని, ప్రమాదానికి టాటా సఫారీ వాహనం కారణమని ప్రారంభంలో పోలీసులు తెలిపారని ఆ వాహన యజమానిని, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వాంగ్మూలాలను నమోదు చేసి, పూచీకత్తు తీసుకున్నాక బెయిల్‌పై విడుదల చేశారని తెలిపారు. రాజకీయ ప్రతీకారంతో ఈ కేసులో తనను ఇరికించారని ఆరోపించారు. ఎఫ్ఐఆర్‌లోని వివరాలను నిజమనుకున్నా సెక్షన్ 105 నమోదు చెల్లదని వివరించారు. తాను అమాయకుడినని, తప్పుడు కేసులో ఇరికించారని పేర్కొన్నారు.

కాన్వాయ్‌లోని గుర్తుతెలియని వాహనం సింగయ్యను ఢీకొన్నట్లు గుంటూరు ఎస్పీ మొదట ప్రకటన విడుదల చేశారని తెలిపారు. తన పర్యటన వివరాలను పోలీసులకు అందజేసినా తగిన భద్రత కల్పించడంలో విఫలమయ్యారని జగన్ ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తీవ్ర సెక్షన్లను నమోదుచేశారని తెలిపారు. పోలీసులు తనను అరెస్టు చేసినా, తొందరపాటు చర్యలు తీసుకున్నా ప్రతిష్ఠకు పూడ్చుకోలేని నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని పోలీసులను తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరారు. ఆ కేసు ఆధారంగా తదుపరి చర్యలన్నింటినీ నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని జగన్ పిటిషన్‌లో కోరారు.

# ప్రశ్నించిన పోలీసులు

>> ఆయన్ను ఎవరు బయటకు తీశారు. తదితర వివరాలను సేకరించారు. ఆ సమయంలో ఫోన్లలో వీడియోలు తీసిన వారిని కూడ గుర్తించి సమాచారం సేకరిస్తున్నారు. ఘటన జరిగిన సమయం నుండి సింగయ్యను ఆస్పత్రికి తరలించేందుకు ఏం జరిగిందన్న అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.ఈ కేసులు అందుబాటులోకి మరికొన్ని సాక్ష్యాలను పోలీసులు తీసుకున్నట్లు సమాచారం.



# భక్తులను మోసగిస్తున్న గేమింగ్‌యాప్‌పై చర్యలు తీసుకోండి

## - టిటిడి ఛైర్మన్‌కు జనసేన వినతి

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల యాత్రకు సంబంధించి కొందరు మోసగాళ్ళు భక్తులను భక్తిముసుగులో గేమింగ్‌యాప్‌లతో మోసంచేస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని జనసేన తిరుపతినేత కిరణ్‌రాయల్ కోరారు. ఈ మేరకు ఈ రోబ్లోక్స్ కంపెనీ యాప్‌ను ఎలా క్రియేట్‌చేశారు, భక్తులను ఎలా మోసం చేశారనే విషయాలను గురువారం మధ్యాహ్నం తిరుమలలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును కలసి తెలియజేశారు. తిరుమలయాత్రపై గేమింగ్ యాప్‌ను సృష్టించిన ఆ కంపెనీ భక్తుల సెంటిమెంట్‌ను ఆసరాగా చేసుకుని సామాజిక మాధ్యమంలో కొత్తరకం మోసాలకు పాల్పడుతున్నారన్నారని ఫిర్యాదు చేశారు. తిరుమలపై గేమ్‌డిజైన్‌చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు కిరణ్‌రాయల్ విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. తిరుపతి నుండి తిరుమల ప్రయాణం, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నుండి శ్రీవారి ఆలయం, దైవదర్శనం చేసుకునే దృశ్యాలతో యాప్ రూపొందించిన కంపెనీ విషయాలను తెలిపారు. దైవభక్తిని అదనుగుగా తీసుకుని డాలర్స్ రూపంలో వసూలుచేశారని ఫిర్యాదు అందిందన్నారు. స్వలాభం కోసం తిరుమల ఫోటోలతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్‌గా సి.కుటుంబరావు

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని సమాజాన్ని రూపొందించడం, అభివృద్ధే లక్ష్యంగా ఇప్పటికే ప్రకటించిన స్వర్ణాంధ్ర విజన్ 2047 సమర్థంగా అమలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం మరిన్ని కీలక చర్యలు చేపట్టింది. కార్యకలాపాలు సాగించేందుకు వీలుగా స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఉన్న స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌ను స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌గా మార్చింది. దీనికి వైస్ ఛైర్మన్‌గా సి. కుటుంబరావును నియమించింది. ఫౌండేషన్ సమర్థ నిర్వహణ, కార్యకలాపాల కోసం విధివిధానాలనూ ప్రకటించింది. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా వేమూరు రవికుమార్ నియమితులయ్యారు. ఏపీ నాన్‌రెసిడెంట్ తెలుగు సొసైటీకి సంబంధించి సలహాదారుగా ఆయన్ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ మేరకు జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 'యువగళానికి' కేంద్రమంత్రి షెకావత్ ప్రశంసలు

## అమరావతి ప్రాంతంలో ఘనస్వాగతం..



**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్త బ్యూరో:** కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు, అమరావతి రాజధాని ప్రాంతంలో బుధవారం ఘన స్వాగతం లభించింది. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం అనంతరం.. రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి షెకావత్ అమరావతి సందర్శనకు వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర విద్యా,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాజమహేంద్రవరంలో చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైనందుకు కేంద్రమంత్రికి లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టు తొలివిడత నిర్మాణ పనుల్లో భాగంగా రూ. 94.44 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి, తన స్వహస్తాలతో ఆరంభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంపూర్ణ ప్రగతి వికాసాలకు కేంద్ర సర్కారు అందిస్తున్న సహకారానికి కూటమి ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి నారా లోకేష్, తన పాదయాత్ర "యువగళం" విశేషాలతో రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను కేంద్ర మంత్రికి బహూకరించారు. యువగళం పాదయాత్ర వివరాలను ఆసక్తి పరిశీలించిన కేంద్ర మంత్రి లోకేష్‌ను అభినందించారు. భవిష్యత్తులో అత్యంత సమర్థ నాయకునిగా ఎదగాలని అభిలషించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పట్ల కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు ఇదే విధంగా కొనసాగి మరింత బలపడటమే కాక, రాష్ట్రాభివృద్ధికి దోహద పడాలని కేంద్ర మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రి అమరావతి పర్యటన పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నివాస గృహంలో మర్యాదపూర్వక భేటీ జరిగింది.

# ఆప్కో ఉద్యోగులకు 2022 పిఆర్సీ అమలు

## - సంస్థ ఉన్నతికి విస్తృత కార్యాచరణ :ఆర్ పి సిసోడియా

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఆప్కో ఉద్యోగులకు సైతం 2022 పిఆర్ సిని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ లూమ్స్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ కార్యవర్గం నిర్ణయించింది. బుధవారం విజయవాడ ఆప్కో కేంద్ర కార్యాలయంలో సంస్థ ఛైర్మన్, చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా అధ్యక్షతన పాలక మండలి సమావేశం జరిగింది. చేనేత కార్మికుల అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై లోతుగా చర్చించిన పాలకమండలి కీలక అంశాలను అమోదించింది. ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో ఆప్కో ఉద్యోగులకు పిఆర్ సి అమలు చేయకుండా కాలయాపన చేయగా, ప్రస్తుత బోర్డు ఉద్యోగుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, ఇప్పటి నుండి పెరిగిన జీతాలు మంజూరు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఆప్కో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, సంస్థ ఉన్నతికి ఒక పక్క ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తూ, మరోవైపు ఉద్యోగుల అంకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించామన్నారు. ఈ నిర్ణయం వల్ల ఆప్కో శాశ్వత ఉద్యోగులు లబ్ది పొందుతారన్నారు. మరోవైపు ఉద్యోగుల సంపాదిత సెలవులో ప్రతి సంవత్సరం 15 రోజులు సెలవును నగదుగా మార్చుకునేందుకు సైతం పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. ఆప్కో ఉన్నతికి సంబంధించి పలు నిర్ణయాలను సైతం పాలక మండలి ఆమోదించిందని సంస్థ నిర్వహణా సంచాలకులు విశ్వ మనోహరన్ తెలిపారు. ఆప్కో పై ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ నిర్వహించిన అధ్యయనం నివేదికను పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించామన్నారు. సొసైటీ లకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. విశ్వవ్యాప్త విక్రయాలను ప్రోత్సహించేలా ఆప్కో వెబ్ సైట్ ను ఆధునీకరించనున్నామని విశ్వ మనోహరన్ తెలిపారు. అప్కో , లేపాక్షి సంస్థల ఉత్పత్తులు రెండు సంస్థల షోరూమ్ లలో ఉండేలా తీసుకున్న నిర్ణయాన్ని పాలకమండలి స్వాగతించిందన్నారు. చేనేత, జౌళి శాఖ కమీషనర్ జి.రేఖారాణి మాట్లాడుతూ చేనేత కార్మికులకు మెరుగైన వేతనాలు లభించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సమావేశంలో పాలకమండలి డైరెక్టర్లుగా ఉన్న నాబార్డు ఎజిఎం మిలింద్ చౌసల్కర్, ఆప్కాబ్ సిజిఎం నర్రా వెంకటరత్నం, ఎన్ సిడిసి ప్రాంతీయ సంచాలకులు స్నేహాన్షు గోస్వామి, ఆన్ లైన్ విధానంలో పరిశ్రమల శాఖ ఉప కార్యదర్శి నేతల వీర విజయ కుమారి పాల్గొన్నారు. ఆప్కో జిఎం నాగేశ్వరరావు, ఎజిఎంలు హారికృష్ణ, బేనహర్, సాయిబాబు, ఎఓ శ్రీనివాసరావు సమావేశంలో ఉన్నారు.



జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా అధ్యక్షతన జరిగిన ఆప్కో పాలక మండలి సమావేశం

# కడప నగరానికి అమృత్ పథకంతో సొబగులు

### కడప,కర్నూల్, అనంతపురం జిల్లాలకు రూ.2262 కోట్ల అమృత్2 పథకం నిధులు

### కడప నగరానికి 663 కోట్ల నిధులు టెండర్లు పిలిచిన ప్రభుత్వం

**రాజంపేట,జూన్26 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ పథకం పనులకు మరల కదిలిక వచ్చింది.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వాటా జమ చేయకపోవడంతో మూలనపడ్డ అమృత్ పథకానికి మరలా ప్రాణం వచ్చింది. కూటమి ప్రభుత్వం తిరిగి అమృత్ పథకం కింద ఎంపికైన పట్టణాలకు మంచినీటి పైప్ లైన్ వ్యవస్థ ,మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు అయ్యాయి. ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు 2,262.79 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు మూడు జిల్లాలలో అమృత పథకం ద్వారా పనులు చేపట్టేందుకు అనంతపురం పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ.రామ్మోహన్ రెడ్డి గురువారం టెండర్ ఉత్తర్వులు జారీ చేశారు. కడప కార్పొరేషన్ కు అత్యధికంగా 663.05 నిధులు మంజూర య్యాయి. ఈ నిధులతో మంచినీటి పైప్లైన్ వ్యవస్థను సమూలంగా మార్పు చేయనున్నారు 592.23 కోట్ల రూపాయలతో పైప్ వ్యవస్థను, మంచినీటి సరఫరా వ్యవస్థను మార్పు చేస్తారు. అలాగే 70.82 కోట్ల వ్యయంతో మురుగునీటి వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తారు. అలాగే జిల్లాలోని ఎర్రగుంట్ల ,జమ్మలమడుగు ,బద్వేల్ ,మైదుకూరు మున్సిపాలిటీలలో కూడా అమృత్ పథకం ద్వారా పనులు చేపట్టనున్నారు. అన్నమయ్య జిల్లాలో మదనపల్లె, బి.కొత్తకోట మున్సిపాలిటీల్లో పనులు చేపడతారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు నగరంలోని ఆదోని మున్సిపాలిటీలోనూ నంద్యాల మున్సి పాలిటీ లోనూ పనులు చేపడతారు. కర్నూలు నగరంలో మంచినీటి పైప్లైన్ వ్యవస్థకు 137.53 కోట్లు, మురుగునీటి వ్యవస్థ ప్రక్షాళనకు 150.11 కోట్లు మంజూరయ్యాయి. నంద్యాల మున్సిపాలిటీలు మంచివి ఐపిఎల్ వ్యవస్థకు 38.75 కోట్లు, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధికి 169.67 కోట్లు నిధులు మంజూరయ్యాయి. అలాగే డోన్ ,బేతంచెర్ల మున్సిపాలిటీలో కూడా అభివృద్ధి పనులు అమృత్ ద్వారా చేపట్టనున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం, తాడిపత్రి, గుంటకల్, రాయదుర్గం, హిందూ పురం, ధర్మవరం, కదిరి, పెనుగొండ, మడకశిర మున్సిపాలిటీలలో 561.38 కోట్లతో పనులు చేపట్టనున్నారు. ఈ పనులను మూడు ప్యాకే జీలుగా విభజించారు.1 ప్యాకేజీలో అనంత పురం, సత్యసాయి,

అన్నమయ్య జిల్లాల్లో 609. 58 కోట్లు, ప్యాకేజీ 2 లో కర్నూలు, నంద్యాల జిల్లాలో 687.76 కోట్లతోనూ, కడప జిల్లాలో 3 ప్యాకేజీ కింద 965.45 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై దర్యాప్తు వివరాలివ్వండి

## - పోలీసులకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్ ప్రవీణ్ మృతి ఘటనలో దర్యాప్తు వివరాలను కోర్టు ముందు ఉంచాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. పిటీషనర్లు ఆరోపిస్తున్నట్లు దర్యాప్తులో ఏమైనా పొరపాట్లు జరిగాయా... అని ఆరా తీసింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి స్పందిస్తూ దర్యాప్తులో ఎలాంటి తప్పు లూ చోటుచేసుకోలేదన్నారు. దర్యాప్తు చివరి దశకు చేరిందని తెలిపారు. దారిలో ప్రవీణ్ మూడు చోట్ల మద్యం కొన్నారని, ఆయన బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోందని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడిపినట్లు వీడియో ఆధారాలు న్నాయని చెప్పారు. ప్రవీణ్ మృతిపై వారి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడం లేదన్నారు. రూ.5 లక్షలు కోర్టులో జమ చేసేందుకు మరికొంత సమయం ఇవ్వాలని హర్షకుమార్ తరపు న్యాయవాది అభ్యర్థించడంతో ధర్మాసనం అంగీకరించింది. విచారణను సెప్టెంబరు 17కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఎపాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్,హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని మాజీ ఎంపీ హర్షకుమార్ వేర్వేరుగా ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల వాటిపై విచారణ జరిపిన ధర్మాసనం.. పిల్స్ దాఖలు వెనుక సదుద్దేశాన్ని నిరూపించుకునేందుకు రూ.5 లక్షల చొప్పున హైకోర్టులో జమ చేయాలని పిటీషనర్లను ఆదేశించింది. విచారణలో కెఏ పాల్ వాదలు విని పిస్తూ, తన పిల్ ఉపసంహరణకు అనుమతించాలని, తాజాగా దాఖలు చేసుకునేందుకు వెసులుబాటు ఇవ్వాలని కోరారు.

# పోలీసులకు విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి ప్రశంసాపత్రం

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజల పాస్‌పోర్ట్ కలలకి వేగంగా అండగా నిలుస్తూ, సమర్థ వంతమైన వెరిఫికేషన్ ప్రక్రియతో దేశ వ్యాప్తంగా అత్యుత్తమంగా నిలిచేందుకు గాను భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖకు ప్రతిష్ఠాత్మకమైన 'సర్టిఫికెట్ ఆఫ్ రికగ్నైజేషన్‌ను ప్రధానం చేసింది. .ఊన్ 23 నుండి 25 వరకు ఢిల్లీలో నిర్వహించిన 13వ పాస్‌పోర్టు సేవా దినోత్సవంలో ఈ అవార్డును అందచేసింది. ఒక సంవత్సర కాలంలో 6.25 లక్షల పోలీసు వెరిఫికేషన్లు ఏపీ పోలీసు శాఖ మరోసారి తన కార్యదక్షతను చాటింది. దేశ వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరుతో మెప్పించి, కేవలం ఒక సంవత్సర కాలంలో 6.25 లక్షల పోలీస్ వెరిఫికేషన్ నివేదికలు పూర్తి చేయడంలో రికార్డు నెలకొల్పింది.ఈ కార్యక్రమంలో ఏపీలకి మొత్తం మూడు విభాగాలలో అవార్డులను అందుకుంది.. పోలీసు విభాగం అవార్డు: రాష్ట్ర పోలీసు శాఖ–వేగవంతమైన వెరిఫికేషన్ గుర్తింపు.ఇనిస్టిట్యూషనల్ ఫెర్ఫార్మెన్స్ అవార్డు(పోస్టల్) గుంటూరు పోస్టాఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రం.ఇండివిడ్యువల్ రికగ్నైజేషన్ అవార్డు లభించింది. విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి (ఆర్‌పిఓ) రెండో సారి ఘనత లభిం,ఇంది. ఈ అవార్డు ఎపి పోలీసులకు రావడం ఇది రెండో సారి. గతంలో 2018–19 లో కూడ రాష్ట్రానికి ఇదే గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ 'ఇది కేవలం పోలీసు శాఖ విజయమే కాదు.రాష్ట్ర ప్రజలకి సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు.

### తన సమస్యను పరిష్కరించాలని డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట

# లోకో పైలట్ నిరాహార దీక్ష

**గుంతకల్లు రైల్వే, జూన్ 26,ప్రభాతవార్త** రైల్వే యాజమాన్యం నిరపరాధి అయిన తనను ఉద్దేశపూర్వకంగా రైల్వే సర్వీస్ నుంచి తొలగించిందని ఆరోపిస్తూ బాధిత రైల్వే లోకో పైలట్ విజయ్ బహద్దూర్ పాథక్ నిరాహార దీక్షకు దిగారు. తన న్యాయమైన సమస్యను పరిష్కరించాలని కోరుతూ విజయ బహద్దూర్ పాథక్ గురువారం ఉదయం 10గంటల నుంచి 24గంటల పాటు నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాధారమైన ఆరోపణలతో తనను విధుల నుంచి తొలగించడం న్యాయం కాదని పేర్కొంటూ డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని పాథక్ డిఆర్‌ఎం గుప్తాకు విజ్ఞప్తి చేశారు.

# నందలూరు సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తాం: టిటిడి ఛైర్మన్ నాయుడు

**తిరుమల, జూన్ 26ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని కడపజిల్లా నందలూరులోని సౌమ్య నాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలి పారు. జులై 5వతేదీ ఉండి 13వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్స వాల గోడపత్రికలను గురువారం ఉదయం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒలు ప్రశాంతి, నటేష్‌బాబుతో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆవిష్కరించారు. బ్రహ్మోత్స వాలకు జులై 4వతేదీ అంకురార్పణ జరుగుతుందని, భక్తులకు స్వామివారి దర్శనం, తాగునీరు, అన్నప్రసాదాలు అందజేయాలని కోరారు. జులై5న ఉదయం 10.30గంటలకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలు ప్రారంభమవుతాయనాన్నరు. బ్రహ్మోత్స వాల్లో ప్రతిరోజూ ఉదయం 8గంటలకు,రాత్రి 7గంటలకు వాహనసేవలు జరుగుతాయి. జులై 11వతేదీ ఉదయం 10గంటలకు ఆర్జితకల్యాణోత్స వం జరుగుతుంది. గృహస్థభక్తులు 500 రూపాయలు చెల్లించి కల్యాణోత్స వంలో పాల్గొనవచ్చన్నారు. గృహస్థులకు ఒక ఉత్తరీయం, ఏక రవికె, అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు. 14వతేదీ సాయంత్రం ఆలయంలో పుష్పయాగం నిర్వహించనున్నారు.

**జులై 5నుండి అమెరికాలో శ్రీనివాస కల్యాణాలు**

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే కల్యాణోత్స వం సేవ తరహాలోనే అమెరికాలో జులై 5వతేదీ నుండి సెప్టెంబర్ 1వతేదీ వరకు మూడునెలలు 8 నగరాల్లో విస్తృతంగా శ్రీనివాసకల్యాణాలను తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహించనుంది. శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో భాగంగా ఈ కల్యా ణాలను నిర్వహించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆదేశాలిచ్చారు. ఆయన అమెరికాలో స్థిరపడిన ప్రవాసభారతీయుల కోసం కల్యాణోత్స వాలను టిటిడి చేపడు తోంది. టిటిడి కల్యాణోత్స వం ప్రాజెక్టు ఆధ్వర్యంలో నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (ఎన్ఏటిఎస్, నాటాస్),నార్త్ టెక్సాస్ హిందూ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అమెరికాలోని 8 ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించ బోతున్నారు. శ్రీనివాసకల్యాణాలు అమెరికాలో నిర్వహించే ప్రాంతాలను టిటిడి వెల్లడించింది.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.: 03/2025-26/CE (GVMC)/SE-IV/E.E-VI, Dt: 16.06.2025
Number of Works : 3 Nos., Value of Works : Rs.1639.64 Lakhs
Downloading Starting Date : 25-06-2025 @ 02.00 PM
Downloading Ending Date : 09-07-2025 @ 02.00 PM
Note: Further details @ www.ape.procurement.gov.in
O/o CE (GVMC) or EE-VI (Contact No.9550781594) For Commissioner

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada – 520002 (A.P)
E-Procurement Short Tender Notice (Second-Call)
NIT No. :102/PROC/MAU61-USIOHB(SECW)/4/2025-HB/2nd Call, Dated: 25.06.2025
Name of Work: APCRDA - "RFP for Engagement of Project Management Consultant (PMC) for the work Construction of civil structures Legislative Assembly building (B+G+3) and High court building (B+G+7) in Amaravati Government complex area of Amaravati Capital City, Andhra Pradesh".
The bid can be downloaded on AP e-procurement portal from 27.06.2025 to 05.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 05.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 05.07.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
టు:
ఋణగ్రహీత: శ్రీమతి యెండ్రు నాగేస రమాసాయిశ్వరి, భర్త: యెండ్రు వీర వెంకటసత్యనారాయణ,
...
తేది: 16.06.2025, ప్రదేశం:భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.
సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ ...
తేది: 21-06-2025, ప్రదేశం: జంగారెడ్డిగూడెం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
...
తేది: 24-06-2025, ప్రదేశం: తణుకు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
...
తేది: 24-06-2025, ప్రదేశం: ఏలూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
...
తేది: 21-06-2025, ప్రదేశం: కొవ్వూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వార్త

కష్టసుఖాలనే అడ్డుగోడల్ని చీల్చుకొని పోగలిగేది కేవలం మంచి ప్రవర్తన మాత్రమే.

-ఐ. గెథే

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన!

ఆశ అత్యాశగామారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు, అక్రమాలకు అదుపుఅజ్ఞా ఉండదు. ఈ కారణంగానే భిక్షాటన ఒక వ్యాపారంగా రూపాంతరం చెందుతున్నదేమోననిపిస్తున్నది. అన్నెంపున్నెం ఎరుగుని పసిబాలలతో భిక్షాటన చేయించడం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ముఖ్యంగా పుణ్యస్థానాల్లో పెరిగిపోతున్నది. భిక్షాటనే వృత్తిగా జీవనం సాగించేవారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు చేసే విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనకు మించి లాభసాటిగా ఉండే మరో వృత్తివ్యాపారం లేదని చెప్పొచ్చు. పెట్టుబడి ఉండదు. నష్టాలు వచ్చే అవకాశం లేదు. సర్వకాల సర్వవస్థలయందు వృత్తి ఆగే పరిస్థితి లేదు. అందుకే ఈ వృత్తిలోకి దిగినవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగానే ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా వాటిని త్యాగం చేయగలిగి పట్టించుకోకపోతే ఇంతకు మించిన లాభసాటి వృతి మరొకటి లేదనేది నిర్వివాదం. భిక్షాటనను నిరోధించడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా నిరుపయోగం అవుతున్నాయి. కాగా ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధివంచనకు గురై అంగవికలురై మరే పని చేయలేక పొట్టగడవక, నా అనే వారు లేక, మరో గత్యంతరం లేక, భిక్షాటన వైపు మొగ్గుచూపుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి. కానీ దాన్ని ఆసరాగా తీసుకొని కాలు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్న పిల్లలను సైతం ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా అడ్డుకుతినే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో తాము తప్ప మరొకరు అడుక్కోకూడదని నిషేధిస్తున్నారు. దీంతో భిక్షగాళ్ల గ్రూపుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. పోలీసులు జోక్యం చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక హైదరాబాద్ లాంటి నగరాల్లో యాచకుల సంఖ్య పెరిగిపోతున్నది. రైల్వేస్టేషన్లు, బస్‌స్టాండ్లు, ప్రార్థనామందిరాలు, ఒక చోటేమిటి అడుక్కోవడానికి వీలైన చోట్ల వీళ్లతో నిండిపోతున్నది. చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద, వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ముందు, వెనుక చూడకుండా ఒక్కసారిగా వాహనాలకు అడ్డుపడుతున్నారు. కదులుతున్న వాహనాల్లో చేతులు చాపుతున్నారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కొన్ని చోట్ల పోలీసులు వీరిని బలవంతంగా పారద్రోలినప్పటికీ మరుసటి రోజు అక్కడే ప్రత్యక్షమవుతున్నారు. వీరి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికి జరక్క అల్లాడుతున్న పొరుగు రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకి ఈముఠాలు వెళ్లి అక్కడి నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకువస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతో ఇంతో ముట్టచెప్పి మూడు నాలుగు నెలలకాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దించుతున్నారు. వారికి చింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వ్యాన్‌లో అడుక్కుతినే కూడళ్ల వద్దకు తీసుకువెళ్లి దింపుతున్నారు. తిరికి సాయంత్రానికి వారిని తీసుకువెళ్లుతున్నారు. విదేశీ ప్రముఖులు నగరానికి వస్తున్నప్పుడు వీరి వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని తాత్కాలికంగా దూరంగా తరలిస్తున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వకాలంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ముందుజాగ్రత్త చర్యలుగా యాచకులందరిని నగరానికి దూరంగా తరలించారు. ఆ తర్వాత జార్జిబుష్ వచ్చినప్పుడు కూడా అధికారికంగా ప్రకటించక పోయినా అదే దారిపట్టారు. ఎప్పుడూ విదేశాల ప్రముఖులు వచ్చినా ఈ తంతు తప్పడం లేదు. ఈ వ్యవహారం పోలీసులకు తలనొప్పిగా మారుతున్నది. హైదరాబాద్ నగరంలోనే కాదు, రెండు తెలుగు రాష్ట్రాల్లో సమస్య అంతకంతకు పెరుగుతున్నది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో అన్ని సక్రమంగా ఉండి అడుక్కుతినేందుకు సంసిద్ధులైతే గ్రామస్తులు అంగీకరించరు, ప్రోత్సహించరు. పైగా అటువంటి ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరుత్సాహపరిచి మందలిస్తారు. కానీ పట్టణాలు, పుణ్యక్షేత్రాల్లో పరిస్థితి వేరుగా ఉంది. రెండు రాష్ట్రాల్లో దాదాపు ఏడెనిమిది లక్షలమంది యాచకులు ఉండవచ్చుననే అంచనా. వీటిలో కొందరు ఈ వృత్తిద్వారా లక్షలాది రూపాయలు సంపాదించేవారు ఉన్నారు. నెలకు నలభై, యాభై అద్దెలు వచ్చే భవనాలున్న భిక్షగాళ్లు ఉన్నారు. మంచి మంచి కుటుంబాల్లోని వారు సైతం ఆదరణ కరవై, చిన్నచిన్న మనస్పర్థలతో కుటుంబ సభ్యుల మీద ఆగ్రహంతో ఇల్లువదిలి వచ్చి బతుకు దుర్భరమై తిరిగి ఇంటికి వెళ్లలేక యాచనకు అలవాటుపడి ఆ తర్వాత ఆవృత్తిని వదిలిపెట్టలేక పోతున్నారు. దీనికితోడు పొరుగునున్న జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి యాచకులు తరలివస్తున్నారు. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారిలేక యాచకులైన వారి సంక్షేమాన్ని కూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

ఐశ్వర్యానికి ఆభరణం మంచితనం. విద్యకు అలంకారం నీతి, ధనానికి అలంకారం దానం. అన్ని గుణాలకీ అలంకారం మంచి శీలం.



అబ్రహాంలింకన్

కఠినంగా ఉన్నదాన్ని సరళంగానూ, సరళంగా ఉన్నదాన్ని అలవాటుగానూ, అలవాటుగా ఉన్నదాన్ని ఆహ్లాదంగానూ తయారు చేసుకో.



కె.స్టానిస్లావిస్కి

# ప్రజావాక్కు



### రైళ్ల హాల్ట్ పునరుద్ధరణ మాట గాలికేనా?

వ్యాపార, వ్యవసాయ విద్యారంగాల్లో ఎంతో అభివృద్ధి చెందినపశ్చిమ గోదావరిజిల్లా అత్తిలిలో టిక్కెట్లు విక్రయాలు తక్కువగా ఉన్నాయన్న సాకుతో 2021 సంవత్సరం కరోనా సమయంలో అత్తిలి రైల్వే స్టేషన్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ రద్దుచేశారు. గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికలకు ముందునర్సాపురం నియోజకవర్గంబిజెపి యమ్.పి అభ్యర్థిఎన్నికల ప్రచారసమయంలో భాగంగా ఆగిపొయిన ఎక్స్ ప్రెస్ రైళ్లహాల్ట్‌లు అన్నీ కూడా యమ్.పి గా ఎన్నికైన వెంటనే కేంద్రరైల్వే శాఖామంత్రితోనూ, ఇతర అధికారులతో మాట్లాడి ఎక్స్‌ప్రెస్ రైళ్లు అన్నీ ఆగే విధంగా బాధ్యత తీసుకుంటానని అత్తిలి మండల ప్రజలందరికీ హామీ ఇస్తున్నట్లుగా అప్పుడుచెప్పారు. ఆయన యమ్.పి గా గెలిచి కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి సంవత్సరం దాటుతున్నా కూడా ఆయన ఇచ్చిన హామీ గాలికేనా అనిపిస్తుంది.

- దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం ప.గోజిల్లా

### అస్తిత్వాన్ని కాపాడుకోవాలి

నిజమే బహుళపక్ష వాదం ప్రమాదంలో పడింది. ఎందుకని ఆధిపత్య దేశాల దుందుకుడు చర్యల వల్ల మాత్రమే లేదా అవకాశ వాదం వల్లనే అని చెప్పక తప్పదు అయితే ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటి తన అస్తిత్వం చెడిపోకుండా ఇతరులు వేలుపెట్టకుండా చేసుకోవడమే అంటే అమెరికా అధ్యక్షుడుచెప్పినట్టు భారత్‌పాక్ యుద్ధం అంచులకు వెళ్లకుండా ఆపానని పదే పదే చెపుతున్న తన పెద్దన్న పాత్రఎక్కడ జారిపోతుంది అన్న మీమాంస అమెరికాలోను స్పష్టంగా కనపడుతున్నది. తగువులాట పెట్టేది తనేచల్లరిపేది తనేఅన్నచందంగా అమెరికాపరిస్థితి ఉంది.

- భారత అవినాష్, జనగామ

### దేశ చరిత్రలో మైలురాయి

నూటనలభైకోట్లమంది భారతీయుల ఆశలను మోసుకుని శుభాంశు శుక్లా రోదసీలోకి వెళ్ళడం అభినందనీయం. ఈ ప్రయోగం విజయవంతం కావాలని అందరం కోటుకుందాం డ్రాగన్ రోదసీలోకి దూసుకెళ్ళగానే దేశం అంతా హర్షం వ్యక్తంఅవుతుంది. శుక్లానుచూసి భారత్ గర్వపడుతోంది. దేశచరిత్రలో ఇదొక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది. ప్రపంచంలో భారత్ అన్ని రంగాల్లో రాణిస్తుంది.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లిజిల్లా

### ప్రయాణ భద్రత రాజీ పడకూడని అంశం

దేశవ్యాప్తంగా ప్రముఖ విమానాశ్రయాల్లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిర్వహించిన ఇటీవలిన ఆడిట్‌లో వెలుగుచూసిన విమాన రవాణా లోపాలు దేశ ప్రజల ప్రాణభద్రతపై ముప్పుగా మారిన అంశాలను స్పష్టంగా బయటపెట్టాయి. మరమ్మతులు జరగని విమానాలు, దెబ్బతిన్న టైర్లు వంటి వాటితోపాటు,పునరావృతంగా కన్పించే లోపాలు ఇవన్నీ విమానయాన సంస్థల్లో పర్యవేక్షణా వ్యవస్థలు ఎంతగా క్షీణించిపోతున్నాయో తెలుపుతున్నాయి.నిర్వహణ ప్రమాణాలు పాటించని విమాన సంస్థలపై కఠిన శిక్షలు అమలు చేయాలి. వీటిలో భారీ ఆర్థికజరిమానాలు, లైసెన్సుతాత్కాలికంగా రద్దు చేయడం,అవసరమైతే శాశ్వతనిషేధం వంటిచర్యలు కూడా ఉండాలి. డీజీసీఏ తన పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ఆకస్మిక తనిఖీలను మరింత పటిష్ఠంగా నిర్వహించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### హాస్యాస్పదం

పశ్చిమాసియాలో 12 రోజులు ప్రజ్వలంగా ఇజ్రాయెల్ ఇరాన్‌ల మధ్య భీకర యుద్ధం జరిగి ప్రాణ ఆస్తి నష్టాలు జరిగాక ప్రశాంతి లభించింది. ఈ బుద్ధిముందే ఎందుకు రాలేదు? వచ్చి ఉన్నట్లయితే నష్టాలనివారణ జరిగేదిగా యుద్ధాల్లో నాయకులు సాధారణంగా క్షేమంగానే ఉంటారు.ఈకాల్పుల విరమణ ఎంత కాలం?యుద్ధాలకు గల కారణాలు సమసి పోయాయా? దీనికి ముగింపు పలకాలని యుద్ధ పిపాసి అయిన ట్రంప్ ఎందుకు నిర్ణయం తీసుకున్నట్టు? తానీ యుద్ధం ఆపడంవల్ల తన గౌరవం మరింత ఇనుమడించిందని ఆయన ఆనందంతో పొంగిపోతున్నారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని చెప్పి తప్పు చేసామని పాకిస్థాన్ నాలుక కరుచుకుంది. అసలు ఈ ప్రతిపాదనే హాస్యాస్పదంగా మారింది.

-డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### మద్యం షాపులు దూరంగా ఉండాలి

ఇటీవలఏపిలోకొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్నినగరాలలో జనవాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లో వచ్చేజనం ఆ మార్గం గుండా వస్తారు. మద్య సేవకులు మోతాదు ఎక్కువై అక్కడ ఇతరులతో ఘర్షణలు శృతిమించి కొట్టుకుంటున్న ఆ దృశ్యం భయం కలుగుతున్నది. కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోతున్నారు. ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేస్తున్నారు.

-బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సోషల్ మీడియా సుడిలో చిక్కిన సమాజం

**మొత్తంగా ఈ దారుణ మారణ సంఘటనలకు ఆది మూలం ఆర్థికం, వివాహేతర సంబంధాలు. వీటి నుండి సమాజాన్ని రక్షించుకోవాలి. మానవీయతను పెంచి పోషించాలి. విలువల రాహిత్యాన్ని నిరోధించాలి. వీటిని పెంపొందించాలంటేవిద్యా విధానాన్ని మెరుగుపరచాలి. విద్యలో అంతరాలను తొలగించాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పాలకులు ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించాలి. ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం పాటుపడాలి. నైతిక విలువలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియాను కట్టడి చేయాలి. మన దేశంలో 46 కోట్లమందికి పైగా సోషల్ మీడియా వినియోగదారులు ఉండటం ఆశ్చర్యకరం. చిన్నపిల్లలు ఉపయోగించకుండా చట్టాలు చేయాలి.అమానుషంగా ప్రవర్తించిన వారిని నిష్పక్షపాతంగా వ్యవహారించి కఠినంగా శిక్షించాలి.**

తండ సదానందం

మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు అని ప్రముఖ తెలంగాణ కవి అందెశ్రీ రాసినట్టు ప్రస్తుత ఆధునిక సమాజంలో గ్రహాంతరాలను చుట్టి వస్తున్నా, అభివృద్ధిలో రాకెట్లు దూసుకుపోతున్న మానవత్వం కోరవడుతున్నది. తల్లిదండ్రులు,అన్నదమ్ములు,అక్క చెల్లెలు,భార్యభర్తల మధ్య బంధాలు అనుబంధాలు ఆప్యాయత అనురాగాలు మటు మాయమవుతున్నాయి. అనుబంధం, ఆత్మీయత అంతా ఒక బూటకంలా స్వార్థంతో రగిలిపోతున్నారు. తాత్కాలిక సుఖ సంతోషాల కోసం నేరాలు ఘోరాలు హత్యలు జరుగుతుండడం అత్యంత విచారకరం. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఒళ్లుగగుర్పొడిచే అత్యంత దారుణ సంఘటనలు చోటు చేసుకుంటుండటం బాధాకరం. ఇటీవల మీడియాలో పలు రకాల నేరాలకు సంబంధించిన వివరాలు చూస్తుంటేమానవ సమాజం పయనం ఎటువైపు అని బాధవేస్తుంది. అత్యంత విలువైన మానవ ప్రాణాలను అతి సులువుగా దయాదాక్షిణ్యాలు ,ప్రేమానుబంధాలు ఏమీ లేకుండా కర్కశంగా చంపివేయడం దారుణాతి దారుణం. మానవులకు, జంతువులకు తేడా ఏమిటంటే విచక్షణ. మనిషికి విచక్షణ ఉంటుంది.కానీ నేటికాలంలో ఎటువంటి విచక్షణ ఆలోచన లేకుండా హత్యలకు పాల్పడుతుండటం మానవ సమాజానికి సిగ్గుచేటు.నవ మాసాలు మోసి, పురిటినొప్పులతో మరో జన్మఎత్తి పిల్లలకు ప్రాణం పోసి, మలమూత్రాలు ఎత్తి, తమ రక్తాన్ని పాలగా ధారపోసి అష్టకష్టాలు పడి బిడ్డలను పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించి కంటికి రెప్పలా కాపాడుకుంటున్నా తల్లిదండ్రులు, పిల్లలకు క్రమశిక్షణ నేర్పే విషయంలో పెద్దల బాధ్యతగా మందలించినందులకు క్షణికావేశంలో తల్లిదండ్రులను తమ బిడ్డలే కఠినంగా కొట్టి హింసించి చంపివేయడం లాంటి వార్తలు వెలుగులోకి రావడం శోచనీయం. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని అస్తమానం ఫోన్లో తమ బాయ్‌ఫ్రెండ్‌తో మాట్లాడుతుంటే అది సరికాదని మందలించినందులకు ఆ తండ్రిని అతని కూతుర్లు భార్య, వారి స్నేహితుల తీవ్రంగా దాడి చేసి హత్య చేయడం జరిగింది. మేడ్చల్ జిల్లాలో పట్టుమని 16ఏళ్లు లేని పదవ తరగతి చదువుతున్న అమ్మాయి గత 8 నెలలుగా సోషల్ మీడియాలో పరిచయమైన అబ్బాయితో కాలక్షేపం చేస్తుండడంతో వద్దని వారించినందుకు కని పెంచిన అమ్మ ఆప్యాయత అనురాగాలను మరిచి పగతో ద్వేషం పెంచుకొని తన స్నేహితుడితో కలిసి పథకం ప్రకారం తల్లిని హత్య చేయడం అమానవీయతకు నిదర్శనం. ప్రేమించామని చెప్పి చేట్టపట్టాల్ వేసుకుని తిరిగి బ్రతిమాలి పెళ్లి చేసుకొని కొద్ది రోజులకే మరో స్నేహితునితో కలిసి కిరాతకంగా భార్యాభర్తల అనుబంధాన్ని మంటగలిపి తన భర్తను చంపించడం వంటి దుస్సంఘటనలు కోకోల్లలుగా జరుగుతుండడం మానవత్వానికి మాయని మచ్చ. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలన్నీ ఆర్థికసంబంధాలే అనడానికి మచ్చుతునకలుగా మిగిలిపోతున్నాయి ఈ నేరాలు ఘోరాలు. రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని ఒక కుమారుడు వృద్ధ తండ్రిని నాలుక కోసి హింసించడంలాంటి సంఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఆదరించి ఆదుకోవాల్సి ఉండగా



ఆరోగ్యం బాగాలేక తను సంపాదించిన భూమికే ప్రభుత్వం నుండి వచ్చిన రైతు భరోసా డబ్బులో కేవలం 2000ఖర్చు చేసినందుకు తీవ్రంగా దాడిచేసి కోడవలితో నాలుక కోసిన కుమారుడు, మరోవైపు తల్లిదండ్రుల ఒత్తిడితో వివాహం చేసుకొని పిల్లలను కనీపెంచి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలిసిన క్లాస్మేట్ అండతో కన్నపేగును కనికరంలేకుండా తెంచుకున్న ఇల్లాలు ఉండటం దురదృష్టకరం. ఇలా నిత్యం పతాక శీర్షికలో అత్యంత అమానవీయ సంఘటనలు చోటు చేసుకోవడం విలువల రాహిత్యమే. సమాజంలో విలువల మృగ్యమయ్యాయి. ముఖ్యంగా నాగరికులలో అత్యంత ఉన్నత విద్యావంతులలో విలువలు లోపించడం భవిష్యత్తు తరాలకు గొడ్డలి పెట్టువంటిది. ఆధునిక పోకడలతో ఆర్థికంగా అమాంతంగా ఒకేసారి ఎదిగిపోవాలనే దురాశతో మనిషి అమానుషంగా ప్రవర్తిస్తుండటం, వీటికితోడు సోషల్ మీడియా,సెల్‌ఫోన్ తోడవడంతో విపరీత అనర్థాలకు మూలం అయ్యాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా అడ్డుఅదుపు లేకుండా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు విచ్చలవిడిగా సెల్ఫోన్ సోషల్ మీడియాను ఉపయోగించుతుండటంతో ఈ సంఘటనలకు బీజం పడుతున్నాయి. మంచికి బదులుగా చెడు విషయాలకు విరివిగా వాడుతుండడం అభ్యంతరకరం. మనుషులకు సరిపడా ఉపాధి లేక ఖాళీగా ఉంటుండడంతో నేర ప్రవృత్తి చెలరేగుతుంది. ఉద్యోగాల కోసం తమ సొంత తల్లిదండ్రులనే చంపాలనుకోవడం దుర్మార్గం.కారుణ్య నియామకాల కోసం కన్న కొడుకులే కాలయములవుతున్నారు.ఆస్తి పంపకాల తేడాలతో అన్నదమ్ముల మధ్య హత్యలు జరుగుతున్నాయి. ఇటీవల సొంత తమ్ముళ్లే అన్నతో గొడవపడి అడ్డువచ్చిన తండ్రిని సైతం చితకబాది అన్నను హత్యచేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.ఇటువంటి పరిస్థితులలో కుటుంబ సభ్యుల మధ్య అభద్రతాభావం పెరిగిపోయింది. నమ్మకాలు సడలిపోతున్నాయి. మొత్తంగా ఈ దారుణ మారణ సంఘటనలకు ఆది మూలం ఆర్థికం, వివాహేతర సంబంధాలు. వీటి నుండి సమాజాన్ని రక్షించుకోవాలి.మానవీయతను పెంచి పోషించాలి. విలువల రాహిత్యాన్ని నిరోధించాలి. వీటిని పెంపొందించాలంటేవిద్యా విధానాన్ని మెరుగుపరచాలి. విద్యలో అంతరాలను తొలగించాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పాలకులు ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించాలి. ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం పాటుపడాలి.నైతిక విలువలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియాను కట్టడి చేయాలి. మన దేశంలో 46 కోట్లమందికి పైగా సోషల్ మీడియా వినియోగదారులు ఉండటం ఆశ్చర్యకరం. చిన్నపిల్లలు ఉపయోగించకుండా చట్టాలు చేయాలి.అమానుషంగా ప్రవర్తించిన వారిని నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠినంగా శిక్షించాలి. మత్తు పానీయాలు, మాదకద్రవ్యాలను ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు అందకుండా చూడాలి. మానవత్వం పరిమళించే విధంగా విద్యార్థులలో ప్రజలలో అవగాహన తీసుకురావాలి. బలమైన చట్టాలు అమలు చేయాలి. పాఠశాల స్థాయిలోనే నైతిక విద్య, సామాజిక విలువలు, సహనశీలత గౌరవం వంటి అంశాలను బలంగా నేర్పించాలి. యువతకు ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలు కల్పించాలి. వృత్తి శిక్షణలలో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి. మహిళలకు, చిన్నారులకు భద్రతా చర్యలు చేపట్టాలి. ఈ చర్యలు ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాకుండా ప్రతిపౌరుడు బాధ్యత తీసుకోవాలి. న్యాయం వేగవంతం కావాలి,నేరస్తులు శిక్షను పొందాలి. నేరం లేని సమాజం అందరి లక్ష్యం కావాలి. అప్పుడే సమాజం సస్యశ్యామలంగా అలారాడుతుంది. ●

# రైతులను కంటతడి పెట్టిస్తున్న ఉల్లి

ఎస్.కిష్టయ్య

ఉల్లిపాయ భారతీయ వంటలలో విడదీయలేని భాగం మాత్రమే కాదు, దేశ వ్యవసాయ వ్యవస్థలోనూ ఒక కీలకమైన ఆర్థిక పంట. దీని శక్తి మన వంటకాల్లో గులాబీ సుగంధంలా వినిపించినా, దీని వెనుక రైతుల చెమట, కష్టం, ఆశలూ అంతే తీవ్రంగా దాగిఉన్నాయి. ఈ విలువైన పంటను సమాజం గౌరవించేందుకు, రైతుకష్టాన్ని గుర్తించేందుకు, ఉల్లిపాయ మార్కెట్ సమస్యలపై చైతన్యాన్ని పెంచేందుకు జూన్ 27వ తేదీని జాతీయ ఉల్లిదినోత్సవంగా పాటిస్తున్నారు. ఈ దినోత్సవానికి అధికారిక కేంద్ర ప్రకటన లేకపోయినప్పటికీ, వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖలు, రైతు సంఘాలు ఈ దినాన్ని ప్రజల అవగాహన కోసం జరుపుకుంటున్నాయి. భారత దేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉల్లి ఉత్పత్తిదారుగా నిలుస్తోంది. 2024-25 గణాంకాల ప్రకారం, దేశంలో సుమారు 25 నుండి 28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉల్లిపాయఉత్పత్తి జరుగుతోంది. ఇది ప్రపంచ ఉల్లిఉత్పత్తిలో సుమారు 22 శాతం. దేశవ్యాప్తంగా 1.3మిలియన్ హెక్టార్లలో ఉల్లిసాగు సాగుతోంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు ఈ పంటలో అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రత్యేకించి మహారాష్ట్ర ఒంటరిగా దేశ ఉత్పత్తిలో 38 శాతానికి పైగా వాటా కలిగిఉంది. ఉల్లి ఎగుమతులద్వారా దేశం వార్షికంగా 3,000 కోట్ల రూపాయల వరకు విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తోంది. ఉల్లిపాయలు ఆరోగ్య పరంగా కూడా అమూల్యమైనవి. వీటిలో విటమిన్ సి, బీ6, పొటాషియం, ఫ్లావనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. జీర్ణ క్రియకు సహాయ పడటమే కాకుండా, క్యాన్సర్ కారకకణాల వ్యాప్తిని నిరోధించే శక్తికూడా కలిగి ఉంటాయని శాస్త్రీయంగా గుర్తించబడింది. ఈ పంట రైతుకు లాభం తీసుకురావాల్సింది. కానీ విపరీతంగా మారుతున్న మార్కెట్ ధోరణులు, నిల్వ సౌకర్యాల కొరత, రవాణా సమస్యలు, మధ్యవర్తుల నియంత్రణ లేక



పోవడం వలన రైతునష్టాల పాలవుతున్నారు. కొన్నిసార్లు కిలో ఉల్లిధర రూ.100 దాటినా, మరికొన్ని సందర్భాల్లో రూ.5కే విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. రైతులు ఎకరానికి రూ.6,000 నుండి రూ. 8,000 వరకు ఖర్చు పెట్టినా, మార్కెట్లో తమ ఉత్పత్తికి న్యాయమైన ధర పొందలేకపోతున్నారు. పంట నిల్వలు చేయలేని పరిస్థితుల వలన భారీగా నష్టం ఎదురవుతోంది. భారత దేశంలో ఉల్లి నిల్వ సామర్థ్యం సుమారు 35శాతానికి పరిమితమై ఉంది.మిగతా ఉత్పత్తి నిల్వల అజాగ్రత్త వల్ల పాడైపోతూ, మార్కెట్‌లో ధరలు ఒక్కసారిగా పడిపోవటానికి దారితీస్తోంది. ఇది రైతుకు పెద్ద నష్టంగా మారుతోంది. ప్రభుత్వాలు ధరల నియంత్రణ కోసం ఎగుమతులపై ఆంక్షలు విధించినా, అదే సమయంలో దిగుబడి సమయంలో రైతుకు మద్దతుగా నిలబడడంలో వెనుకడుగు వేస్తున్నాయి. కనిష్ఠ మద్దతు ధర అమలులో ఉన్న అసమర్థత, గిడ్డంగుల కొరత, భద్రతాగనులలో క్రమం తప్పిన నిబంధనలు రైతు నిస్పృహకు మూలంగా మారాయి. ప్రజల పాత్ర కూడా ఇక్కడ కీలకం. మనం నిత్యం వినియోగించే ఉల్లిపాయలు ఎక్కడి నుంచి వస్తున్నాయో, రైతు పరిస్థితి ఏంటి అన్నదానిపై అవగాహన పెరగాలి. మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా రైతుబజార్ల ద్వారా కొనుగోలు చేయడం రైతుకు ఉపయోగ పడుతుంది. పౌరులుగా సామాజిక చైతన్యాన్ని పెంచేలా వ్యవహరించాలి. ఉల్లిధరల విషయంలో కొంత ఆత్మ నియంత్రణ పాటిస్తూ, రైతుదుస్థితిపై ప్రశ్నలు వేయగల సామర్థ్యం మనలో ఉండాలి. నూతన సాగు సాంకేతికతలపై శిక్షణశిబిరాలు, రైతుల సన్మానాలు, ఆరోగ్యావగాహన కార్యక్రమాలు, పాఠశాలల్లో పోషకాహారంపై ఉపన్యాసాలు, వంటల పోటీలు వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఈ దినానికి ప్రాముఖ్యత ఇవ్వవచ్చు. ఇది కేవలం ఉల్లిపాయను గుర్తించే దినం కాదు ఇది వ్యవసాయ విధానాలపై పునరాలోచన చేసే అవకాశం. రైతు కన్నీటిని తుడిచే మార్గం. ఈ దేశ భవిష్యత్తు రైతుపైనే ఆధారపడి ఉంది. రైతు కన్నీటిలో మానవతా పరిమళం ఉంది. మనం నిత్యం తినే ఒక్క ఉల్లిపాయ వెనకున్న జీవనయానం తెలుసుకొని, రైతుల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలి. రైతు శ్రమకు మనం తగిన గుర్తింపు ఇవ్వగలిగితేనే ఈ దినోత్సవానికి సార్థకత ఉంటుంది. ఇది కేవలం ఒక ఆహార పదార్థం పట్ల కాదు - ఒక జీవన వేదన పట్ల ఉదాత్తమైన భావోద్వేగం. ●

# ప్రైవేటు విద్య అంతా మిథ్యేనా?

డాక్టర్ మోటె చిరంజీవి

నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలే. కానీ అలాంటి పాఠశాలలే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యతును నాశనం చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి.స్కూల్‌లు ప్రారంభం అయ్యాయి. దోపిడిమొదలైంది. అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లని, బుక్స్‌కు సపరేట్ అని, యూనిఫామ్‌కు సపరేట్ అని, ఐఐటి ఫౌండేషన్ అయితే సపరేట్, బస్సుఫీజు సపరేటు అని ఇలా రకరకాల పేర్లతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు పాఠశాలల యాజమాన్యాలు.తమ విద్యార్థులను ఉన్నతమైన, నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కార్పొరేట్ మోజులో పడి ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెర తీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50వేలవరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్ అంటూ మరికొంతనొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి,వెనక్కి వెళ్ళలేక చేర్పించే సాహసం చేయలేక తలిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. నేడు విచ్చలవిడిదిగా ఫీజులు వసూలు చేస్తూ, దోపిడీ చేస్తూ అక్షరాలను వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డుఅదుపు లేకుండా పోయింది. వీటిని నిరోధించాల్సిన అవసరం విద్యాశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలు పాతరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు చైతన్యమై ప్రభుత్వ నిబంధనలు, విద్యాహక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు కనుక చూసినట్లయితే సెక్షన్ 6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి.సెక్షన్ 11 ప్రైవేటు యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 1,2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత,వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీస్



బోర్డులో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ 12 ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు.విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతిప్రైవేటు యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్సీ,ఎస్టీ, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్‌బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాగులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. డి.ఎడ్ లేదా బి.ఈడీ అర్హత ఉండాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల టీచర్లు డీఎడ్‌లేదా బీఈడీ అర్హత ఉండి టెట్‌లో అర్హత సాధించి ఉండాలి. విద్యార్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్ లో ఉంచాలి. జీవో నెంబర్ 42 ప్రకారం డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు. ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు. గ్రామీణ ఇతర ప్రాంతాల్లో 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. ప్రతి పాఠశాలలో సలహాలు, సూచనలకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి రాసిఇస్తే జరిమానా ఉంటుంది. అభం, శుభం తెలియని చిన్నారుల చేతికి స్కూల్ ఫీజుల రసీదులు ఇస్తున్నారు పాఠశాల యాజమాన్యం. మీ అమ్మ నాన్నఇంకా ఫీజు చెల్లించలేదంటూ వారిని కించపరుస్తున్నారు. గతంలో చిన్నారి చేతికి రసీదు ఇచ్చిన ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన యాజమాన్యానికి భారీ ఎత్తున జరిమానా విధించింది విద్యాశాఖ. అనుమతులు లేకుండా స్కూళ్లను ప్రారంభించకూడదు. ప్రభుత్వ అనుమతితోనే ప్రారంభించాలి. ఆరు నెలల్లోపు అనుమతులు పొందాలి. ప్రభుత్వ సూచనల ప్రకారం ఫీజులు తీసుకోవాలి. 20 మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి. రక్షణ భద్రతా పారిశుద్ధం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవనానికి ప్రహరీ ఉండి, గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి.చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ఉండాలి. సిసిటీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణపత్రం పొందాలి. ప్లే స్కూలు రోజుకు మూడు నుంచి నాలుగు గంటల్లోపు మాత్రమేనిర్వహించాలి. పిల్లలకు సంబంధించిన ఆట వస్తువుతోనే బోధనఉండాలి. పిల్లలకు గాయాలై నట్లయితే ప్రథమ చికిత్స కిట్టు,చిన్న పిల్లలకు అవసరమైన టువంటి మందులు అందుబాటులో ఉండాలి.వైద్య నిపుణు లతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించా లి. ప్రవేశపత్రము,హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాకుఫీజు, వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్లే స్కూల్‌కు తప్పనిసరిగా ప్లేస్కూల్ అని బోర్డు పెట్టాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఇందులో 50శాతంతల్లులు, 25శాతం ఉపాధ్యాయులు, 25శాతం తండ్రులు ఉండేలా చూడాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి.ఫీజులు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. దీనికికూడా ఒక ప్రత్యేక కమిటీని నియమించి, రాష్ట్ర ప్రభుత్వం ఫలానా తరగతికి ఫలానా అమోంట్ తీసుకోవాలని సూచించాలి. దానిప్రకారమే ప్రైవేటు పాఠశాలలు ఫీజులు తీసుకోవాలి.అలా చేసినట్లయితే ప్రైవేటు పాఠశాల నుండి కొంత ఉపశమనం లభిస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ●

# 'షాంఘై' ఉమ్మడి తీర్మానంపై సంతకానికి రాజ్‌నాథ్ 'నో'

## పహల్గాం దాడి గురించి లేకపోవడంపై అసంతృప్తి ప్రకటించిన రక్షణ మంత్రి

**బీజింగ్,జూన్ 26:** అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది. సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్‌సిఒ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ




సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీ ఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్‌సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించ లేవని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించ రాదని ఆయన పిలుపునిచ్చారు.

ఈ చైనా పర్య టనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహాపలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్‌లోయలో ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.




# ఇరాన్ అణుకేంద్రాలు పూర్తిగా ధ్వంసమే: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 26:** ఇరాన్ అణుకేంద్రాలపై తాము దాడి చేశాక ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్‌కు చెందిన ఏజెంట్లు అక్కడికి వెళ్లి పరిశీలించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. అగ్రరాజ్య దాడుల్లో ఇరాన్‌కు ఊహించినంత నష్టం జరగలేదంటూ.. పెంటగాన్‌ను ఉటంకిస్తూ కథనాలు వెలువడిన నేపథ్యంలో ఆయన ఈవిధంగా స్పందించారు. ట్రంప్ నాటో సదస్సులో మాట్లాడుతూ 'మీకు తెలుసా వాళ్ల (ఇజ్రాయెల్) మనుషులు అక్కడికి వెళ్లి పరిశీలించి పూర్తిగా ధ్వంసమైనట్లు తెలిపారు. ఇప్పుడు ఇజ్రాయెల్ దానిపై ఓ నివేదిక తయారుచేస్తోంది. పూర్తిగా ధ్వంసమైందని వారు చెప్పడంతోపాటు.. నేను కూడా నమ్ముతున్నాను.. ఏదీ మిగిలే అవకాశం లేదు' అని ఫోర్డో కేంద్రం గురించి పేర్కొన్నారు.

**ఆ కేంద్రాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి : సిఐఎ**

ఇరాన్‌లోని అణు కేంద్రాలు అమెరికా దాడిలో తీవ్రంగా దెబ్బతిన్నాయని సిఐఎ కూడా ధ్రువీకరించింది. ఈ మేరకు దాని డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ ప్రెస్‌నోట్ విడుదల చేశారు. అక్కడి కేంద్రాలు ధ్వంసం కావడం వల్ల చాలాకాలం వరకు అవి కోలుకొనే పరిస్థితి లేదన్నారు. వీటి పునర్ నిర్మాణానికి కొన్నేళ్ల సమయం పడుతుందన్నారు. 'ఇటీవల జరిగిన దాడుల్లో ఇరాన్ అణు కార్యక్రమం తీవ్రంగా దెబ్బతిన్నట్లు నమ్మకమైన ఇంటెలిజెన్స్ విభాగం ఒకటి వెల్లడించింది. మరిన్ని వివరాలను మేం సేకరించి పాలకులకు అందిస్తాం. దీంతోపాటు అమెరికా ప్రజలకు కూడా తెలియజేస్తాం. జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశం కావడంతో పూర్తిగా పారదర్శకంగా వ్యవహరిస్తాం' అని సిఐఎ పేర్కొంది.

మరోవైపు బుధవారం ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ కూడా అణు కేంద్రాలు దెబ్బతిన్న విషయాన్ని అంగీకరించారు. కాకపోతే.. పూర్తి వివరాలను వెల్లడించేందుకు నిరాకరించారు. అమెరికాతోపాటు ఇజ్రాయెల్ కూడా పదేపదే దాడులు చేయడంతో తీవ్రంగా విధ్వంసం జరిగిందన్నారు. మరోవైపు న్యూయార్క్ టైమ్స్, సిఎన్ఎస్ మాత్రం పెంటగాన్ నివేదికను ఉటంకిస్తూ.. అమెరికా దాడులు ఇరాన్ అణుకేంద్రాలపై పెద్దగా ప్రభావం చూపలేదని పేర్కొన్నాయి. దీనికితోడు టెహ్రాన్ మరికొన్ని నెలల్లోనే పూర్తిస్థాయిలో యురేనియం శుద్ధి చేపట్టే అవకాశం ఉందని వెల్లడించాయి,



# ఇజ్రాయెల్‌పై విజయం మాదే

## ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ వెల్లడి

**టెహ్రాన్,జూన్ 26:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ విజయం సాధించిందని, అమెరికాను కూడా చావుదెబ్బ తీశామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్‌ను నేరుగా ప్రస్తావించకుండా, "మోసపూరిత జియోనిస్ట్ పాలన" అంటూ సంబోధించారు. ఎంత గందరగోళం సృష్టించినా, ఎన్ని ప్రకటనలు చేసినా, జియోనిస్ట్ పాలన ఆచరణాత్మకంగా ఇస్లామిక్ రిపబ్లిక్ దెబ్బలకు చిత్తయి, నలిగిపోయిందని ఖమేనీ ఒక పోస్టులో పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఈ విజయం పట్ల అభినందనలు అంటూ పోస్టుచేశారు. ఆ వెంటనే అమెరికాను లక్ష్యంగా చేసుకుని మరో పోస్ట్ చేశారు."మన ప్రియమైన ఇరాన్ అమెరికాప్రభుత్వంపై సాధించిన విజయానికి నా అభినందనలు. జియోనిస్ట్ పాలన పూర్తిగా నాశనమవుతుందని భావించిన అమెరికా ప్రభుత్వం, దానిని కాపాడేందుకే నేరుగా యుద్ధంలోకి దిగింది. కానీ ఏమీ సాధించలేకపోయింది" అని ఖమేనీ అన్నారు. గల్ఫ్‌లో మోహరించిన అమెరికా దళాలపై ఇరాన్ ప్రతీకార దాడిని కూడా ఖమేనీ ప్రస్తావించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ అమెరికా చెంప చెళ్లుమనిపించింది. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా స్థావరాల్లో ఒకటైన అల్ ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది" అని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను ఇస్లామిక్ రిపబ్లిక్ చేరుకోగలగడం, అవసరమని భావించినప్పుడల్లా చర్యలు తీసుకోగలగడం ఒక ముఖ్యమైన విషయం.

# అహ్మదాబాద్ ఎయిరిండియా విమానం బ్లాక్‌బాక్స్, వాయిస్‌రికార్డర్ డేటా డౌన్‌లోడ్!



**న్యూఢిల్లీ,జూన్ 26:** అహ్మదాబాద్‌లో ఇటీవల చోటు చేసుకున్న విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో కీలక పురోగతి లభించింది. ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి చెందిన బ్లాక్‌బాక్స్‌లలోని సమాచారాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) విజయవంతంగా డౌన్‌లోడ్ చేసింది. ఈ విషయాన్ని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. ఈ డేటా విశ్లేషణ ద్వారా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయడానికి వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన విషయం తెలిసిందే.

ఈ దుర్ఘటనలో విమానంలోని 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఒక్కరు మినహా మిగిలిన 241 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానం ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అక్కడ కూడా పలువురు మరణించారు. గుజరాత్ ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 270 దాటింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టేందుకు జూన్ 13న ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అదేరోజున ప్రమాద స్థలంలో విమానం యొక్క పైకప్పు భాగంలో కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటారికార్డర్ (ఎఫ్‌డిఆర్)లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, ఈ బ్లాక్‌బాక్స్‌లను అత్యంత భద్రత నడుమ ఢిల్లీలోని ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. పౌర విమానయాన శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జూన్ 24 నుంచి ఏఏఐబీ సాంకేతిక బృందం బ్లాక్‌బాక్స్‌ల నుంచి డేటాను వెలికితీసే ప్రక్రియను ప్రారంభించింది. "విమానం ముందు భాగంలో ఉండే బ్లాక్‌బాక్స్ నుంచి క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్ (సీపీఎం)ను సురక్షితంగా వేరు చేశాం.

జూన్ 25న మెమొరీ మాడ్యూల్‌ను విజయవంతంగా యాక్సెస్ చేసి, అందులోని డేటాను ఏఏఐబీ ల్యాబ్‌లో డౌన్‌లోడ్ చేయడం జరిగిందని మంత్రిత్వ శాఖ వివరించింది. ప్రస్తుతం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, ఫ్లైట్ డేటా రికార్డర్‌లలోని సమాచారం విశ్లేషణ కొనసాగుతోందని, ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాద సమయంలో అసలేం జరిగిందో స్పష్టంగా తెలుస్తుందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను గుర్తించేందుకు ఈ విశ్లేషణ ఎంతగానో దోహదపడుతుందని, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని పౌర విమానయానశాఖ వెల్లడించింది.

# మెక్సికోలో కాల్పులు

## 12 మంది మృతి, మరో 20 మందికి గాయాలు

**మెక్సికో, జూన్ 26:** మెక్సికో గ్వానాజువాటో రాష్ట్రంలో ఇరాపుయాటో నగరంలో జరిగిన వేడుకల్లో ఓ వ్యక్తి విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో 12 మంది మరణించారు. బాప్టిస్ట్ సెయింట్ జాన్ జన్మదినం సందర్భంగా బుధవారం అర్థరాత్రి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ఓ వ్యక్తి అకస్మాత్తుగా కాల్పుల జరిపాడు. ఆ క్రమంలో ప్రజలంతా భయాందోళనతో పరుగులు తీశారు. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనలో మరో 20 మంది గాయపడ్డారని పోలీసు ఉన్నతాధికారి చెప్పారు. బాధితులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.


ఈ కాల్పుల ఘటనపై మెక్సికో అధ్యక్షురాలు క్లాడయా షీన్‌బామ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతుందన్నారు. మరో వైపు.. ఇదే రాష్ట్రంలో శాన్‌బార్టోలో డి బెర్రియోస్‌లోని క్యాథలిక్ చర్చిలో గత నెలలో ఒక వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. గ్వానాజువాటో రాష్ట్రం.. మెక్సికోకు వాయువ్య ప్రాంతంలో ఉంది. దేశంలోని అత్యధిక నేరాలు జరిగే రాష్ట్రాల్లో ఇది ఒకటి.

ఈ రాష్ట్రంలో పలు గ్రూప్‌లు ఆధిపత్యం కోసం నిరంతరం ఘర్షణలకు దిగుతాయి. ఆ క్రమంలో ఈ యేడాది ఇప్పటివరకు 1,435 మంది మరణించారు. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే.. ఇది రెట్టింపు అని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# ఇరాన్‌పై దాడులపట్ల సోనియా తీవ్రనిరసన

**న్యూఢిల్లీ,జూన్ 26:** ఇరాన్‌పై అమెరికా జరిపిన దాడుల పట్ల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సిపిపి) అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భూభాగంపై జరిగిన ఈ బాంబు దాడులను, ప్రణాళికాబద్ధమైన హత్యలను భారత జాతీయ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందని ఆమె స్పష్టం చేశారు. అమెరికా దాడులు యుద్ధాన్ని మరింత రెచ్చగొట్టే ప్రమాదం ఉందని సోనియా గాంధీ హెచ్చరించారు. ఇటీవల గాజాలో ఇజ్రాయెల్ తీసుకున్న అమానవీయ చర్యలతో ఈ సైనిక చర్యను పోలుస్తూ, అక్కడ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకున్నట్లే, ఇరాన్‌లోని ఈ దాడి కూడా సాధారణ ప్రజల జీవితాలను, ప్రాంతీయ స్థిరత్వాన్ని ప్రమాదంలో పడేస్తోందని ఆమె అన్నారు.

ఇటువంటి హింసా త్మక చర్యలు మానవత్వానికి వ్యతిరేకం కావడమే కాకుండా, ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న ప్రయత్నాలనుకూడా బలహీనపరుస్తాయని కాంగ్రెస్ నాయకురాలు నొక్కిచెప్పారు. అంతకు ముందు, సోనియా గాంధీ ఆంగ్ల దినపత్రికలో ఇరాన్‌పై దాడులను ఖండిస్తూ ఒక వ్యాసం రాశారు. తనవ్యాసంలో ఆమె అమెరికా, ఇజ్రాయెల్ విధానాలపై తీవ్ర



మైన ప్రశ్నలను లేవనెత్తారు. ఇజ్రాయెల్ స్వయంగా అణ్వాయుధ శక్తిగా ఉన్నప్పుడు, అణ్వాయుధాలు లేని ఇరాన్‌ను నిరంతరం లక్ష్యంగా చేసుకోవడానికి నైతిక ప్రాతిపదిక ఏమిటని ఆమె ప్రశ్నించారు.

ఇది ఇజ్రాయెల్ ద్వంద్వ ప్రమాణం అని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి చర్య ప్రాంతీయ శాంతికి ప్రమాదం కలిగించడమే కాకుండా, అంతర్జాతీయ విశ్వాసం, సమతుల్యతను కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని సోనియా గాంధీ అన్నారు. భారత్ మౌనం ప్రమాదకరం ట్రంప్ యూటర్న్ నిరాశపరిచింద న్నారు. ఇరాన్ ఏళ్లుగా భారతదేశానికి విశ్వస నీయమైన, చారిత్రక మిత్రదేశమని, అటువంటి సమయంలో భారత దేశ మౌనం ఆందోళన, బాధ రెండింటికీ కారణమని సోనియా గాంధీ తన వ్యాసంలో స్పష్టంగా రాశారు. గాజాలో జరిగిన విధ్వంసం పైనా, ఇప్పుడు ఇరాన్‌లో జరుగుతున్న దాని పైనా భారతదేశం బాధ్యతాయుతమైన, స్పష్టమైన, ధైర్యమైన గొంతుతో మాట్లాడాలని ఆమె అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై కూడా ఆమె తీవ్రమైన వ్యాఖ్య చేశారు.

ట్రంప్ స్వయంగా అమెరికా అంతులేని యుద్ధాలు, సైనికపారిశ్రామిక లాబీని విమర్శించే వారని, కానీ ఇప్పుడు ఆయనా అదే మార్గంలో వెళ్తున్నారని రాశారు. ఇరాక్‌పై దాడి తప్పుడు ఆరోపణల ఆధారంగా జరిగిందని, అక్కడ సామూహిక విధ్వంసక ఆయుధాలు ఉన్నాయని చెప్పారని, అవి ఎన్నడూ కనుగొన బడలేదని ట్రంప్ స్వయంగా చాలాసార్లు చెప్పిన విషయాన్ని కూడా ఆమె గుర్తుచేశారు. ఇటువంటి హింసాత్మక చర్యలు ప్రపంచ శాంతి స్థాపన ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని కాంగ్రెస్ నాయకురాలు ఉద్ఘాటించారు.

# తీర్పుల సమయంలో స్వతంత్రంగా ఆలోచించాలి

## న్యాయమూర్తులకు సుప్రీం చీఫ్‌జస్టిస్ సూచనలు

**న్యూఢిల్లీ,జూన్ 26:** పౌరులహక్కులు, రాజ్యాంగ విలువలకు న్యాయమూర్తులు సంరక్షకులని సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పేర్కొన్నారు. తీర్పు వెలువరించేటపుడు స్వతంత్రంగా ఆలోచించాలని న్యాయమూర్తులకు సూచించారు. తీర్పుపై ప్రజలు ఏమనుకుంటారనే విషయం పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు చేసే వ్యాఖ్యలు కోర్టు తీర్పులపై ప్రభావం చూపకూడదన్నారు. ఈమేరకు తన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతిలో నిన్న జరిగిన సన్మాన సభలో సిజెఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత దేశంలో రాజ్యాంగమే అత్యున్నతమని, ప్రజాస్వామ్యంలోని మూడు ప్రధాన అంగాలైన కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేస్తాయని జస్టిస్ బి.ఆర్. గవాయ్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని మార్చలేదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఆయన గుర్తుచేశారు. చాలామందిపార్లమెంటే అత్యున్నతమైనదని భావిస్తారని, కానీ తన అభిప్రాయం ప్రకారం భారత రాజ్యాంగమే సర్వోన్నతమని జస్టిస్ గవాయ్ చెప్పారు. ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయవ్యవస్థలలో ఏది గొప్పదనే చర్చ ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, ఈ మూడు వ్యవస్థలూ రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలోనే పనిచేస్తాయని ఆయన వివరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చినంత మాత్రాన ఒక న్యాయమూర్తి స్వతంత్రుడైపోరని సిజెఐ అభిప్రాయపడ్డారు. "పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలకు తాము సంరక్షకులమనే విషయాన్ని న్యాయమూర్తులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మాకు కేవలం అధికారమే కాదు, బాధ్యత కూడా ఉంది," అని ఆయన నొక్కి చెప్పారు. తాను ఎప్పుడూ తన తీర్పులు, పని ద్వారానే మాట్లాడతానని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులకు కట్టుబడిఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. "బుల్డోజర్ చర్యలకు" వ్యతిరేకంగా తాను ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, నివాసం పొందే హక్కు అత్యున్నతమైనదని పేర్కొన్నారు. తాను ఆర్కిటెక్ట్ కావాలనుకున్నప్ప టికీ, తన తండ్రి కోరిక మేరకు న్యాయవాది వృత్తిని ఎంచుకున్నానని జస్టిస్ గవాయ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# 15 యేళ్ల కాపురం తర్వాత ప్రియుడితో వివాహంచేసిన భర్త!

**కాన్పూర్,జూన్ 26:** పదిహేనేళ్ల కాపురంచేసి యుక్తవయసు పిల్లలు ఉన్నతర్వాత భార్యకు ఉన్న అక్రమసంబంధం తెలుసుకున్న భర్త ప్రియుడితో వివాహం జరిపించిన సంఘటన కాన్పూర్ సమీపగ్రామంలో జరిగింది. భగ్గనివాడ గ్రామ పెద్ద జై చంద్ తెలిపిన ప్రకారం, యోగేష్ తివారీ (40) అనే దినసరి కూలీకి, ఔరంగాపూర్ సంభికి చెందిన కృపా శంకర్ మిశ్రా కుమార్తె సోని (30)తో 2010లో వివాహమైంది. వీరికి 12 ఏళ్ల కుమారుడు కూడా ఉన్నాడు. అయితే, కన్నౌజ్‌కు చెందిన వికాస్ ద్వివేది (35) అనే వ్యక్తితో సోనికి కొంతకాలంగా వివాహేతర సంబంధంకొనసాగుతోంది. ఈవిషయంపై దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఇటీవల సోని తన పుట్టింటికి వెళ్లి, సోమవారం తిరిగి భర్త ఇంటికి వచ్చింది. అదే రోజు వికాస్ కూడా వారి గ్రామానికి రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగామారింది. వికాస్‌ను గమనించిన యోగేష్, వెంటనే 112 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు. మొదట వికాస్ అక్కడి నుంచి పారిపోయినప్పటికీ, యోగేష్ తన భార్య ఇష్టాన్ని గుర్తించి, వికాస్‌ను తిరిగి రమ్మని కోరాడు. అనంతరం, గ్రామ పెద్దల సమక్షంలో ఒక పంచాయితీ నిర్వహించారు. ఈ పంచాయితీలో, సోని తన కొత్త వివాహానికి లిఖిత పూర్వకంగాఅంగీకారం తెలుపుతూ, యోగేష్‌తో ఉన్న 15 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలికింది. దీంతో, యోగేష్ స్వయంగా తిస్తి పోలీస్ పోస్ట్ సమీపంలోని ఒక ఆలయంలో సోని, వికాస్‌ల వివాహాన్ని పోలీసు అధికారులు మరియు గ్రామస్థుల సమక్షంలో జరిపించాడు.

# తుల్‌బుల్ నేవిగేషన్‌ప్రాజెక్టుతో మరిన్ని సింధుజలాలు!



**న్యూఢిల్లీ,జూన్ 26:** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో, పాకిస్థాన్‌తో సంబంధాలు క్షీణిస్తున్న తరుణంలో సింధూ జలాల ఒప్పందంపై భారత్ పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి, పశ్చిమంగా ప్రవహించే నదుల నీటిని మరింత సమర్థంగా వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల పాకిస్థాన్‌కు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, తుల్‌బుల్ ప్రాజెక్టు పునరుద్ధరణ చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ తయారీ పనులు జరుగుతున్నాయని, ఏడాదిలోగా ఇది పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జీలం నదిపై (ఉలర్‌సరస్సు వద్ద) నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే నీటి రవాణాకు, నిల్వకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. పశ్చిమ దిశగా ప్రవహించే సింధు, జీలం, చీనాబ్ నదుల జలాల్లో భారత్‌కు ఉన్న వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి అనేక ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. వీటిలో భాగంగా, ఈ నదుల్లో ఒకదాని నుంచి కొంత నీటిని పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు మళ్లించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. భారత్, పాకిస్థాన్ మధ్య 1960లో కుదిరిన సింధూ జలాల ఒప్పందం ప్రకారం, పశ్చిమంగా ప్రవహించే సింధు, దాని ఉపనదులైన చీనాబ్, జీలం నదులపై భారత్‌కు కొన్ని పరిమిత హక్కులు మాత్రమే ఉన్నాయి.

ఈ నదీ వ్యవస్థలోని మొత్తం నీటిలో దాదాపు 20 శాతం భారత్, 80 శాతం పాకిస్థాన్ వినియోగించుకునేలా ఒప్పందం జరిగింది. అయితే, ఈ నదులపై భారత్‌కు కేటాయించిన నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే సామర్థ్యం తక్కువగా ఉండటం ఒక సవాలుగా మారిందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో అధికంగా వచ్చే నీటిని నిల్వ చేసుకోలేకపోవడం వల్ల ఆ నీరు దిగువన ఉన్న పాకిస్థాన్‌కు తరలిపోతోందని వారు పేర్కొన్నారు. గతంలో, ఈ ఒప్పందం అమలు వల్ల వరదల సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ప్రస్తుతం రిజర్వాయర్ల నిర్వహణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపుపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆ అధికారి వివరించారు. పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, కిషన్‌గంగ జల విద్యుత్ ప్రాజెక్టును భారత్ విజయవంతంగా పూర్తి చేసింది. అదేవిధంగా, రాట్లే జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

# లక్షలాది శరణార్థి దరఖాస్తుల తిరస్కరణకు అమెరికా సిద్ధం



**వాషింగ్టన్, జూన్ 26:** వలసదారులపై మరింత కఠిన చర్యలకు ట్రంప్ కార్యవర్గం సిద్ధమవుతోంది. దీనిలో భాగంగా లక్షలాది శరణార్థి దరఖాస్తులను తిరస్కరించి వారిని వేగంగా దేశం బయటకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరి కాకు వచ్చి రక్షణ పొందే వలసదారులను అడ్డుకొనేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సిఎన్ఎస్ కథనంలో వెల్లడించింది. ఇప్పటికే వలసదారులను పెద్ద సంఖ్యలో అరెస్టు చేయాలన్న లక్ష్యాలను చేరుకోలేక అమెరికా ఫెడరల్ అధికారులు ఒత్తిడితో ఉన్నారు. దీంతో మరింత మందిని డిపోర్టేషన్ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించి ఆశ్రయం కోసం దరఖాస్తుల చేసుకొన్న వారిని ఈ కొత్త నిబంధనల్లో లక్ష్యంగా చేసుకొనే అవకాశాలున్నాయి. వారి కేసులను త్వరగా మూసివేసి.. బహిష్కరణ పరిధిలోకి తీసుకురావాలన్నది ప్రణాళికంగా సిఎస్ఎస్ పేర్కొంది. దీంతో లక్షల మంది శరణార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత పదేళ్లలో అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రెంట్ సర్వీసెస్, యుఎస్‌సిఐఎస్‌ను ఆశ్రయం కోరిన వారిలో కనీసం 25శాతం అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారు. ఈ విషయాన్ని 2023 ఫెడరల్ రిపోర్టు వెల్లడించింది. స్వదేశాల్లో అణచివేత, హింసకు గురైనవారు అమెరికా చట్టప్రకారం ఆశ్రయం కోరవచ్చు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా దక్షిణ సరిహద్దుల నుంచి వచ్చి ఆశ్రయం కోరేవారిని పూర్తిగా అడ్డుకున్నారు. ప్రస్తుతం అమెరికా ఏజెన్సీల వద్ద 14.5 లక్షల మంది శరణార్థుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# జిల్లా పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులకు శ్రీకారం





**ఏలూరు ప్రభాత వార్త :** ఏలూరులోని జిల్లాపరిషత్ ఆవరణలో జెడ్పి నిధులు రూ. 55 లక్షలతో డ్రైయిన్, తారురోడ్డు నిర్మాణాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శంఖుస్థాపన చేశారు. తొలుత జిల్లా పరిషత్ ఆవరణలోగల జాతీయ నాయకుల విగ్రహాలకు రూ. 5 లక్షలతో ఏర్పాటుచేసిన లాడర్స్ ను ఆయన ప్రారంభించారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. ఎన్.టి.ఆర్. విగ్రహానికి ఏర్పాటు చేసిన లాడర్ ను కూడా ప్రారంభించి ఎన్.టి.ఆర్. విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, జ్యోతిరావ్ పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్, మధర్ థెరీస్సా, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు జాతీయ నాయకుల విగ్రహాల వద్దకు వెళ్లి సత్కరించుకునేందుకు రెయిలింగ్ తో కూడిన మెట్లను ఏర్పాటుచేయడం అభినందనీయమని మంత్రి పార్థసారధి అన్నారు. కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ఆప్కాబ్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, జెడ్పి సిఇఓ ఎం. శ్రీహరి, ఎస్సీఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, పలువురు జెడ్పిటిసిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు..ఆరోగ్యం ముద్దు..

## గంజాయి, మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ భారీ ర్యాలీ..






**ఏలూరు ప్రభాత వార్త** నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్, ఎక్సైజ్ రెవెన్యూ, తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గంజాయి, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణపై పలు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా ఫైర్ స్టేషన్ సెంటర్లో మానవహారాన్ని నిర్వహించారు. అనంతరం సుమారు 2 వేల మందితో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి ఫైర్ స్టేషన్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనరు బి. శ్రీలత, రెడ్ క్రాస్, ఎన్.సిసి క్యాడెట్లు, వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు,మహిళలు, పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత జిల్లాగా ఏలూరును నిలుపుతామని, అందరిచేత ప్రతిజ్ఞ నిర్వహించారు. అదే విధంగా రంగునీటిలో అరచేతిని పెట్టి ప్లెక్సీ బ్యానర్ పై అందరూ ముద్ర వేశారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో నషాముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 26వ తేదీ వరకు నెలరోజుల పాటు గంజాయి, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకున్నామన్నారు. జూన్ 1వ తేదీన వాక్ థాన్ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామన్నారు. రెండురోజుల పాటు వివిధ శాఖల మధ్య డిపార్ట్ మెంటల్ క్రికెట్ పోటీలు నిర్వహించామన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించుకున్నామన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా ఉంచేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఒరిస్సా నుంచి వరంగల్ కు తరలిస్తున్న 395 కేజీల గంజాయిని జంగారెడ్డిగూడెం వద్ద ఈగిల్ టీమ్ సహకారంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 12 గంజాయి హాట్స్ ప్పాట్లను గుర్తించి ఆ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు, విజుబుల్ పోలీసింగ్ ఏర్పాటు చేయడమైనదన్నారు. మత్తు పదార్థాల నుండి విముక్తి పొందేందుకు జిల్లాలో రెండు డి ఆడక్షన్ సెంటర్లను కూడా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. గంజాయి, డ్రగ్స్ తదితరరాలు విక్రయాలు, రవాణా, సేవించుట సమాచారం తెలిస్తే 1972 మరియు 14446 టోల్ ఫ్రీ నెంబర్లకు తెలియజేయాలన్నారు. నాటుసారా నియంత్రణలో భాగంగా ఆవృత్తిలో ఉన్న 141 గ్రామాలను గుర్తించి గ్రామ సభలు నిర్వహించి వారిలో అవగాహన చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు. నాటుసారా వృత్తి విడిచిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధికోసం నవోదయం కింద రూ. 31.40 లక్షల రుణాలను అందించడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించే సమయంలో డ్రగ్స్ కు బానిసలు కాకుండా వారి యొక్క బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుల కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి యొక్క ఆదేశాలపై జిల్లా పోలీసు, కలెక్టర్ అనేక రకములైనటువంటి చర్యలను తీసుకుంటున్నామన్నారు. దీనిపై డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అండ్ సూర్యచంద్రరావు ,ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు,ఆర్ఐఓ యోహాన్, విభిన్న ప్రతిభావంతులశాఖ ఎడి బి. రామ్ కుమార్, డిటిసి డిఎస్పి ప్రసాద్, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏఆర్ డిఎస్పి చంద్రశేఖర్, ఆర్ఐ పవన్ కుమార్ ,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ , ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఏలూరు త్రి టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు , పోలీసు అధికారులు మరియు ఎక్సైజ్ అధికారులు, పోలీస్ అధికారులు అన్ని స్కూల్ లు కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ..

### - గంజాయి రహిత సమాజం కోసం అందరు కృషి చేయాలని పిలుపు..



**భీమవరం జూన్ 26 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జూన్ 26 న గురువారం నాడు భీమవరం పట్టణంలోని స్థానిక అంబేత్కర్ విగ్రహం నుండి అల్లూరి సీతారామరాజు స్మృతివనం వరకు భారీ అవగాహన ర్యాలీ జరిగింది. ర్యాలీలో జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, డ్రగ్స్ వ్యతిరేక ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ డ్రగ్స్ రహిత సమాజం కోసం తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా, సమాజంలో నేరాలు పెరగడానికి కూడా కారణమవుతున్నాయని, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కళాశాలలు, పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలపై నిత్యం పోలీసు అధికారులు మరియు సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సైతం యువత డ్రగ్స్ ఉచ్చులో పడకుండా వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గంజాయి రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు , భీమవరం డీఎస్పీ ఆర్. జయ సూర్య , జిల్లా ఆర్మ్డ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , ఆర్మ్డ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అశోక్ ని చూడగానే ప్రతి కళ్ళనిండా కన్నీళ్లే...

## మంచిని వదిలి వెళ్ళిన సేవా స్ఫూర్తి

## నరసాపురంలో ఎస్సై అశోక్ అంత్యక్రియలు.







**నరసాపురం...ప్రభాతవార్త :** ఓ మంచి ఆఫీసర్ ను చూసి కాలం కుళ్ళుకుంది. విధి నిర్వహణ కోసం వెళుతున్న వ్యక్తిని కబళించింది. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆలమూరు ఎస్ఐ ముద్దాల అశోక్ మృతదేహాన్ని గురువారం స్థానికంగా ఉన్న ఆయన ఇంటికి తీసుకువచ్చారు. ముద్ర గళ్ళ వారి వీధి అశోక్ స్నేహితులు బంధువులతో నిండిపోయింది. ఆయన మంచితనాన్ని సేవా స్ఫూర్తిని తలవని వారు లేరు. డాబు దర్పం లేకుండా అందరికీ సాయపడే వ్యక్తిగా అశోక్ స్థానికంగా పేరు తెచ్చుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు స్నేహితులు కంటతడి పెట్టారు. మృతదేహాన్ని చూడగానే కన్నీరు పెట్టని కళ్ళే లేవు. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పోలీసు ఉన్నతాధికారులు ఎస్ పి డి ఎస్ పి సి ఐ అనేక ప్రాంతాల నుండి ఎస్ఐలు ఏ ఎస్ ఐ లు వచ్చి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఈ సందర్భంగా అశోక్ కృషిని స్వయంకృషితో ఆయన పైకి వచ్చిన విధానాన్ని పలువురితో పంచుకున్నారు. పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంతో హాయిగా ఆనందంగా నడుస్తున్న సంసారాన్ని మృత్యువు రోడ్డు ప్రమాద రూపం గా వచ్చి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసిందన్నారు. ఆయన మరణం ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించి వేసింది అన్నారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పొత్తూరి రామరాజు స్థానిక నాయకులు పట్టణ పోలీస్ అధికారులు అశోక్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు

## నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు ఉద్యోగులు సస్పెన్షన్

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**నరసాపురం జూన్ 26 ప్రభాతవార్త :** ఏప్రిల్ 16వ తేదీన మొగల్తూరు ప్రాంతంలో ఉపాధి కూలీల మీదకు వ్యాన్ దూసుకు వెళ్ళిన ప్రమాదంలో జి.గంగాభవాని(50), కె.పావని (47) ప్రమాద ప్రాంతంలో మృతి చెందడం జరిగింది. మృతదేహాలను నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది. పోస్టుమార్టం సమయంలో పోస్టుమార్టం చేయడానికి రూ.3 వేలు సొమ్ము తీసుకున్నారని మృతుల బంధువులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. విచారణలో అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో పోస్టుమార్టం అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరావు (ఔట్సోర్సింగ్) ఉద్యోగిని ఉద్యోగం నుండి తొలగిస్తూ జనరల్ డ్యూటీ అటెండర్ గా పనిచేస్తున్న కె.ఉదయ బాబును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉత్తర్వులు జారీ చేశారు.

## గరగపర్రు లో వృద్ధులకు వికలాంగులకు ఇంటికి రేషన్

### జె. సి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం జూన్ 26 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు 60 సంవత్సరములు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచంపై ఉన్న వారికి జూన్ 26వ తేదీ నుండి ఇంటికి రేషన్ సరుకులు అందజేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా గురువారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామం షాపు నెంబర్ 43 సంబంధించిన నిత్యవసర సరుకులను కార్డుదారుల ఇంటికి వెళ్లి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు వికలాంగులు మంచం పై పడి ఉన్న వారికి చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు ఇంటికి తీసుకుని వెళ్లి అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి నెల ఆఖరి ఐదు రోజుల్లో ఖచ్చితమైన తూకంతో సరుకులను ఇంటికి తీసుకుని వెళ్లి అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి రేషన్ షాపు డీలర్ లను ఆదేశించారు. ఈ సందర్భంలో పాలకోడేరు తహసిల్దార్ ఎన్.భారత రాజ్యలక్ష్మి, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, సిఎస్ డిటి శేషయ్య, ఆర్ ఐ, తదితరులు ఉన్నారు.

## ధర్తీ ఆబా జనభాగిదారి అభియాన్,

## పీఎం-జన్మన్ పై అవగాహన కార్యక్రమం,



**జీలుగుమిల్లి, జూన్-26, ప్రభాతవార్త:** మండలంలోని జీలుగుమిల్లి భగత్ సింగ్ కాలనీలో ధర్తీ ఆబా జనభాగిదారి అభియాన్, పీఎం-జన్మన్ ప్రచార కార్యక్రమం చివరి గ్రామ సభ విజయవంతంగా నిర్వహించినట్లు ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిఖిల్ చరణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆధార్ సేవలు, ఆరోగ్య పథకాలు, పెన్షన్లు, కిసాన్ పథకాలు, బీమా పథకాలు, పోషకాహార కిట్లుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ్ కుమార్ నాయక్, నరేగా ఏపీవో జాన్ వెస్లీ, పి ఆర్ ఏ ఈ యు రామానుజమ్, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్తిలి విద్యుత్సరఫరా నిలుపుదల.

**అత్తిలి - జూన్ 26 (ప్రభాత వార్త)** శుక్రవారంఉదయం 8.00 గంటలు నుండి మధ్యాహ్నం మధ్యాహ్నం 1:00 గంట వరకు అత్తిలి గ్రామంలో గ్రామంలో 33 కెవి/11 కె వి సబ్ స్టేషన్ వార్షిక నిమిత్తం అత్తిలి గ్రామం లోవిద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు లైన్మెన్ శ్రీనివాసు తె లిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి- ఎస్ఐ శుభ శేఖర్



**ఆగిరిపల్లి జూన్ 25 ప్రభాతవార్త :** వివిధ కేసులలో సత్వర పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గం అని ఎస్ ఐ కేశవ శేఖర్ అన్నారు. ఆగిరిపల్లి స్టేషన్ల పరిధిలోని కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, భూతగాదాలు, మోటార్ బైక్ యాక్సిడెంట్, చిట్ ఫండ్ వంటికేసులు మరియు ఇతర కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యేలా సూచించారు. వివిధ సందర్భాలలో పరస్పరం కేసులు పెట్టుకున్న ఇరు వర్గాల వారు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి ధనం మరియు సమయాన్ని వృథా అవ్వకుండా పరస్పర అంగీకారంతో రాజీ చేసుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ ద్వారా కల్పించ బడి ఉందని, కావున కక్షి దారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఎస్ఐ తెలియ చేసినారు.

## ఐదవ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె



**నరసాపురం జూన్ 26 ప్రభాతవార్త** మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు నాలుగు రోజుల నుంచి సమ్మె చేస్తున్న సందర్భంగా ఈ సమ్మెకు సిఐటియు సంఘంగా సంపూర్ణమైన మద్దతు తెలియజేసింది , ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఇంజనీరింగ్ సెక్షన్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు ,టెక్నికల్ కార్మికులకు 29,200 నాన్ టెక్నికల్ కార్మికులకు 24,500 రూపాయల జీతాలను ఇవ్వాలన్నారు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ గా 10 లక్షల రూపాయలను వయోపరిమితి 62 సంవత్సరాల కు పెంచాలన్నారు, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మున్సిపల్ కార్మికులకు వర్తింప చేయాలన్నారు ,వీరి యొక్క న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామన్నారు ,ఈ కార్యక్రమంలో సిఐటియ నాయకులు కోడి లక్ష్మణ్ మున్సిపల్ కార్మికులు సిహెచ్ వాసు ఎం సత్యనారాయణ పి వెంకటరత్నం వి పనేందర్ ఏ మధు సుజాత డి వరలక్ష్మి అమీనా తదితరులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలు మానండి. ఎస్సై శుభశేఖర్.



**ఆగిరిపల్లి జూన్ 26 ప్రభాతవార్త :** మత్తు పదార్థాలు మాని ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి అని స్థానిక ఎస్సై కే శు భశేకర్ అన్నారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లు అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసాయి వారి జీవితాలను నిర్వీర్యంగా మార్చుకుంటున్నారని, యువత భావిభారత పౌరులుగా తయారవ్వాలని ఆయన హితువు పలికారు. ఆరోగ్యవేమ మహాభాగ్యం అని ఆరోగ్యం పరిరక్షించుకోవడం తమ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# భవితను చీకటి చేస్తాయి మాదకద్రవ్యాలు

## హెచ్చరించిన న్యాయమూర్తి గంగరాజు

నరసాపురం ప్రభాతవార్త :అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణా దినోత్సవం స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల లో ఎన్.ఎస్.ఎస్., ఐ. క్యూ. ఏ. సి. మరియు నరసాపురం మండల న్యాయ సేవాదికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణా దినోత్సవం దినోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి జి . గంగరాజు మాట్లాడుతూ, 'మాదక ద్రవ్యాల వాడకం అనేది మన భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా సమాజంలో అపఖ్యాతి పాలవడం, తల్లిదండ్రుల పేరు చెడగొట్టడం వంటివి జరుగుతాయని, కాబట్టి యువత ప్రధానంగా చదువు మీద దృష్టి సారించాలని, మంచి భవిష్యత్తు నిర్మాణానికి కావలసిన స్కిల్స్ నేర్చుకుని జీవితంలో స్థిరపడితే దానివలన వచ్చిన గౌరవం వలన మనకే కాక మీ తల్లిదండ్రులకు కూడా సమాజంలో కీర్తిని తెచ్చిన వారని, కాబట్టి యువత ప్రధానంగా చెడు సాహసాలు మానుకోవడం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి, ప్రేరేపించే వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించాలని, స్త్రీలను, గౌరవించాలని, అప్పుడే మన సమాజం బాగా ఉంటుందని ' అన్నారు. నరసాపురం పట్టణ సర్కిల్ ఇనస్పెక్టర్ బి.యాదగిరి మాట్లాడుతూ, 'మాదక ద్రవ్యాల వాడకం , అమ్మాయిలను, స్త్రీలను ఏడిపించడం చట్ట రీత్యా నేరమని, మత్తు పదార్థాల మత్తులో





మీరేమి చేస్తారో తెలియదని, సైకో లా వ్యవహరిస్తారని, మాదక ద్రవ్యాల వాడుతూ దొరికితే చాలా కఠిన చర్యలు తీసుకుంటామని కాబట్టి, యువత అప్రమత్తంగా ఉండి, డ్రగ్స్ వాడుతున్న వారు గనక మీకు తెలిసినట్లయితే వారి గురించిన సమాచారాన్ని మాకు అందచేసినట్లయితే వారిని డి అడిక్షన్ కేంద్రానికి పంపి వారని మామూలు మనుష్యులుగా మారేట్టు చేస్తామని' అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనక రావు, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, డా. కె ఎస్ వి రంగారావు, డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగొండి బాలాజీ , లీగల్ సర్వీసెస్ సభ్యులు చల్లా దానయ్య నాయుడు, ఫణికర్, ఎనుముల సతీష్ కుమార్, నక్కా ఆనంద్ బాబు, డి. ఆడిక్షన్ సెంటర్ డైరెక్టర్ డా. దీపక్ , జేసుప్రసాద్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ శ్రీమతి చింతా సోమేశ్వరి, సాధె యాకోబు, కోర్టు సిబ్బంది, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, ఎన్.ఎస్.ఎస్. కేడేట్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచిలి లో వృద్ధులకు ఇంటివద్దే రేషన్ పంపిణీ.



అత్తిలి – జూన్ 26 ( ప్రభాత వార్త ):ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు వికలాంగులకు రేషన్ డోర్ డెలివరీ చేయమని ఆదేశించడంతో మంచిలి గ్రామంలోని 34 నెంబర్ రేషన్ షాప్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రేషన్ పంపిణీ చేసినట్టు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు శిరగాని నాగేశ్వరరావు (నాగు) తెలిపారు. ఈ సౌకర్యాన్ని అర్హులైన వారంతా ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఇలాంటి అవకాశాన్ని కలగజేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మంచిలి గ్రామం కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనాభా నిర్వహణ విధానం పై అభిప్రాయ సేకరణ.




అత్తిలి – జూన్ 26 ( ప్రభాత వార్త ): జనాభానిర్వహణ విధానం పై అభిప్రాయం సేకరణ జరుపుతున్నట్లు అత్తిలి తహసీల్దార్ దసిక వంశీ తెలిపారు. అత్తిలి లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వారి అభిప్రాయాలను స్కానింగ్ చేయటం ద్వారా తెలియజేయాలని కోరారు.జనాభా నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమన్నారు. రాష్ట్రం లో యువ జనాభా పెరుగుదలకు ప్రభుత్వం నుంచి ఏ విధమైన మద్దతు కావాలో ప్రజల నుంచి సూచనలు కోరుతూ 9 రకాల ప్రశ్నావళి పై క్యు ఆర్ కోడ్ లో స్కాన్ చెయ్యటం ద్వారా ఇవ్వవచ్చన్నారు..తహసీల్దార్ వెంట రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ.



అత్తిలి – జూన్ 26 ( ప్రభాత వార్త ): గణపవరం నెంబర్ 1 పాఠశాలలో పూర్ణిమ మెమోరియల్ ట్రస్ట్ తరపున ఉచిత నోట్ పుస్తకాలను టి. ఆదినారాయణ మూర్తి అందచేశారు. మండల విద్యాధికారి గొర్రెల బాలయ్య,జనసేన నాయకుడు శ్రీను, పవన్,, ఎం. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ వల్ల జీవాలకు మేలు జరుగుతుంది

## - పశువైద్యాధికారి శివ నాగేంద్ర

చాట్రాయి, జూన్ 26, ప్రభాతవార్త : మేకలు గొర్రెలలో నట్టల నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా క్యాంపులు నిర్వహించి మందులు పంపిణీ చేస్తోందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి శివ నాగేంద్ర అన్నారు. నట్టల నివారణ కార్యక్రమాన్ని గురువారం చాట్రాయిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్ లో నట్టల నివారణకు మందులు వాడాల్సిన అవసరం ఉంటుందని చెప్పారు. నట్టల నివారించడం వల్ల జీవాలలో మరణాల సంఖ్య తగ్గుతుందని అంతేకాకుండా పుట్టే పిల్లలు బరువుతో ఆరోగ్యంగా పుడతాయని చెప్పారు. జీవాలలో మాసం పాలు ఉత్పత్తి పెరగడంతో పాటు నాణ్యమైన మాంసం వస్తుందని చెప్పారు. నట్టలు నివారిస్తే జీవాలు ఆరోగ్యంగా బలంగా చురుకుగా ఉండి వ్యాధిని తట్టుకునే శక్తి పెరుగుతుందని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. 27న చాట్రాయి గొల్లగూడెం, 28న జనార్ధన వరం, 30న బూరుగుగూడెం, జులై 1న పోతనపల్లి,2న చిన్నంపేట, 3న కోటపాడు,4న చీపురుగూడెం,5న పోలవరం, 7న



చనుబండ,8న పర్వతాపురం, 9న కృష్ణారావు పాలెం గ్రామాలలో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్టోర్ అసిస్టెంట్ లు డి ప్రవీణ కుమారి, అచ్యుతరావు, వెటర్నరీ అసిస్టెంట్ టి.కుమార్ స్వామి, పశు సంవర్ధక సహాయకులు మౌనిక, ప్రసన్న సాయికుమార్, అప్పారావు, రాజు, హరిబాబు, వంశీకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగు హక్కు పత్రాలపై అవగాహన సదస్సు నిర్వహణ

మొగల్తూరు జూన్ 26 (ప్రభాతవార్త) మండల రెవెన్యూ కార్యాలయం నందు గురువారం ఉదయం పంట సాగు హక్కు పత్రాలపై అవగాహన సదస్సు మండల తహసిల్దార్ కే రాజ్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు అక్కుపత్రం అనగా కౌలు కార్డులకు సంబంధించిందని, ప్రతి కౌలు రైతు భూమి సాగు చేసేటటువంటి రైతులు తప్పనిసరిగా కవులు కార్డు పొందాలని, ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి సంక్షేమ పథకాలు అన్నీ వర్తిస్తాయని ఆయన తెలియజేశారు, అనంతరం తాసిల్దార్ చేతుల మీదుగా కౌలు కార్డులు రైతులకు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రహీం, కార్యాలయ



సిబ్బంది రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

నరసాపురంలో గత నాలుగు రోజులు ఆందోళన చేస్తున్న మునిసిపల్ సిబ్బంది గురువారం టిడిపి నాయకులు పి రామరాజుకు వినతిపత్రం ఇచ్చారు
ప్రభాతవార్త నరసాపురం



# క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తిస్తే పూర్తిస్థాయిలో చికిత్స

## - భీమవరం ఆర్టీసి డిపోలో ఉచిత క్యాన్సర్ కన్సల్టేషన్ క్యాంప్

భీమవరం జూన్ 26 ప్రభాతవార్త : క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే బాధితులకు పూర్తిస్థాయిలో చికిత్స అందించవచ్చునని ప్రముఖ వైద్యులు డా అల్లూరి వంశీకృష్ణ, డా. సోమరాజు అన్నారు. భీమవరం ఆర్టీసి డిపో గ్యారేజ్ లో గురువారం ఆర్టీసీ సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉచిత క్యాన్సర్ కన్సల్టేషన్ క్యాంప్ ను నిర్వహించారు. వారు మాట్లాడుతూ జీవితంలో మనిషికి ఆరోగ్యపరమైన సమస్యలు అనేకమైనవి ఉన్నప్పటికీ క్యాన్సర్ లాంటి పెద్ద పెద్ద వ్యాధులు వస్తే మాత్రం సగం భయంతో జీవితాన్ని భయానకంగా గడుపుతారని, అన్ని సమస్యలకు మందులు ఉన్నప్పటికీ పెద్దపెద్ద రోగాలకు ముందుగా మనం భయపడే తీరు మన రోగాన్ని పెంచుతుందన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ పి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారించుకునేందుకు ప్రత్యేక పరికరాలతో ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని,



ఉచిత మెడికల్ క్యాంప్ ను అందరూ షడ్ వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం 170 మందికి పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ వై సురేష్, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండ

చాట్రాయి, జూన్ 26, ప్రభాతవార్త : పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలం ఆరుగొలను పేట గ్రామానికి చెందిన ఇజ్జి గాని రమేష్ భార్య జ్యోతి అనారోగ్యానికి గురికాగా మెరుగైన వైద్యం కోసం మంత్రి పార్థసారధిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇజ్జి గాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కలవగా మంత్రి సానుకూలంగా స్పందించారు. తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని 70 వేల రూపాయలు విలువైన ఎల్ వో సి ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇటువంటి అనారోగ్యం కలిగిన ప్రభుత్వం తక్షణమే స్పందించిందని పేదలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రిలో పేదలకు చికిత్స కోసం ఎంత



ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందని దీనిలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.

# "ఘనంగా వాక్ థాన్-యాంటీ డ్రగ్ డే "

పెనుమంట్ర, (పోడూరు), జూన్-26, ప్రభాతవార్త: అంతర్జాతీయ మాదకద్రవ్య వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ వాడకం మరియు పొగాకు వినియోగం దుష్ప్రభావాలపై జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో పాలకొల్లులో వాకాథాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ ఏ యస్ యన్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) రసాయన శాస్త్ర విభాగం, ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ 1, 2, పాలకొల్లు పోలీస్ విభాగం వారి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అమ్మకం, రవాణా, చట్టపరమైన శిక్షలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజరాజేశ్వరి, రసాయన శాస్త్ర విభాగ అధిపతి డా. యామిని, ఈగల్ క్లబ్ కో-ఆర్డినేటర్ ఏ వంశీ, వైస్ ప్రిన్సిపాల్ టి. కృష్ణ, ఐ క్యూ ఏ




సి కోఆర్డినేటర్ కె భద్రాచలం, డిసిప్లిన్ కమిటీ కన్వీనర్ డా. బూసి వెంకట స్వామి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డా. వి. విజయలక్ష్మి,జి డి శ్రీనివాసరావు, రామలక్ష్మి, రమేష్ కుమార్, శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 30న కైకలూరులో జాబ్ మేళా

కైకలూరు జూన్ 26 (ప్రభాతవార్త):ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, అధ్వర్యంలో కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 30వ తేదీ అనగా సోమవారం నాడు జాబ్ మేళను నిర్వహిస్తున్నట్లు సీడాప్ నిర్వాహకులు తెలియజేశారు.ఈ జాబ్ ఫెయిర్ నందు సుమారు 10 కంపెనీ ల ప్రతినిధులు పాల్గొంటరని అలాగే సుమారు 705 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందని, ఈ జాబ్ మేళా కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, (డి/బి/ఎమ్) ఫార్మసీ, యమ్.బి.ఎ, పి.జి, బి.టెక్ వంటి విద్యార్హతలు ఉండి 18-35 సం%××% వయసు గల వారు అర్హులని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగ పరచుకోవాలిసిందిగా కోరుతున్నాము.ఇతర వివరాలకు 6281119575,9676140314, 9652503799 ను (9988853335 – టోల్ ఫ్రీ) ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా మరియు సర్టిఫికెట్స్ జీరాక్స్ లతో హాజరు కావాలని తెలియజేసారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు లోను కాకూడదు

## జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: విద్యార్థులు మాదకద్రవ్యాల వాడకానికి లోను కాకుండా జాగ్రత్త వహించాలని జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర సూచించారు. జంగారెడ్డిగూడెం మండలం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ప్రిన్సిపాల్ ఎన్ ప్రసాద్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎస్పి రవిచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థానాలకు ఎదగాలంటే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి ఎస్ ఆర్ మూర్తి, వైస్



ప్రెసిడెంట్ మోడేపల్లి నాగులు, న్యాయవాదులు అచ్యుత శ్రీనివాసరావు, జువ్వల బాపూజీ, లతా కుమారి, బల్లే సాయి కుమారి, ఓగిరాల సర్వేశ్వరరావు,మణికుమార్ జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్, ఎస్సై జబీర్, ఎక్సైజ్ ఎస్సై వెంకట లక్ష్మీ, కాలేజీ ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు.. మత్తు వ్యసనాలు



వేలేరుపాడు, జూన్ 26,ప్రభాత వార్త : ఈ తరం యువత తెలిసో తెలియకో మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు.ఎవరు కావాలని మత్తు పదార్థాలను అలవాటు చేసుకోకపోయినా ఫ్రెండ్స్ వాళ్లనో,ఫంక్షన్ల వాళ్లనో,పెళ్లిళ్లలోనూ సరదా కోసం చేసిన అలవాటు చివరకు వారిని మాదకద్రవ్యాలకు బానిసలుగా మార్చేస్తుంది. వేలేరుపాడు మండలంలో గురువారం తహశీల్దార్ డీవీ సత్యనారాయణ ఎంపీడీవో శ్రీహరి హెడ్ కానిస్టేబుల్ పి దుర్గారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినాన్ని నిర్వహించారు. ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్లొగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సిగరెట్టు, కొకైన్, ఆల్కహాల్, గంజాయి, బ్రౌన్ షుగర్ ఇవన్నీ కూడా మాదకద్రవ్యాల కింద వస్తాయని,ఇవి మనిషిని బానిసలుగా మార్చేస్తాయని, వీటిలోని హానికారక రసాయనాలు ప్రాణాంతకమని, వీటన్నిటికీ యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భుజంగరావు,కానిస్టేబుల్ కే రాంబాబు మరియు పోలీస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది,వీఆర్వోలు, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు .

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెనుగొండ, (పెనుమంట్ర), జూన్-26, ప్రభాతవార్త: పెనుగొండ 132 కేవి సబ్ స్టేషన్ నందు మైంటెనెన్సు మరియు చెట్లు కొమ్మలు తొలగించడం కారణం చేత పెనుగొండ, పెనుమంట్ర, ఆచంట మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు నేడు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎలక్ట్రికల్ ఈ ఈ కొల్లాబత్తుల మధు కుమార్ తెలిపారు. కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పది టాపర్లకు నగదు బహుమతులు



పెనుమంట్ర, జూన్-26, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు బసంతి దేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు మండల సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గురువారం నగదు బహుమతులు అందించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు పడాల జగన్నాథ రెడ్డి తెలిపారు. కే నాగ వెంకట సాయి (564), కే సాయి శృతి (563), డి పూర్ణాదేవి (554) లు నగదు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో రహదారులు అస్తవ్యస్తం.

ప్రభాతవార్త కొయ్యలగూడెం జూన్ 26 :కొయ్యలగూడెం నుండి కన్నాపురం గ్రామం వెళ్లాలంటే రహదారి ఎంత గోతులు మయం , ఏడు కిలోమీటర్ల మేర ఉన్న ఈ రహదారి అస్తవ్యస్తంగా తయారయిందని, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా పాలకులు మారుతున్నప్పటికీ రోడ్ల నిర్మాణ పనులు మాత్రం జరగడం లేదని . గిరిజన గ్రామాల నుండి గిరిజనులు వారి యొక్క జీవనోపాధి, నిత్యవసర వస్తువుల కొనుగోలుకు, మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు, విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఈ మార్గం ద్వారా రావాలంటే నరకయాతన , పోలవరం నియోజకవర్గంలో ఉన్న ఏజెన్సీ ముఖద్వారం అయినా కొయ్యలగూడెం పట్టణనికి రావాలంటే కన్నాపురం నుండి కొయ్యలగూడెం రహదారి పెద్ద పెద్ద గోతులతో, దర్శనమిస్తుందని ఈ రహదారిపై ప్రయాణించే వాహన చోదకులు, పాఠశాలలకు, కళాశాలలకు, వెళ్లే విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, ద్విచక్ర వాహనాల వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రహదారి నూతన నిర్మాణానికి మూడు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు అయ్యిందని, పాలకులు మాటలు చెప్పడం తప్ప వాటిని అమలు పరచడంలో విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు గ్రామీణ ప్రాంతాలలో రహదారులు నిర్మించాలని ఆదేశాలు జారీ చేస్తున్నా , గ్రామీణ ప్రాంతాలలో రహదారులు మాత్రం అస్తవ్యస్తంగానే ఉన్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు రహదారిపై ఏర్పడిన



గోతులకు మరమ్మతులు చేసి, నూతన రహదారిని నిర్మించాలని, లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వాన్ని ఆంజనేయరాజు హెచ్చరించారు.

# మాదకద్రవ్యాల నివారణపై ర్యాలీ

జీలుగుమిల్లి, జూన్-26, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో "నషా ముక్తి భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణపై గురువారం అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గంజాయి మత్తుపదార్థాలు వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు సేవించడం వల్ల దుర్మార్గమైన, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఈ మాదక ద్రవ్యాలను సమాజం పూర్తిగా విడనాడాలని అన్నారు. మాదకద్రవ్యాలు సేవించే వారి గురించి పోలీసు శాఖకు సమాచార ఇవ్వాలని కోరారు. అనంతరం స్థానిక జగదాంబ స్థానిక జగదాంబ కూడలిలో మానవహారం, ప్రతిజ్ఞ జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, స్థానిక తహసిల్దార్ ఉ



దయ్ కుమార్ నాయక్, ఇన్చార్జ్ ఎంపీడీవో నిఖిల్ చరణ్, ఏపీఎం ఝాన్సీ నంబూరి, ఏపీవో జాన్ వెస్లీ, స్థానిక సర్పంచ్ చిర్రి జగదాంబ, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, అంగన్వాడి సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్, వేణు

ఆగిరిపల్లి:జూన్:25 ప్రభాతవార్త : ఆగిరిపల్లి స్థానిక పొన్నం కల్యాణ మండపంలో జరిగింది ఈ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు సి, ఎచ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ సీనియర్ జరగగా మండల తెలుగుదేశం కుటుంబ సభ్యులు హర్షద్వానాలతో ఏకగ్రీవంగా ఎన్, వేణుని మండల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వేణు, ఆశీర్వదించి ఇంతటి గురుతర బాధ్యత నాకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు



మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడి ఎన్నిక కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రామలింగేశ్వరరావు అధ్యక్షతన మండలానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొని మండల పార్టీ ఎన్నిక అందరూ కలసి ఒకే మాటగా అందరి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను అందించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు పార్థసారధి కి తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల కు నా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు, ఈ బాధ్యతను అదృష్టంగా భావించి క్రమ శిక్షణతో కార్యకర్తలకు సేవ చేస్తానన్నారు,తెలుగుదేశం పార్టీ కి కూటమి ప్రభుత్వానికి క్రమ శిక్షణతో పని చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ సేస్తానన్నారు, కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతల పటిష్టంగా ఉండడం ద్వారా ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవిస్తున్నారన్నారు,పార్టీ చేపట్టే ప్రతీ కార్యక్రమంలో పాల్గొని నా వంతు సేవ చేస్తానన్నారు,ఆగిరపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానన్నారు,ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ ఫలాలు హర్హులైన ప్రజలందరికీ అందేలా నావంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు చెట్టి బలిజ కార్పోరేషన్ డైరెక్టర్ రామలింగేశ్వరరావు,వాసు, ఎల్, శ్రీను,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బాలరాజు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త:అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి గురువారం రాజమండ్రి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాజమండ్రి విమానాశ్రయంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా స్వాగతం పలికారు.

# వర్జీనియా పొగాకు మార్కెట్లో కదలిక

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెంలోని టుబాకో బోర్డు పొగాకు వేలం కేంద్రం 1లో గురువారం జరిగిన అమ్మకాల్లో కేజీ పొగాకు రూ.5 లు ధర పెరుగుదల జరిగింది. భవిష్యత్తులో పొగాకు మార్కెట్లో ధరలు పెరిగే అవకాశం ఉంటుందని రైతాంగం ఆశాజనకంగా ఉన్నారు.

## జులై 25న 'మహావతార్ నరసింహ'

భారతీయ సినిమా రంగాన్ని పాన్ ఇండియా స్థాయిలో అదరగొడుతున్న హోంబలే ఫిల్మ్స్, భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించే ఈ సంస్థ, ఇప్పుడు క్లీమ్ ప్రొడక్షన్స్‌తో మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ అనే గొప్ప ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. ఇది భారతీయ పురాణాలను ఆధారంగా చేసుకుని లార్డ్ విష్ణు దశావతారాలను కట్టింగ్ ఎడ్జ్ యానిమేషన్, గొప్ప స్టోరీ టెల్లింగ్, సినిమాటిక్ స్కేల్‌లో రీఇమాజిన్ చేయనుంది. మహావతార్ యూనివర్స్ 12 సంవత్సరాల ప్లానింగ్‌తో ప్రారంభమవుతుంది. ఈ పయనం మొదటి అడుగు మహావతార్ నరసింహా రూపం



లో, జూలై 25, 2025న 3డి ఫార్మాట్ లో, భారతదేశంలోని ఐదు ప్రధాన భాషలలో విడుదల కానుంది. ఈ చిత్రానికి దర్శకుడు అశ్విన్ కుమార్, నిర్మాతలు శిల్పా ధవాన్, కుశల్ దేశాయి, చైతన్య దేశాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ వైరల్‌గా మారి మేకర్స్ విజన్‌పై అంచనాలను పెంచింది. ఈ యూనివర్స్ దశావతారాలను తెరపైకి తీసుకొస్తుంది. 2025లోనరసింహా, 2027 లో పరశురామ, 2029లో రఘునందన్, 2031లో ద్వారకాధీశ్, 2033లో గోకులానంద, 2035లో మహావతార్ కల్కి పార్ట్ 1, 2037లో మహావతార్ కల్కి పార్ట్ 2 చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. తాజాగా 'మహావతార్ నరసింహా' నుంచి ఫస్ట్ సింగిల్ 'రోర్ అఫ్ నరసింహా' ను విడుదల చేశారు. స్టార్ కంపోజర్ సామ్ సి.ఎస్ ఈ పాటను డివైన్ వైబ్స్‌తో పవర్ ఫుల్‌గా కంపోజ్ చేశారు. సామ్ సి.ఎస్, రాకేందు మౌళి పవర్‌ఫుల్ సాహిత్యాన్ని అందించడమే కాక, అంతే ఎనర్జిటిక్‌గా కూడా పాడారు. ఈ సాంగ్ ప్రస్తుతం అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫామ్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. దర్శకుడు అశ్విన్ కుమార్ మాట్లాడుతూ, "భారతీయ వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసే ప్రయత్నంలో, మా క్లీమ్ ప్రొడక్షన్స్, హోంబలే ఫిల్మ్స్ కలిసి పని చేయడం గర్వంగా ఉంది. ఇది కేవలం సినిమా కాదు, ఒక ఆధ్యాత్మిక అనుభూతి అన్నారు. నిర్మాత శిల్పా ధవాన్ మాట్లడుతూ, ఇప్పుడు మన కథలు తెరపై అలరించబోతున్నాయి.

## నా రీఎంట్రీకి సరైన మూవీ 'తమ్ముడు' : నటి లయ

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు నటి లయ. తమ్ముడు సినిమా జూలై 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తో పాటు ఝాన్సీ కిరణ్మయి క్యారెక్టర్ లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు నటి లయ. నేను 2023 ఫిబ్రవరి లో ఇండియాకు వచ్చాను. ఇక్కడ కొన్ని యూట్యూబ్ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూస్ ఇచ్చాను. ఆ ఇంటర్వ్యూస్ చూసి జూన్‌లో తమ్ముడు మూవీ టీమ్ నుంచి కాల్ వచ్చింది. నేను తీసుకున్న కొన్ని ఫోటోస్ పంపిస్తే, వాటిలో ఈ క్యారెక్టర్‌కు సెట్ అయ్యేలా కనిపించలేదు. దాంతో మళ్లీ ఫోటోషూట్ చేసి పంపమన్నారు. ఆ ఫోటోస్ చూసి నన్ను సెలెక్ట్ చేసుకున్నారు. అప్పటికి లైన్‌గా తమ్ముడు కథ తెలుసు. నా రీ ఎంట్రీకి ఇది సరైన సినిమా అనిపించింది. క్యారెక్టర్ కోసం కొంచెం లావు కావాలని చెప్పారు. స్వీట్స్ తిని బరువు



పెరిగాను. ఈ మూవీ కోసం కొన్ని నెలల పాటు ఇక్కడే ఉన్నాను. తమ్ముడు మూవీలో ఝాన్సీ కిరణ్మయి అనే క్యారెక్టర్‌లో నటించాను. తనొక ఆఫీసర్. స్ట్రిక్ట్‌గా ఉంటుంది. కుటుంబాన్ని చూసుకుంటూనే, ఆఫీసర్‌గా నా బాధ్యతలు నిర్వర్తిస్తుంటాను. హీరో నితిన్‌కు సోదరి పాత్ర నాది. ఈ చిత్రం కోసం అడవిలో షూటింగ్ చేశాం. రోజూ యూనిట్‌లో ఎవరో ఒకరికి గాయాలు అయ్యేవి. షూటింగ్ పిక్నిక్ లా చేశామని చెబుతుంటారు. కానీ మేము పిక్నిక్ లా చేయలేదు. కష్టపడాల్సి వచ్చింది. మూవీ బాగా వస్తుందనే సంతోషంలో అంతా యూనిటీగా పనిచేశాం. ఈ సినిమా షూటింగ్ కాదని ఎవరూ ఎక్కడికీ వెళ్లలేదు. చాలా డెడికేటెడ్‌గా వర్క్ చేశాం. నితిన్‌తో వర్క్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. తను స్టార్ హీరో అయినా చిన్న పిల్లాడిలా మా అందరితో కలిసిపోయారు. పర్ఫార్మెన్స్ పరంగా చూస్తే ఈ సినిమాలో నితిన్ చాలా మెచ్యూర్డ్‌గా కనిపిస్తాడు. చాలా కష్టమైన సీన్స్ కూడా ఈజీగా చేశాడు. సీన్స్ కోసం చేసిన ప్రిపరేషన్ వల్లే అంత సులువుగా నటించగలిగారు. తమ్ముడు అనే టైటిల్ ఈ సినిమాకు యాప్ట్. మీరు సినిమా చూశాక చెబుతారు. పవన్ కల్యాణ్ తమ్ముడు మూవీకి ఈ చిత్రానికి పోలిక లేదు.

## జులై 25న 'ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్'



మార్వెల్ అభిమానులకు పండగే! ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్ సినిమా జూలై 25, 2025న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ ఇప్పుడు విడుదలైంది, ఇది మార్వెల్ మొదటి సూపర్ హీరో కుటుంబానికి, గ్రహాలను మింగేసే గెలాక్టస్‌కి మధ్య జరగబోయే భీకర పోరాటాన్ని చూపిస్తుంది. 1960ల నాటి రెట్రోఫ్యూచరిస్టిక్ సెట్టింగ్‌లో ఈ సినిమా ఉంటుంది. కొత్త వెనెస్సా కిర్బీ (సూ స్ట్రోమ్/ ఇన్విజిబుల్ ఉమెన్), జోసెఫ్ క్విన్ (జానీ స్ట్రోమ్/హ్యూమన్ టార్చ్), మరియు ఎబోన్ మోస్‌బచ్‌రాక్ (బెన్ గ్రిమ్/ది థింగ్) ఉన్నారు. వీరు భూమిని కాపాడాలి, గెలాక్టస్ (రాల్ఫ్ ఇనెసన్) మరియు అతని దూత సిల్వర్ సర్ఫర్ (జూలియా గార్నర్) నుండి రక్షించాలి. గ్రహాన్ని కాపాడటమే కాకుండా, వారి కుటుంబ బంధాన్ని నిలబెట్టుకోవడం కూడా వారికి ఒక పెద్ద సవాలు. ఈ యాక్షన్ అడ్వెంచర్‌లో పాల్ వాల్టర్ హౌసర్, జాన్ మల్కోవిచ్, నటాషా లియోన్ మరియు సారా నైల్స్ కూడా నటిస్తున్నారు. మాట్ షాక్‌మాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను కెవిన్ ఫీజ్ నిర్మించగా, లూయిస్ డిఖిఎపోసిటో, గ్రాంట్ కర్టిస్ మరియు టిమ్ లూయిస్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌లుగా వ్యవహరించారు.

## 27న 'చంద్రేశ్వర' విడుదల

జూన్ 27న మరో శివుని చిత్రం విడుదల కాబోతోంది. 'కన్నప్ప'తో పాటు మహాశివుడి బ్యాక్‌డ్రాప్‌లో రూపుదిద్దుకున్న చిత్రం 'చంద్రేశ్వర'. 'అదృశ్య ఖడ్గం' అనేది ట్యాగ్‌లైన్. శివ బాలాజీ ఫిలింస్ పతాకంపై బేబీ అఖిల సమర్పణలో.. సురేష్ రవి, ఆశా వెంకటేష్ హీరో హీరోయిన్లుగా జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్ర చారి నిర్మించిన ఆర్కియాలజీ సస్పెన్స్ అండ్ హారర్ థ్రిల్లర్ చిత్రం 'చంద్రేశ్వర'. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ట్రెమండస్ రెస్పాన్స్‌ను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేయగా, జూన్ 27న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా నిర్మాత రవీంద్ర చారి మాట్లాడుతూ.. "శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లు 'చంద్రేశ్వర' మూవీతో నేను పరిశ్రమలోకి అడుగుపెడుతున్నాను. ఆర్కియాలజీ నేపథ్యంలో ఎమోషన్స్‌తో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రమిది. ఏ టెక్నాలజీ లేని ఆ కాలంలో మన పూర్వీకులు గొప్ప దేవాలయాలు నిర్మించారు. అప్పటి వారి జీవన విధానం ఎలా ఉండేది? అనే అంశాలు ఆకట్టుకుంటాయి. ఆర్కియాలజీ బ్యాక్‌డ్రాప్‌లో ఇంత వరకు ఇలాంటి సినిమా రాలేదని గర్వంగా చెప్పగలం. ఈ సినిమాకు సంగీతం ప్రధాన హైలెట్‌గా ఉంటుంది. ఇందులో సాంగ్స్ అన్నీ అత్యద్భుతంగా వచ్చాయి. 'ఈశ్వరా.. నా పరమేశ్వరా', 'అఖిల అఖిల' డ్యూయెట్ సాంగ్, 'నమస్తే చిదంబరం' అనే సాంగ్.. ఇలా సాంగ్స్ అన్నీ వండర్‌ఫుల్‌గా వచ్చాయి. ప్రస్తుతం ఈ పాటలు ట్రెండ్ అవుతున్నాయి. సినిమా కూడా సస్పెన్స్, హారర్ అంశాలతో అత్యద్భుతంగా వచ్చింది. ఈ సినిమాను జూన్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాము. ఈ వారంలో రెండు భక్తి సినిమాలు ఒకటి 'కన్నప్ప', రెండు 'చంద్రేశ్వర' పోటాపోటీగా విడుదలవుతున్నాయి. ఈ రెండు సినిమాలు బ్రహ్మాండమైన విజయాన్ని సాధించాలని కోరుకుటున్నాము. దర్శకుడు అద్భుతంగా ఈ సినిమాను రూపొందించారు. చివరినిమిషం వరకు ఈ సినిమా అత్యంత ఉత్కంఠ భరితంగా ప్రేక్షకులను సినిమాలో లీనమయ్యేలా చేస్తుంది. ఎటువంటి అశ్లీలత ఇందులో ఉండదు. సెన్సార్ నుంచి క్లీన్ యు సర్టిఫికెట్ వచ్చింది. ప్రేక్షకులు ఈ సినిమాను చూసేందుకు థియేటర్లకు తరలి వచ్చి బ్రహ్మాండమైన సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాము. ఈ జర్నీలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని తెలిపారు. సురేష్ రవి, ఆశ వెంకటేష్, నిలగల్ రవి, బోసే వెంకట్, అడుకులం మురుగదాస్ గజరాజ్, జె ఎస్ కే గోపి, తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: జెరాడ్ ఫిలిక్స్, డిఓపి: ఆర్వి సీయోన్ ముత్తు, సింగర్స్: సాయి చరణ్, లిరిక్స్: వెంకట్, జ్యోతి, డిటిఎస్: శ్యామ్, ఎడిటర్: నందమూరి హరి, పిఆర్వో: బి. వీరబాబు.






నయనతార నయా లుక్

## పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నయన్ సారిక

2024లో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకోవటమే కాదు.. బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అయిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. యూత్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అందించిన గద్దర్ అవార్డ్స్‌లో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుతో పాటు చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కూడా అవార్డ్ వచ్చిన విషయం తెలిసిందే. తొలి ప్రయత్నం లోనే అందరినీ మెప్పించిన ఈ సక్సెస్‌ఫుల్ బ్యానర్‌లో ఇప్పుడు రెండో సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పింక్ ఎలి ఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందనున్న రెండో సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన యువ కథా నాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ సరసన హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తుంది. ఆయ్, క వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఈమె పింక్ ఎలిఫెంట్‌పిక్చర్స్ నిర్మించిన జీ5 వారి హలో వరల్డ్, సోనీ లివ్ వారి బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌ల్లోద్వారా తెలుగుకి పరిచయం అయ్యారు.



## 'కన్నప్ప' కల్పితం కాదు.. అది మన చరిత్ర..

### మీడియా మీట్‌లో విష్ణు మంచు..

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న విడుదల కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటి వరకు రిలీజ్‌చేసిన టీజర్, ట్రైలర్‌లు ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో గురువారం నాడు విష్ణు మంచు, కన్నప్ప టీం మీడియాతో ముచ్చటించింది. ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ.. .. 'కన్నప్ప'కు ఇప్పటి వరకు లక్షకు పైగా టికెట్లు తెగాయి. ఇంతటి రెస్పాన్స్ చూసి నాకు ఆనందమేస్తోంది. ఇదంతా శివ లీల అనిపిస్తుంది. 'కన్నప్ప' మీద ఇంత పాజిటివిటీ వస్తుందని ప్రారంభంలో ఎవ్వరూ నమ్మలేదు. అది వారితప్పుకాదు. ఇప్పుడు 'కన్నప్ప' మీద ఫుల్ పాజిటివిటీ వచ్చింది. 'కన్నప్ప' చిత్రాన్ని ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా చూడాలని కోరుకుంటున్నాను. అందుకే నేను టికెట్ రేట్లు పెంచడం లేదు. ఎపిలో కొన్ని చోట్ల మాత్రమే పెంచాం. కన్నప్ప కోసం మా టీం పడినంత కష్టాన్ని నేను అయితే పడలేదు. నా నలుగురుపిల్లలు ఈచిత్రంలో నటించారు. అసలు 'కన్నప్ప' ఈ రేంజ్ పాజిటివిటీతో వస్తుందని ఒకప్పుడు ఎవ్వరూ ఊహించలేదు. నా చిత్రం పది వారాల వరకు ఒటిటిలో రాదు. ఈచిత్రంలో ఎవ్వరినీ ఎక్కడా కూడా అగౌరవపర్చలేదు. దేవుడు, భక్తుడికి మధ్యలోఎవ్వరూ ఉండాల్సిన పని లేదు, మూఢ నమ్మకాలు అవ సరం లేదు అని చెప్పడమే ఈ చిత్రం ఉద్దేశం. దేవుడి మీద మనసారా భక్తి ఉంటే చాలు అని చెప్పాలని అనుకున్నాం. ఈ చిత్రంలో మోహన్‌లాల్ గారి పాత్ర చాలా సర్‌ప్రైజింగ్‌గా, షాకింగ్‌గా అనిపిస్తుంది. 'కన్నప్ప' కథ కల్పితం కాదు. కన్నప్ప ఉన్నారు.. ఇప్పటికీ ఆయన్ను ఆరాధిస్తుంటారు. మళ్లీ చెబుతున్నాను 'కన్నప్ప' కల్పితం కాదు.. చరిత్ర.. మన చరిత్ర. మన మధ్యలో జీవించినవాడు అని అన్నారు. ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ నేను ఇంత వరకు కన్నప్ప గురించి ఎంతో చెప్పాను. మేం కన్నప్ప చిత్రాన్ని గొప్పగా తెరకెక్కించాం. ఇక ఇప్పుడు మేం మా పనికి తగ్గ ప్రతిఫలం వస్తుందా? అని ఎదురుచూస్తున్నాం. మేం ఆడియెన్స్ ఇచ్చే ఫలితం కోసం వెయిట్ చేస్తున్నాం. కన్నప్ప గురించి ఇప్పటి తరానికి ఎక్కువగా తెలియదు. భక్తి, దేవుడు అనే వాటి మీద నమ్మకం లేని వ్యక్తి.. చివరకు గొప్ప శివ భక్తుడిలా ఎలా మారాడు? అన్నది ప్రపంచానికి తెలియజేయాలని ఈ కన్నప్ప సినిమాను తీశాం. ఇందులో ప్రతీ పాత్రకు అందరూ ప్రాణం పెట్టి నటించారు. పూర్తి నిర్మలమైన మనసుతో సినిమాను చూడండిఅన్నారు. శివ బాలాజీ మాట్లాడుతూ.. భూమ్మీద అతిసుందరమైన ప్రదేశంలో షూటింగ్‌చేశాం. ప్రస్తుతం సినిమా మీద పూర్తిగా పాజిటివిటీ ఏర్పడింది. ఇలాంటి చిత్రాలు చాలా అరుదుగా వస్తుంటాయి. నేను కన్నప్ప చిత్రాన్ని ఆల్రెడీ చూశాను. సినిమా అద్భుతంగా ఉంటుంది అని అన్నారు.



## 'కానిస్టేబుల్ కనకం' ట్రైలర్ రిలీజ్

కానిస్టేబుల్ కనకం ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రాజెక్ట్. భారీ బడ్జెట్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నాం. ఒక ఓటీటీ సంస్థ ఇదే కథని కాపీ కొట్టి ట్రైలర్ రిలీజ్‌చేసింది. దీనిపై మేము న్యాయ పోరాటం చేస్తున్నాం: ప్రెస్‌మీట్‌లో దర్శకుడు ప్రశాంత్: ఈటీవీ విన్ టీం. వర్ష బొల్లమ్మ టైటిల్ రోల్‌లో నటించిన వెబ్ సిరీస్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో కోవెలమూడి సత్య సాయిబాబా, వేటూరి హేమంత్ కుమార్ నిర్మించారు. రాజీవ్ కనకాల, మేఘ లేఖ, రమణ భార్గవ్ కీలక పాత్రలు పోషించారు. తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి సంబధించి ఒక ముఖ్యమైన ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో దర్శకుడు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కానిస్టేబుల్ కనకం వెబ్ సిరీస్‌ని అందరం చాలా కష్టపడి చేశాం. ఈ ప్రాజెక్టు కు సంబంధించి ఒక మంచి సందర్భంలో మిమ్మల్ని అందరిని కలవాలి అనుకున్నాం. కానీ ఇలాంటి సిచువేషన్ వస్తుందని మేము ఊహించలేదు. ఈ మధ్య కాలంలో ఇదే కథతో వేరే ఓటీటీ సంస్థ నిర్మించిన ఒక ట్రైలర్ బయటకు వచ్చింది. అది చూసి మేము షాక్ అయ్యాము. న్యాయస్థానాన్ని ఆశ్రయించాము. కోర్టులో కేసు నడుస్తోంది. నిజానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని మేము ఊహించలేదు. చాలా బాధగా ఉంది. ఒక దర్శక, రచయితగా కథని ఎంతో మందికి చెప్తాను. ఈ క్రమంలో ఒక సంస్థకి కథ చెప్ప డం జరిగింది. అన్ని మెయిల్స్ రూపంలో వాళ్లకి పంపడం జరి గింది. కొంత వర్క్ అయిన తర్వాత వాళ్లు వద్దనుకున్నారు. తర్వాత నేను మరో ప్రయత్నం చేసుకున్నాను. అలా ఈటీవీ విన్‌లోకి వచ్చాను. ఇక్కడ ప్రాజెక్ట్ సెట్స్ పైకి తీసుకెళ్ళాం. ఇలా ఇప్పుడు అదే కథతో ఆ సంస్థ నుంచి సిరీస్ ట్రైలర్ కనిపిస్తుంది. మా దగ్గర అన్ని ఆధారాలు వున్నాయి. ఈ విషయంలో మేము న్యాయ పోరాటం చేస్తున్నాం అన్నారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. కానిస్టేబుల్ కనకం ఈటీవీ విన్ ఒరిజినల్ సిరీస్. మేము దేని నుంచి కాపీ కొట్టలేదు. సినిమా వచ్చిన తర్వాత చేసేది పైరసీ అంటారు. అసలు రాకముందే ఇలా చేసేవారిని ఏమనాలో అర్ధం కావడం లేదు. అదే స్టోరీ స్క్రీన్ ప్లే క్యారెక్టర్స్ కాపీ కొట్టి తీస్తే ఏమనాలో మీరే చెప్పాలి.



## 'నేను రెడీ' టైటిల్, గ్లింప్స్ లాంచ్

నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో హవీష్, సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా, మజాక వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ నేను రెడీ. ఈ చిత్రాన్ని హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డిఫరెంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న నేను రెడీ మూవీ టైటిల్, గ్లింప్స్‌ను హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఆర్టిస్ట్ రోహన్ రాయ్ మాట్లాడుతూ ఈ రోజు బర్త్ డే జరుపుకుంటున్న మా హీరో హవీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మా డైరెక్టర్ త్రినాథరావు, హవీష్ సూపర్ హిట్ కొట్టేందుకు నేను రెడీ అంటున్నారు. ఇది స్టార్టర్స్ మాత్రమే ఫుల్ మీల్స్ రెడీగా ఉంది. ఎంటైర్ మూవీ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ అన్నారు. నటుడు బలగం సత్యనారాయణ మాట్లాడుతూ, నేను రెడీ మూవీలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ చిత్రంలో మంచి ఫన్ ఉంటుంది. సినిమా ఆద్యంతం మీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ త్రినాథరావుకి థ్యాంక్స్ అన్నారు. నటి జయవాణి మాట్లాడుతూ, నేను రెడీ సినిమాలో ఇంపార్టెంట్ రోల్ చేశాను. చాలా రోజుల తర్వాత నాకు ఇలాంటి ప్రాధాన్యత ఉన్న క్యారెక్టర్ దక్కింది. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ త్రినాథరావు గారికి కృతజ్ఞతలు. మా హీరో హవీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు. నటుడు మాణిక్ రెడ్డి మాట్లాడుతూ, హవీష్ ఈ సినిమా గురించి చాలా రోజుల కిందట నాతో చెప్పారు. మంచి ఎంటర్ టైనింగ్ మూవీ చేస్తున్నాను త్రినాథరావుతో అన్నారు. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్ కు ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ ఎంటర్ టైన్ చేస్తుంది. నాకు కూడా మంచి రోల్ ఇచ్చారు. ఎంతోమంది దర్శకులు టాలీవుడ్‌లో ఎంటర్‌టైనింగ్ మూవీస్ చేస్తున్నారు. వారి లిస్టులో త్రినాథరావు కూడా ఉంటారు. ఈ కథలో ఎక్కడ అవకాశం దొరికినా ఆయన నవ్వించే సీన్స్ చేయించారు. కథ బాగున్న ప్రతి సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. నేను రెడీ సినిమా కూడా ఘన విజయం సాధిస్తుందని నమ్మకంతో చెబుతున్నా అన్నారు. నటి రూప లక్ష్మి మాట్లాడుతూ, మంచి క్యారెక్టర్స్ చేసినప్పుడు ఆర్టిస్టులకు ఎంతో సంతృప్తి దక్కుతుంది. అలాంటి అవకాశం నేను రెడీ చిత్రంతో నాకు దక్కింది. ఈ సినిమాలో నటిస్తున్నప్పుడు మేమంతా హ్యాపీగా ఫీలయ్యాం. ఇదే సంతోషం థియేటర్స్‌లో ప్రేక్షకులకూ అందించబోతున్నాం అన్నారు. నటి మహాతి మాట్లాడుతూ నేను రెడీ మూవీలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. డైరెక్టర్ త్రినాథరావు మూవీస్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ధమాకా చిత్రంలో అవకాశం వస్తుందని ఆశించాను. ఈ చిత్రంలో ప్రేక్షకులకు కావాల్సినంత ఫన్ ఉంటుంది. నేను ఎన్నో సీరియల్స్‌లో నటించాను. ఇప్పుడు మూవీస్ ద్వారా ప్రేక్షకుల అభిమానం పొందాలని ప్రయత్నిస్తున్నా అన్నారు. నటి హరితేజ మాట్లాడుతూ, హవీష్‌కి ఈ బర్త్ డే ఎంతో స్పెషల్ కావాలని కోరుకుంటున్నా. నేను రెడీ సినిమా నుంచి ఆయనతో పాటు మా అందరికీ సక్సెస్ దక్కాలి. ఈ సినిమాకు 3 రోజులు షూటింగ్ చేశాను. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ, నేను రెడీ సినిమాలో నేనొక మంచి రోల్ చేశాను. ఈ చిత్రంలో ఎంటర్ టైన్ మెంట్, ఎమోషన్ ఆకట్టుకుంటాయి. మధ్య తరగతి లైఫ్‌లో ఉండే అన్ని ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని త్రినాథరావు రూపొందించారు.



# ఫుడ్ కోమాలోకి వెళ్తున్నామా..!

**మధ్యాహ్న భోజనం చేసి వస్తామా.. ఏదో అలసట, అసౌకర్యం, కాసేపు అలా ఉండీ ఉండగానే నిద్రమత్తూ ఆవహించేస్తుంది. ఇలా మీకెప్పుడైనా జరిగిందా? అయితే, మీరు 'ఫుడ్ కోమా'లోకి వెళ్తున్నట్లే. ఇందుకు కారణమేంటో తెలుసా?**

సాధారణంగా మనం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, మళ్లీ రాత్రికి చపాతీ లేదా రైస్ లాంటివి తింటుంటాం కదా! అందులో కార్బోహైడ్రేట్లు, కొవ్వులు లాంటివి అధికంగా ఉండడమే ఈ ఫుడ్‌కోమా కండిషన్‌కి కారణమట. ఆ సమయంలో మన శరీరమేమో తిన్న ఆహారాన్ని జీర్ణంచేసే పనిలో పడుతుంది. తద్వారా రక్తప్రవాహం జీర్ణవ్యవస్థవైపు మళ్లి.. మెదడుకేమో రక్తప్రసరణ తగ్గుతుందట. అంతేకాదు, తిన్న వెంటనే బ్లడ్ షుగర్ స్థాయులను మేనేజ్ చేయడానికి శరీరం ఇన్సులిన్‌ను విడుదలచేస్తుంది కదా! ఈ ఇన్సులిన్ మెదడులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లాన్ని ఉత్పత్తిచేస్తుంది. ఇది సెరటోనిన్, మెలటోనిన్ అనే హార్మోనులను ఎక్కువ మెతాదులో విడుదల చేసి, మనకు నిద్రపట్టేలా చేస్తుంది. అందుకే, ఇంకొంచెం తిందాం అనిపించినప్పుడే ఆపేయడం మంచిది. దాంతోపాటు సమతులాహారం తీసుకోవడం మరీ ముఖ్యం. అప్పుడే మనం మెలకువతోనూ, యాక్టివ్‌గానూ ఉండగలుగుతాం.



**తిన్న తర్వాతే ఎందుకు?......** ప్రధానంగా ఈ పరిస్థితి తిన్నతర్వాత అందులోనూ మధ్యాహ్న సమయంలో ఎక్కువగా వస్తుంటుంది. అందుకు కారణం.. మన సంప్రదాయ ఆహారంలో ప్రధానంగా ఉండేది కార్బోహైడ్రేట్లే కాబట్టి. దీన్ని తగ్గించుకోవడానికి నిపుణులు ఇచ్చే సలహాలు ఇవే.

✦ కొంచెం కొంచెం ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలి. దాని వల్ల శరీరంలో ఒక్కసారిగా ఇన్సులిన్ స్థాయులు పెరగకుండా ఉంటాయి.

✦ ఏదో ఒకటి వేళకు కొంచెం తింటే సరిపోతుందిగా.. అన్న ఉద్దేశంతో చాలా మంది అమ్మాయిలు పోషకాహారం తీసుకోరు. అలాకాకుండా ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులూ, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లూ లాంటి అన్ని పోషకాలూ ఆహారంలో ఉండేలా చూసుకుంటే అవి శరీరంలో గ్లూకోజు స్థాయులను స్థిరంగా ఉంచుతాయి. దాంతోపాటు ఎక్కువసేపు శక్తి కోల్పోకుండా ఉండాలంటే శరీరానికి తగినంత నీరు అందించడమూ అవసరమే.

✦ కొంతమంది అమ్మాయిలు సమయం లేదంటూ తిన్న వెంటనే పనిలో పడిపోతారు. కానీ లంచ్ తర్వాత కాస్త దూరం నడిస్తే ఆ బద్ధకం దూరమవుతుందట.

✦. ఫుడ్‌కోమా నుంచి తప్పించుకోవాలంటే సాధారణ రొటీన్ పాటించడంతోపాటు భోజనానికీ, భోజనానికీ మధ్యలో గ్యాప్ ఉండేలా చూసుకోవడమూ ముఖ్యమే.

**ఇవీ చూసుకోండి..** 1. అసలే అమ్మాయిలు చాక్లెట్స్, కేక్స్ లాంటివి ఇష్టపడుతుంటారు. కానీ, వాటివల్ల చక్కెర స్థాయులు వేగంగా పెరుగుతాయట. అందుకే సింపుల్ షుగర్స్, పిండిపదార్థాలు అధికంగా ఉండే వైట్ బ్రెడ్, పేస్ట్రీస్ లాంటివి ఎంత పరిమాణంలో తీసుకుంటున్నారో గమనించుకోండి.

✦ కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకుంటున్నారేమో పరిశీలించుకోండి. తక్కువ మొత్తం ఎక్కువసార్లు తినండి. ఎందుకంటే అప్పుడప్పుడూ ఈ సమస్య కనిపిస్తే పర్వాలేదు కానీ, తరచూ వేధిస్తోంటే దీర్ఘకాలంలో అధికబరువు, టైప్2 డయాబెటిస్, హృద్రోగాలూ వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ❑

# అమ్మాయిల్లో ఇంత కర్కశత్వం ఉందా?

**ఉత్తరాదిన రాజా రఘువంశీ ఘోర హత్య గురించి మర్చిపోకముందే తెలుగు నేలపైన అదే తరహాలో జరిగిన తేజేశ్వర్ ఘటన నివ్వెరపోయేలా చేసింది. సోనమ్, ఐశ్వర్య, శివానీ, ముస్కాన్, రాధిక.. ఈ మధ్య కాలంలో భర్త చావుకు కారణమైన నవ వధువులు వీళ్లంతా. ఇంకోవైపు టీనేజ్ అమ్మాయిలూ ప్రేమ మాయలో పడి కన్నవాళ్లనే చంపించడం.. వీటిని చూశాక అసలు ఆడవాళ్లకు ఏమైందన్న చర్చ, ఆందోళనే అన్నిచోట్లా! సున్నితత్వానికి మారుపేరైన అమ్మాయిల్లో ఈ కర్కశత్వం వెనుక కారణాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే..**

**అమ్మా నాన్నలూ కారణమే !**

పోస్ట్ ట్రామా, వ్యక్తిత్వం, వివాహేతర సంబంధాలు.. చంపాలి అన్న ఆలోచనకు ఇలా ఎన్నో కారణాలు, ఇటీవల అమ్మాయిలు భర్తలను చంపిన వృత్తాంతాల్లో ఇవే ప్రధాన సమస్యలు కూడా. వేరే వ్యక్తిని ప్రేమించడం, అయిష్టంగా చేసుకున్న పెళ్లి ఇవి రెండూ వాళ్లని విపరీతమైన నిర్ణయాలు తీసుకునేలా చేశాయి. దీనికి ఇంపల్సివ్‌నెస్, ఇర్రేషనల్ థింకింగ్ వంటి మానసిక సమస్యలన్నీ కారణాలుగా చెప్పొచ్చు. ఎలాగైనా ప్రేమించిన వ్యక్తిని దక్కించుకోవాలి అని అనుకున్నారే. కానీ... దానివల్ల వచ్చే పర్యవసానాల్ని ఊహించలేకపోయారు. ఒకరిని చంపడం తప్పు జైలుకి వెళ్లాలి, అప్పుడు ప్రేమించిన వ్యక్తితో కలిసి జీవించడం అసాధ్యమని ఆలోచించలేక పోయారు. ఇందుకు తల్లిదండ్రులూ కారణమే ఎవరినైనా ప్రేమించాం అనగానే తాము చెప్పిన పెళ్లి చేసుకో. లేదంటే చచ్చిపోతామంటారు. పరువు, సమాజం అంటూ బలవంతంగా పెళ్లికి ఒప్పిస్తారు. వాళ్ల మాటలకు తలొగ్గి తాళి కట్టించుకున్నా ప్రేమించినవాడే కావాలనిపిస్తుంది. పారిపోయినా తిరిగి తీసుకొచ్చి బలవంతంగా సంసారం చేస్తారు. అసలు కట్టుకున్నవాడే. లేకపోతే సమస్య ఉండదని. అన్ ఐడెంటిఫైడ్ మెంటల్ ఇల్నెస్ ఉన్నవారిలో ఇలా ఉంటుంది. ట్రామా, సప్రెషన్, అనుకున్నది సాధించాలంటే తత్వం ఉన్నవారు ఇలాంటి వాటికి పూనుకుంటారు. అందుకే పెళ్లిళ్ల చేసేటప్పుడు, చేసుకునేవాళ్ల అవతలివారి ఇష్టాయిష్టాలను కనుక్కోవాలి. ఆసక్తి లేదంటే చేసుకోకపోవడమే మేలు. చంపేవారిలో సహానుభూతి ఉండదు. వాళ్ల గురించే ఆలోచించుకుంటారు. ఇలాంటి ప్రవర్తన వాళ్లలో మొదట్నుంచీ. ఉంటుంది. లేదు అంటే వాళ్లు తీవ్రమైన అణచివేతతో భావోద్వేగానికి గురయ్యారని అర్థం. అని అర్చన నందూరి, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ తెలిపారు.

**సానుభూతి కోరొద్దు...** నెవర్ బ్లీడ్ ఇన్ ఫ్రంట్ ఆఫ్ ఏ షార్క్' అని సామెత. కుటుంబం, ఆర్థిక లేదా మరో రకమైన సమస్యని బయటవారితో తొందరగా పంచుకోవద్దు. వాళ్లు సానుభూతి నటిస్తూ దగ్గరై ఆలోచనల్ని ప్రభావితం చేస్తారు. ముఖ్యంగా టీనేజర్లు ఇలాంటి వారికి ప్రభావితం అవుతారు. వీళ్ల మాటలు వింటే సమస్య మరింత జటిలమవుతుంది. ఏ అంశాన్నైనా కుటుంబ సభ్యులతోనే పంచుకోవాలి. లేదా నిపుణుల సాయం తీసుకోవాలి. అలానే సినిమా, సామాజిక మాధ్యమాల నుంచీ ప్రభావితమవుతారు. సెల్‌ఫోన్ అవసరమని కొంటాం. తర్వాత వినోదమే ప్రధానంగా మారిపోతారు. సమయానికి మించి వాడొద్దని స్నేహపూర్వకంగా చెప్పాలి. స్కూల్, కాలేజీలకు వెళ్లే పిల్లల్ని ఆరోజు జరిగిన విషయాల గురించి తల్లిదండ్రులు అడగాలి. ఏదీ దాచకుండా చెప్పే స్వేచ్ఛ ఇవ్వాలి. సమస్య ఉంటే తల్లిదండ్రులు అప్రమత్తమవ్వాలి. పిల్లలు చేజారకముందే జాగ్రత్తపడాలి.. వివాహేతర సంబంధాల విషయంలో సమాజం ఏమనుకుంటుందోనన్న భయం ఒకవైపు, నచ్చినట్టు ఉండలేకపోతున్నాననే ఆలోచనలు మరోవైపు ఉంటాయి. ఆ క్రమంలో మరొకరి ప్రభావమూ తోడైతే విచక్షణ మరచి ఏదైనా చేయడానికి సిద్ధమవుతారు. అని లావణ్య నాయక్, డీసీపీ, మహిళా భద్రతా విభాగం, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ తెలిపారు.





**ఎదుటి వారిని అంచనా వేయాలంటే.. ..**

పెళ్లికి ముందు ప్రేమ వ్యవహాలు తప్పు కాదు కానీ.. వాటిని వదులుకోవడం, అనైతిక బంధాల్ని కొనసాగించడానికి భాగస్వామి ప్రాణాల్ని తీయడం. వంటి పోకడలు కలవర పెడుతున్నాయి. ఇంతటి రాక్షస ప్రవృత్తికి ఇంటర్నెట్‌లో చూస్తున్న దృశ్యాలు, పెంపకంలో లోపాలు, పెరిగిన వాతావరణం. ఇవన్నీ కారణాలే. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే తల్లితండ్రులు పిల్లల పెంపకంపై శ్రద్ధ వహించడం, కాలేజీలో విలువల బోధన అవసరం. నిజానికి వివాహమనేది జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టం. ప్రేమ వివాహమైనా, తల్లితండ్రులు కుదిర్చినదైనా ఒకరితో ఒకరు ఎలా ఉంటారో ఊహించడం కష్టం. అస్తులు, జాతకాలు, గోత్రాలు మాత్రమే చూస్తారు. పెళ్లి చేసుకోబోయే వారి ఇష్టాయిష్టాలు మనస్తత్వాలు, అలవాట్లు కలవాలని ఆలోచించరు. తీరా తరవాత తమ అంచనాలు తారుమారు అయ్యాయని కొందరు విడాకులకు వెళ్తుంటే.. మరికొందరు అవతలి వారిని వదిలించుకోవడానికి కర్కశ నిర్ణయాలు తీసుకుంటున్నారు అలా కాకుండా ఉండాలంటే ప్రీ మారిటల్ కౌన్సెలింగ్ అవసరం అది కాబోయే దంపతులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి మాత్రమే కాదు టీనేజీ, కాలేజీ పిల్లలు పక్కదారి పట్టకుండా కూడా సహాయపడతాయి. ఆకర్షణకు వాస్తవ జీవితానికి మధ్య తేడా అర్థమవుతుంది. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు అంచనా వేసేందుకు ఆకాశాన్ని ఇస్తుంది. అని జి.వరలక్ష్మి, న్యాయవాది అంటున్నారు. ❑

**చెలి చిట్కా**

వాము, మిరియాలు, ఉప్పు సమభాగాలుగా తీసుకొని చూర్ణంచేసి ప్రతి దినం భోజనానికి ముందు సేవిస్తే అజీర్ణం ఉదరశూల తగ్గును. ❑

# పెద్దవారికి ప్రేమను ఇవ్వండి..



ఇంట్లో కాస్త పెద్దవాళ్లు ఉంటే ఉండే వాతావరణమే వేరు. ఏదైనా మర్చిపోతామేమోనని పదే పదే గుర్తు చేస్తుంటారు. తోచిన సాయమేదో చేయాలనుకుంటారు. మనం పనిలో అడ్డుపడుతున్నారని అనుకుంటాం. కానీ.. మనతో మాట కలపడానికీ, ప్రేమను చూపడానికీ వాళ్లు చేసే ప్రయత్న మిది. కాబట్టి.. మనమేదో హడావుడిలో ఉంటాం. వీళ్లేమో ఈ సలహాలు ఇస్తుంటారు. ఈ లోపు ఇంకొకటేదో ఎక్కడ మర్చిపోతామో అని మన భయం. ఆ కోపంలో అరిచేస్తాం. వాళ్లేమో చిన్నబుచ్చుకుంటారు. పాపం వాళ్ల కోణంలో ఆలోచించండి. పనులు, మొబైల్ అంటూ మనకు బోలెడు వ్యాపకాలు. మరి వారికో? జ్ఞాపకాలు నెమరేసు కోవడమే ఈ వయసులో వారికి నచ్చిన పని. కాబట్టి, వాళ్లతో రోజూ కొద్దిసేపు మాట కలపండి. చెప్పేవన్నీ వినండి. సాయం చేయాలనుకుంటే చిన్నచిన్నవి అప్పజెప్పండి సంతోషంగా చేస్తారు. మీకూ బోలెడు విషయాలు తెలుస్తాయి.

✦ సమయానికి బోజనం. దుస్తులు.. ఇవికాదు వీళ్లు కోరుకునేది. ఓ చిరునవ్వు, ఆత్మీయ స్పర్శ మాట్లాడేప్పుడు వాళ్ల చేతుల్ని చేతులోకి తీసుకోవడం, ఆత్మీయ ఆలింగనం.. తెలియని భరోసానిస్తాయి.

ఆసలే కాస్త వయసు పైబడ్డాక ముసలి వయసులో ఒంటరి భావన వచ్చేస్తుంది. ఇలా చేస్తూ ఉండండి. అంతకు మించిన ఆనందం కోరుకోరు.

✦. ఎన్నిసార్లు చెప్పినా మర్చిపోతారు. పదే పదే గుర్తు చేయడం మనికీ చిరాకే కానీ వయసు పెరిగేకొద్దీ జ్ఞాపకశక్తి తగ్గడం సర్వసాధారణం. చిన్నచిన్న ఆటలు వాళ్లతో కలిపి ఆడండి. నిర్ణీత వేళలు పెట్టి, అదే సమయానికి భోజనం,మందులు అందివ్వండి. వాళ్లకీఅలవాటు అవుతుంది. మతిమరపూ దరి చేరదు. చిన్న చిన్నవే కదూ.. పెద్ద సమయమూ తీసుకోదు. ప్రయత్నిద్దామా మరి.. ఈ కొద్దిప్రేమకే పసివాళ్లలా ఎంత సంబరపడతారో ! ❑

# రవ్వ పూరీలు

మనలో చాలామందికి చపాతీల కంటే పూరీలు మరీ మరీ ఇష్టం కదూ. ఎప్పుడూ చేసే గోధుమపిండి పూరీలకు భిన్నంగా రవ్వపూరీలు చేద్దాం. అందుకోసం ఉప్మారవ్వ పావుకిలో, కొన్ని నీళ్లు, నాలుగు బంగాళదుంపలు, అల్లం పేస్టు, పచ్చిమిర్చి ముద్ద ముప్పావు. చెంచా చొప్పున, కొత్తిమీర తరుగు పావు కప్పు, ఉప్పు రుచికి సరి పోతుంది, వాము అర చెంచా, జీలకర్ర, నల్ల జీలకర్ర కారం చెంచా చొప్పున, గోధుపిండి కప్పు, నూనె వేయించేందుకు సరిపడా తీసుకోవాలి.



బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీయాలి. ఉప్మారవ్వ మునిగేదాకా నీళ్లు పోసి పావుగంట పక్క మరిగించాలి. ఒక వెడల్పాటి పాత్రలో బంగాళ దుంపలను మెత్తగా చిదమాలి. అందులో ఒక చెంచా నూనె ఉప్పు, అల్లం పేస్టు, పచ్చిమిర్చి ముద్ద, వాము, జీలకర్ర, నల్ల జీలకర్ర, కారం, గోధుమపిండి వేసి కలపాలి. ఓ అరగంట పండిని నానబెట్టి, తర్వాత పూరీలు చేసుకోవాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటికి బంగాళ దుంప లేదా టొమాటో కూడా సూపర్ కాంబినేషన్ అల్లం మిర్చి వేయడం వల్ల కూర లేకున్నా టేస్టీగా ఉంటాయంటే అతిశయం కాదు నచ్చితే మీరూ చేసి చూడండి. ❑

# ఉప్పు మితిమీరితే..



ఏ వంటకాల్లోనైనా సరే ఉప్పు, కారం సరిగ్గా ఉంటేనే దాని రుచి పెరుగుతుంది. మన జిహ్వాకూ రుచిస్తుంది. అయితే కొంతమంది వీటి డోసు పెంచి వాడుతుంటారు. ఈ క్రమంలో ఉప్పు మితిమీరితే మాత్రం బిపి, హైపర్‌టెన్షన్, మూత్ర పిండాలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఉప్పును తగ్గించుకు నేందుకు కొన్ని చిట్కాలను, ప్రత్యామ్నాయ మార్గాలను పాటించమంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందామా..

✱ జామ పండు, పచ్చి మామిడి కాయ, మొక్కజొన్న వంటి వాటిపై ఉప్పు చల్లుకొని తినడం చాలా మందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకు బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలకు ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, ఒరెగానో.. వంటివి ఉపయోగించుకోవచ్చు. తద్వారా ఉప్పును తగ్గించుకోవచ్చు.

✱ కూరలు వండుకునేటప్పుడు చాలా మంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత.. దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.

**సాస్‌లు, నిల్వ పచ్చళ్లు..** మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం బాగా తగ్గించాలి.

**పెరుగు, సలాడ్స్, పండ్లు..** వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. తద్వారా వాటిలోని అసలు రుచి తెలుస్తుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్నవాళ్లమవుతాం.

✱ ఉప్పు ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయులు పెరుగుతాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గించుకోవాలి.

✱. చాలామందికి డైనింగ్ టేబుల్పై ఉప్పు డబ్బా ఉంచడం అలవాటు. అలాగే కొంతమంది తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. ఒకవేళ ఇప్పటికే బిపి, హైపర్‌టెన్షన్, గుండె సంబంధిత సమస్యలు.. ఉన్నట్లయితే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎంత మోతాదులో తీసుకోవచ్చో సూచిస్తారు. ❑

# అమ్మయ్యాక అందంగా ..



అమ్మతనం మనలో ఎన్నో మార్పులు తీసుకొస్తుంది. ఈ దశలో అటు శారీరకంగానే కాదు.. ఇటు సౌందర్య పరంగానూ పలు మార్పులు రావడం గమనించచ్చు. ముఖ్యంగా ముఖంపై మొటిమలు- మచ్చలు, చర్మంపై పిగ్మెంటేషన్-స్ట్రెచ్ మార్క్స్, విపరీతంగా జుట్టురాలిపోవడం.. ఇలా కొత్తగా తల్లైన వారు అందం పరంగా వివిధ రకాల సమస్యల్ని ఎదుర్కొంటుంటారు. బిడ్డ పుట్టాక తల్లుల శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్. వంటి హార్మోన్ల స్థాయులు ఒక్కసారిగా పడిపోవడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు. అలాగని ఈ సమస్యల్ని పరిష్కరించుకోలేమా అంటే.. అందుకు చిన్న చిన్న చిట్కాలను పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఎలాంటి సమస్యలొస్తాయంటే..**

◆ గర్భిణిగా ఉన్న సమయంలో హార్మోన్ల స్థాయుల్లో పెరుగుదల కారణంగా జుట్టు రాలడం తగ్గిపోతుంది. అదే డెలివరీ తర్వాత హార్మోన్ల స్థాయులు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడం/ తగ్గుదాల వల్ల జుట్టు రాలడం అధికమవుతుంది. అయితే ఇది తాత్కాలికమే అని మహా అయితే 6-12 నెలల పాటు ఈ సమస్య ఎక్కువగా ఉండచ్చంటున్నారు.

◆ ప్రసమం తర్వాత హార్మోన్లలో మార్పులు, ఒత్తిడి, అలసట.. వంటివన్నీ ముఖంపై మొటిమలు రావడానికి కారణమవుతాయి. ముఖ్యంగా ఈ దశలో ప్రొజెస్టరాన్ హార్మోన్ స్థాయుల్లో వచ్చే మార్పుల వల్ల సెబేషియస్ గ్రంథులు ఎక్కువ నూనెల్ని విడుదల చేస్తాయి. తద్వారా ముఖంపై మొటిమలు, వాటి తాలూకు మచ్చలు ఏర్పడుతుంటాయి.

◆. ప్రసవం తర్వాత సౌందర్యపరంగా వచ్చే మరో సమస్య పిగ్మెంటేషన్/మెలస్మా. ఈ క్రమంలో చర్మంపై నల్లటి ప్యాచుల్లాంటి మచ్చలు ఏర్పడడం గమనించచ్చు.

◆ ఇక బిడ్డ పుట్టాక నిద్రలేమి, హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, విపరీతమైన అలసట.. వంటివన్నీ కళ్లు ఉబ్బడం, కళ్లకింది నల్లటి వలయాలు ఏర్పడడం.. వంటి సమస్యలకు దారితీస్తాయి.



**.. ఈ చిట్కాలతో తిరిగి అందంగా...**

ప్రసవానంతరం ఎదురయ్యే మొటిమల సమస్యను దూరం చేసుకోవలంటే రోజుకు రెడుసార్లు గాఢత తక్కువగా ఉండే క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు నిపుణులు. ఇక ఇలాంటి వారు ఉపయోగించే ఫేస్‌ప్యాక్స్‌లో కలబంద, యూకలిప్టస్ ఆయిల్. వంటి పదార్థాలను చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. అంతేకాదు.. బయటికి వెళ్లేటప్పుడు మాయిశ్చరైజర్ రాసుకోవడం తప్పనిసరి. అది కూడా ఆయిల్ రహితమైనదై ఉండాలన్న విషయం గుర్తుపెట్టుకోండి.

◆ పిగెమంటేషన్ సమస్యను తొలగించుకోవడానికి ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకమైన మాయిశ్చరైజర్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని నిపుణుల సలహా మేరకు వాడితే సరి. అలాగే పసుపు నిమ్మరసం, కలబంద గుజ్జు, బంగాళాదుపం, కమలాఫలం తొక్కలపొడి.. వంటివి మీరువాడే ఫేస్‌ప్యాక్స్‌లో చేర్చుకున్నా చక్కటి ఫలితం ఉంటుంది.

◆ ఇక కంటి అలసటను, కళ్ల కింద నల్లటి వలయాలను దూరం చేసుకోవడానికి సమయం దొరికినప్పుడల్లా విశ్రాంతి తీసుకోవడం ఒక్కటే మార్గం. ఈ క్రమంలో పాపాయి పడుకున్నప్పుడే మీరూ నిద్రకు ఉపక్రమించేలా చూసుకోండి. అలాగే నిపుణుల సలహా మేరకు ఐ క్రీమ్‌ని కూడా వాడచ్చు.◆ క్రీమ్స్/ ఆయిల్స్‌తో పాటు చక్కటి పోషకాహారం, బ్రిస్క్, వాక్-యోగా వంటి తేలికపాటి వ్యాయామాలు. ఈ మార్క్స్‌ని తొలగించడంలో కొంతవరకు సహాయపడచ్చని చెబుతున్నారు. ◆ ఇక ఇంట్లో తయారుచేసుకున్న స్క్రబ్‌తో వారానికోసారి చర్మాన్ని మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కూడా ప్రసవానంతర సౌందర్యాన్ని తిరిగి పొందచ్చు. ఇలా చేయడం వల్ల పొలుసులుగా మారిన చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. మొటిమలు-మచ్చలు.. వంటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. ❑

# వారాహిదేవి

వారాహిదేవి హిందూ మత నమ్మకాల ప్రకారం అమ్మవారి శక్తి రూపాలలో ఒకటి. ఈమెను సప్త మాతృకలలో ఒకామెగా, దశమహావిద్యలలో ఒకామెగా కొలుస్తారు. ఈమె వరాహ(పంది) ముఖం కలిగి ఉంటుంది. ఈమెను లక్ష్మీదేవిస్వరూపంగా కూడా కొందరు కొలుస్తారు. లక్ష్మీదేవి రూపంగా కొలిచేప్పుడు ఈమెను మనిషి రూపంలో పూజిస్తారు. ఈమె వరాహ స్వామి నేపాల్లో ఈమెను బారాహి అంటారు. వారాహిదేవిని శైవులు, వైష్ణవులు, శాక్తేయులు పూజిస్తారు. ఈమెను సమాచారం పాటించే భక్తులు రాత్రిపూటల తాంత్రిక పద్ధతులలో పూజిస్తారు. బౌద్ధ మతం వారు కొలిచే వజ్ర వారాహి, మరీచి ఈమె ప్రతిరూపలే అని ఒక నమ్మిక ఉంది. మార్కండేయ పురాణంలోని దేవీ మహాత్మ్యంలో శుంభ నిశుంభ వధ కథ ప్రకారం దేవుళ్ళ శరీరాల నుండి వారి స్త్రీ రూప శక్తులు ఉద్భవిస్తాయి. శివుడి నుండి శివాని, విష్ణువు నుండి వైష్ణవి, బ్రహ్మ నుండి బ్రహ్మాణి ఇలా వరాహ స్వామి నుండి వారాహి ఉద్భవిస్తుంది. వారాహి వరాహ (పంది) రూపంలో చేతిలో చక్రం, ఖడ్గంతో వర్ణించబడి ఉంది. దేవీ మహాత్మ్యంలోని తరువాత జరిగిన కథ ప్రకారం రక్తబీజుడనే రాక్షసుడి సంహారం కోసం దుర్గాదేవి తన దేహం నుండి మాతృకలను సృష్టిస్తుంది. అలా పుట్టుకొచ్చిన మాతృకలతో రాక్షసుడిని, అతని సేనను సంహరిస్తుంది. శుంబుడు దుర్గాదేవిని ద్వంద్వ యుద్ధం కోసం రమ్మని సవాలు చేస్తే, ఆమె తిరిగి మాతృకలను తనలో ఇముడ్చుకుని రాక్షసుడ్ని సంహరిస్తుంది. వామన పురాణాల ప్రకారం మాతృకలు అమ్మవారి రూపమైన చండిక నుండి ఉద్భవిస్తారు. వీపు భాగం నుండి వారాహి పుడుతుంది. మార్కండేయ పురాణం ప్రకారం వారాహి వరాలనిచ్చే తల్లి, వివిధ దిక్కులను మాతృకలు కాస్తారు అని చెప్పే స్తోత్రంలో ఈమె కాచేది ఉత్తర దిక్కును, ఇదే పురాణంలో ఈమె గేదెను వాహనంగా చేసుకుందని తెలపబడి ఉంది. దేవీ భాగవత పురాణం ప్రకారం వారాహిని, ఇతర మాతృకలతో పాటుగా, అమ్మవారు సృష్టించారు. అమ్మవారు దేవతలను రక్షించేందుకు ఈ మాతృకలున్నారని తెలుపుతుంది. రక్తబీజుడి కథలో ఈమె వరాహ రూపంలో శవంపై కూర్చొని ఉండి తన దంతాలతో రాక్షస సంహారం కావిస్తుంది. ❑

ఆధ్యాత్మికం

# మీట నొక్కితే చాలు !

**బియ్యం, పప్పులు లాంటివి ఎంత జాగ్రత్తగా పదిలపరచినా పురుగు చేరుతుంది.** కొన్నిసార్లు బూజుపడుతుంది కూడా. అందుకు ముఖ్య కారణం. తడి చేత్తో కొలత డబ్బాను పట్టుకోవడం. చెయ్యి తుడుచుకున్నాం కదా అనుకుంటాం కానీ.. మిగిలి ఉన్న అతి కొద్ది చెమ్మ వల్ల కూడా పదార్థాలు పడైపోతాయి. మనకు అందుబాటులోకి వచ్చిన 'రొటేటింగ్ రైస్ డిస్పెన్సర్' అలాంటి ఇబ్బందులను తొలగిస్తుంది. ఇందులో కింది భాగంలోని పెద్ద అరలో బియ్యం, పైనున్న చిన్న అరల్లో కందిపప్పు, మినప్పప్పు, రవ్వ లాంటివి నిలువచేయవచ్చు. మీట తిప్పితే చాలు. కావాలనుకున్నది పంపులోంచి నీళ్లలా వచ్చేస్తుంది. చుట్టూ తిరిగే వీలు ఉండటానికి అవసరమైన అర ఎదురుగా వచ్చేట్లు తిప్పి, కావలసినంత పట్టుకుని మీట ఆపితే సరిపోతుంది. గాలి చొరబడక పోవడమే కాదు, వాటర్ ఫ్రైఫ్, డస్ట్ ప్రూఫ్ ఉండంతో పదార్థాలు తాజాగా ఉంటాయి. నాణ్యమైన ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌తో తయారయ్యింది కనుక ఆరోగ్య సమస్యలు రావు, పర్యావరణానికీ నష్టం లేదు. ❑





# సెమీస్‌కు భాంబ్రీ-రాబర్ట్ జోడీ

## బ్రెజిలియన్‌పై వరుస సెట్లలో విజయం

**న్యూఢిల్లీ:** స్పెయిన్‌లోని మల్లోర్కాలో జరిగిన ఛాంపియన్‌షిప్స్-2025, ఎటిపి 250 ఈవెంట్‌లో భారత్‌కు చెందిన యుకీ భాంబ్రీ మరియు అతని అమెరికన్ భాగస్వామి రాబర్ట్ గాల్లోవే దూసుకుపోయారు. స్పెయిన్‌లోని మల్లోర్కాలో 69 నిమిషాల పాటు జరిగిన క్వార్టర్ ఫైనల్ పోరులో భాంబ్రి మరియు గాల్లోవే 6-2, 6-3 తేడాతో బ్రెజిలియన్ జంట రాఫెల్ మాటోస్ మరియు మార్సెలో మెలోపై వరుస సెట్లలో విజయం సాధించారు. నాల్గవ సీడ్ ఇండో అమెరికన్ జంట ప్రారంభం నుండే జోన్‌లో ఉన్నారు. అలాగే నాల్గవ గేమ్‌లో సర్వీస్‌ను బ్రేక్ చేసి మొదటి సెట్‌లో 3-1 ఆధిక్యాన్ని తెరిచారు. ఎనిమిదో గేమ్‌లో మరోసారి బ్రేక్ వేసి 32 నిమిషాల్లో 6-2 తేడాతో మొదటి సెట్‌ను చేజిక్కించుకున్న భాంబ్రీ-గాలోవే అడిగిన ప్రశ్నలకు మాటోస్ మరియు మెలో వద్ద సమాధానాలు లేవు. రెండవ సెట్‌లో బ్రెజిలియన్ జంట మెరుగైన పోరాటాన్ని ప్రదర్శించింది కానీ ఎనిమిదో గేమ్‌లో భాంబ్రీగాలోవే గోల్ చేసి, బ్రేక్ పాయింట్‌ను గెలుచుకుని 5-3 ఆధిక్యాన్ని తెరిచింది. ఆ తర్వాత తొమ్మిదవ గేమ్‌లో ఇండో-అమెరికన్ ద్వయం తమ సొంత సర్వీస్‌ను నిలబెట్టుకుని మ్యాచ్‌ను ముగించి సెమీఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. అంతకుముందు, భాంబ్రి-గాలోవే జంట గ్రెగోయిర్ జాక్ మరియు అలెగ్జాండ్రే ముల్లర్‌పై జరిగిన తొలి రౌండ్‌లో 6-3, 6-3 తేడాతో విజయం సాధించి పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది.



# షూటింగ్ ట్రయల్స్‌లో సమ్రా అనీష్ భన్వాలా గెలుపు

**న్యూఢిల్లీ:** త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పురుషుల మరియు 50 మీటర్ల 3 పొజిషన్ల ఈవెంట్లలో ఒలింపియన్లు అనిష్ భన్వాలా మరియు సిఫ్ట్ కౌర్ సమ్రా నేషనల్ సెలక్షన్ ట్రయల్స్ (టి3)ను గెలుచుకున్నారు. డెహ్రాడూన్‌లోని మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీలో జరిగిన ఫైనల్స్‌లో అనిష్ 33 పాయింట్లు సాధించాడు, తన రాష్ట్ర సహచరుడు ఆదర్శ్ సింగ్ కంటే నాలుగు మెరుగ్గా ఉండి రెండవ స్థానంలో నిలిచాడు. నేవీకి చెందిన ప్రదీప్ సింగ్ షెకావత్ 23 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు, అనిష్ స్టేజ్ 1లో 293 పాయింట్లు సాధించి మొత్తం 582-21నతో మొదటి స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించిన తర్వాత, క్వాలిఫికేషన్ స్టేజ్ 2లో 289 పాయింట్లు జోడించాడు. ప్రదీప్ 581-17న (290,291) స్కోరుతో రెండవ స్థానంలో నిలిచాడు, గుర్మీత్ సింగ్ 579-15న (289,290) స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. హర్సిమార్ సింగ్ రత్తా (577-21న), నీరజ్ కుమార్ (576-16న), మరియు ఆదర్శ్ సింగ్ (574-23న) టాప్ సిక్స్‌ను పూర్తి చేశారు. కాగా సిఫ్ట్ కౌర్ సమ్రా, 50 మీటర్ల 3 పొజిషన్స్ మహిళల ఫైనల్స్‌లో 467.3 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచి తన క్లాస్‌ను ప్రదర్శించింది, ఇది 456.9 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచిన ఆకృతి దహియా కంటే 10.4 పాయింట్లు మెరుగ్గా ఉంది. క్వాలిఫికేషన్‌లో 592 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచిన ఆషి చౌక్సీ 443.9 స్కోరుతో మూడో స్థానంలో నిలిచింది, ముందు వరుసలో సిఫ్ట్ 591 స్కోరుతో నిలిచింది. ఆకృతి 588 స్కోరుతో మూడో స్థానంలో నిలవగా, మెహులీ ఘోష్ (588), ఆయుషి పొద్దర్ (587), విదర్శ కె. వినోద్ (586), వంశిక షా (585), నిశ్చల్ సింగ్ (585) టాప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

## ఇంగ్లండ్ రెండో టెస్టుకు టీమిండియాలో

# కీలక మార్పులు


## మరో ఇద్దరు ప్లేయర్లకు ఛాన్స్.. ఇప్పటికే స్టార్ రాణా ఔట్







**న్యూఢిల్లీ:** ఐదు టెస్టు మ్యాచ్‌లు సుదీర్ఘ సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్ వెళ్లిన యంగ్ టీమిండియాకు తొలి మ్యాచ్‌లోనే ఊహించని షాక్ తగిలింది. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించినప్పటికీ తొలి టెస్టులో గిల్ సేన ఓటమి పాలైంది. తొలి టెస్టులో జట్టు కూర్పుసరిగా లేదని, అందుకే భారత్ జట్టు ఓడిపోయిందని పలువురు మాజీ క్రికెటర్లు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో జులై 2 నుంచి ఇంగ్లాండ్‌తో జరిగే రెండో టెస్టుకోసం భారత్ జట్టులో కీలక మార్పులు చేసేందుకు టీమిండియా మేనేజ్‌మెంట్ కసరత్తు మొదలు పెట్టింది. తొలి మ్యాచ్‌లో ఫెయిలైన శార్దూల్ ఠాకూర్ స్థానంలో చైనామాన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలనే ఆలోచన చేస్తోంది. తొలి టెస్టులో శార్దూల్‌ను ఆడించాలన్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిర్ణయాన్ని చీఫ్ కోచ్ గౌతమ్ గంభీర్ సమర్థించినా, రెండో టెస్టు జట్టు ఎంపికపై పెద్దగా స్పందించలేదు. మరోవైపు తొలి టెస్టులో నలుగురు పేసర్లతో ఆడటంపై విమర్శలొస్తున్నాయి. అయితే రెండో టెస్టు జరిగే బర్మింగ్ హోమ్ పిచ్ స్పిన్నర్లకు బాగా సహకరిస్తుంది. దీంతో జడేజాతో పాటు కుల్దీప్ కూడా ఉంచే అవకాశం ఉంది. తొలి టెస్టులో కుల్దీప్ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని భారత్ క్రికెట్ బోర్డులో అభిప్రాయం వ్యక్తమవుతోంది. రెండో టెస్టులో కుల్దీప్‌ను ఆడించాలని, అవసరమైతే నితీశ్‌ను కూడా తీసుకునే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియాలో నితీశ్ బాగా ఆడాడు. తొలి టెస్టులోనే ఆడిస్తే బాగుండేది. ఇంగ్లాండ్ లో ఆడేటప్పుడు నాణ్యమైన బౌలర్లే ఉండాలని, అందులో ఇద్దరు స్పిన్నర్లు ముఖ్యంగా నితీశ్ తప్పనిసరిగా ఉండాలని బోర్డు మెజార్టీ సభ్యుల్లో వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ దిశగా చర్యలు చేపట్టనుంది. ఇంగ్లండ్‌తో ఓటమి తర్వాత ఇప్పటికే ఓ స్టార్ పేసర్‌ను ఇంగ్లాండ్ నుంచి ఇండియాకు రిటన్ పంపించింది. తొలి టెస్ట్‌లో ఓడిపోయిన మరుసటి రోజు పేసర్ హర్షిత్ రాణాను జట్టు నుంచి విడుదల చేసినట్లు సమాచారం. మొదటి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు పడగొట్టి మంచి ప్రదర్శన ఇచ్చాడు, కానీ రెండవ ఇన్నింగ్స్‌లో, తరువాతి టెస్ట్‌లో అదే స్థాయి ప్రదర్శన చేయలేకపోయాడు.



## తొలి టెస్టులో ఆస్ట్రేలియా

# 123 రన్స్ ఆధిక్యం

### స్పష్టమైన క్యాచ్ అయినా నాటౌట్.. అంపైర్ నిర్ణయం వివాదాస్పదం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ తొలి రోజున ఒక వివాదాస్పద నిర్ణయం జరిగింది. బార్బడోస్‌లో గురువారం జరిగిన మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ ఆడ్రియన్ హోల్డ్‌స్టాక్ తీసుకున్న నిర్ణయం వల్ల షమర్ జోసెఫ్ ఐదు వికెట్లు పడగొట్టాడు. వెస్టిండీస్ ఫీల్డర్లు కూడా చాలా క్యాచ్‌లు వదులుకున్నారు. జోసెఫ్ ఆస్ట్రేలియా టాప్ ఆర్డర్‌ను కుదిపేశాడు. ట్రావిస్ హెడ్‌పై అప్పీల్‌పై, అంపైర్ నితిన్ మీనన్ అతన్ని అవుట్ ఇవ్వలేదు, కానీ థర్డ్ అంపైర్ కూడా బ్యాట్స్‌మన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చాడు. తరువాత, జోసెఫ్ సహచరుడు జేడెన్ సీల్స్ ఐదు వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి ప్రతిస్పందనగా, గురువారం రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ 57 పరుగులకు 4 వికెట్లు కోల్పోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి రోజున షమర్ జోసెఫ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. అతను ట్రావిస్ హెడ్‌కు బంతిని వేశాడు. బంతి బ్యాట్‌కు తగిలిందా లేదా అనే దానిపై వివాదం నెలకొంది. అంపైర్ నితిన్ మీనన్ హెడ్ బంతిని తాకినట్లు భావించాడు. కాబట్టి అతను థర్డ్ అంపైర్ సహాయం కోరాడు. అల్ట్రాఎడ్జ్ టెక్నాలజీ బంతి హెడ్ బ్యాట్‌ను తాకినట్లు చూపించింది. కానీ బంతి నేరుగా వికెట్ కీపర్ షాయ్ హోప్ చేతుల్లోకి వెళ్లిందా లేదా అనేది స్పష్టంగా లేదు. ఒక రీప్లేలో బంతి నేలను తాకినట్లు చూపించింది. రెండవ రీప్లే స్పష్టంగా లేదు. థర్డ్ అంపైర్ అడ్రియన్ హోల్డ్‌స్టాక్ చాలా సమయం తీసుకున్నాడు. తర్వాత అతను హెడ్‌ను అవుట్ ఇవ్వలేదు. బంతి నేరుగా హోప్ చేతుల్లోకి వెళ్లిందని నిరూపించడానికి తన వద్ద తగినంత ఆధారాలు లేవని ప్రకటించాడు.

## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో..

# భారత్ చేతిలో పాక్ ఓటమి

### స్వర్ణం గెలుచుకున్న అభయ్ జోడీ

### మరో రెండు ఈవెంట్స్‌లోనూ స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ఆసియా స్క్వాష్ డబుల్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ చారిత్రాత్మక ప్రదర్శన ఇచ్చింది, పురుషులు, మహిళలు మరియు మిక్స్‌డ్ డబుల్స్ విభాగాలలో మూడు టైటిళ్లను గెలుచుకుంది. ఈ డబుల్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ చేతిలో పాకిస్థాన్ మట్టికరిచింది. ఉత్కంఠ భరితంగా జరిగిన డబుల్స్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్‌కు చెందిన అభయ్‌సింగ్, వేలవన్ సేధిల్‌కుమార్ పురుషుల డబుల్స్ ఫైనల్లో పాకిస్థాన్‌కు చెందిన నూర్ జమాన్, నాసిర్ ఇక్బాల్ జోడీపై విజయం సాధించి ప్రతిష్టాత్మక స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఇక్బాల్‌ను మూడు గ్రిప్పింగ్ గేమ్‌లలో ఓడించారు. అభయ్, సేధిల్ హై వోల్టేజ్ ఘర్షణలో పురుషుల డబుల్స్ ఫైనల్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకున్నారు. తొలి సెట్‌ను 9-11 తేడాతో కోల్పోయిన తర్వాత, భారత జట్టు తిరిగి పుంజుకుని తదుపరి రెండు గేమ్‌లలో 11-5, 11-5 తేడాతో ఆధిపత్యం చెలాయించి కైవసం చేసుకుంది. మహిళల జట్టులో, టీనేజర్ అనహత్ సింగ్ మరియు అనుభవజ్ఞురాలు జోష్నా చినప్ప కలిసి మలేషియాకు చెందిన ఐనా అమానీ మరియు యీ జిన్ యింగ్‌పై నాటకీయ పునరాగమన విజయాన్ని సాధించారు. మొదటి గేమ్‌ను 8-11తో కోల్పోయిన తర్వాత, భారత జంట 11-9తో గెలిచి, 11-10తో నిర్ణయాత్మక స్థానాన్ని కైవసం చేసుకుంది. 16 ఏళ్ల అనాహత్‌కు ఈ విజయం ఒక మైలురాయిగా నిలిచింది. అయితే జోష్న భారతదేశపు అత్యుత్తమ స్క్వాష్ క్రీడాకారిణులలో ఒకరిగా తన చారిత్రాత్మక వారసత్వాన్ని మరింతగా పెంచుకుంటూనే ఉంది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో భారతదేశం యొక్క స్వర్ణ పరుగు కొనసాగింది, అక్కడ అనహత్ సింగ్ మరియు అభయ్ సింగ్ జతకట్టి తమ మలేషియా ప్రత్యర్థులను వరుస గేమ్‌లలో 2-0 తేడాతో ఓడించారు.

# వాణిజ్యం

# భారత్‌కు చైనా ఎరువుల ఎగుమతులు నిలిపివేత

**న్యూఢిల్లీ, జూన్ 26:** వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే దేశాల్లో కీలకంగా ఉన్న చైనా, భారత్‌కు ఎగుమతులు నిలిపివేసి.. ఇతర దేశాలకు సరఫరా చేస్తూనే ఉండటం గమనార్హం. భారత్ తన అవసరాల కోసం దాదాపు 80 శాతం ఎరువులను చైనా నుంచి దిగుమతి చేసుకుంటోంది. గత నాలుగు నుంచి ఐదు సంవత్సరాలుగా చైనా ప్రత్యేక ఎరువుల సరఫరాను భారత్‌కు తగ్గిస్తూ వస్తోంది. ఈసారి మాత్రం పూర్తిగా నిలిపివేసింది. అని సోల్యుబుల్ ఫెర్టిలైజర్ ఇండస్ట్రీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజీబ్ చక్రబర్తి తెలిపారు. ఇదిలా ఉండగా, చైనా, భారత్ మధ్య సరిహద్దు వివాదాలు, పాకిస్థాన్‌కు మద్దతు వంటి కారణాల వల్ల డ్రాగన్ ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల భారత దేశంలో పంట దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే చైనా ప్రభుత్వం భారత్‌కు ఎగుమతులను నిలిపివేయడానికి వివిధ విధానాలను ఉపయోగిస్తోంది. ఫ్యాక్టరీల నుంచి బయటకు వెళ్లే ప్రతి వస్తువును చైనా తనిఖీ చేస్తుంది. భారత్‌కు పంపాల్సిన సరుకులను తనిఖీ చేయడం లేదు. ఎటువంటి బహిరంగ నిషేధం విధించకుండానే ఎగుమతులను నిరోధించడానికి వివిధ విధానాలను ఉపయోగిస్తున్నారు అని ఈ విషయం గురించి తెలిసిన వ్యక్తులు తెలిపారు. భారత్‌తో సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు అనుమతి తప్పనిసరి చేసింది కేంద్ర ప్రభుత్వం. దీనికి ప్రతిస్పందనగా చైనా ఈచర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఇరు దేశాల మధ్య గత ఐదేళ్లలోసరిహద్దు వివాదాలుపెరిగాయి. పాకిస్థాన్‌కు డ్రాగన్ మద్దతు ఇవ్వడం కూడా ఉద్రిక్తతలను పెంచింది. అధిక నాణ్యతగల పంటల పెరుగుదల దశల్లో వాటి ప్రత్యేక అవసరాలను తీర్చడం, దిగుబడిని పెంచేందుకు ఉపయోగపడతాయి. అంతేకాకుండా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. కంట్రోల్డ్ లీజ్ మెకానిజంల ద్వారా పోషకాల వినియోగసామర్థ్యాన్ని పెంచుతాయి. పర్యావరణ సంబంధిత ఆందోళనలకు కూడా పరిష్కారంగా ఉంటాయి.



# టూవీలర్లపై టోల్‌ట్యాక్స్ లేదు: కేంద్ర మంత్రి గడ్కరీ




**న్యూఢిల్లీ,జూన్ 26:** జాతీయ రహదారులపై ఉన్న టోల్‌ప్లాజాలవద్ద ఇకపై టూవీలర్లకు టోల్‌టాక్స్ ఉంటుందన్న వార్తలపై కేంద్ర రవాణా హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ప్రస్తుతం కార్లనుంచి భారీ వాహనాలవరకూ మాత్రమే టోల్‌ఫీజులు చెల్లిస్తున్నారు. ద్విచక్రవాహనాలకు, ఆటోలకు మాత్రం టోల్‌ఫీజులేదు. ఇకపై హైవేలపై వచ్చే టూవీలర్లు టోల్‌ఫీజు కట్టేవిధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, జులై 15వ తేదీనుంచే ఈనిబంధన అమలుకు తెస్తున్నారంటూ వార్తలు వెలువడటంతో ఆందోళన మొదలయింది. ఈ ప్రచారంపై కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ స్పందించారు. ఈవార్తల్లో నిజంలేదని, ప్రస్తుతం టూవీలర్లకు టోల్‌టాక్స్ వసూలు అన్న వార్తల ప్రతిపాదన ఏదీ కూడా ఇప్పటివరకూ లేదని, అవి పుకార్లు మాత్రమేనని స్పష్టంచేసారు. టూవీలర్లకు ట్యాక్స్ మినహాయింపు ఎప్పటిలాగే కొనసాగుతుందని గడ్కరీ స్పష్టంచేసారు. ద్విచక్ర వాహనం కొన్నప్పుడు, ఆ సమ యంలో టోల్ పన్నువసూలు చేయబడుతుంది. అంటే దీని అర్థం ద్విచక్ర వాహనాలు జాతీయ రహదారిపై టోల్ ప్లాజానుండి వెళ్ళినప్పుడు వారి నుండి టోల్ పన్ను వసూలు చేయదు. జాతీయ రహదారిపై నాలుగు చక్రాల వాహనాలు లేదా అంతకంటే ఎక్కువ వాహనాల నుండి మాత్రమే టోల్ పన్ను వసూలు చేయబడుతుంది. దేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మొత్తం 1057 ఎన్‌హెచ్‌ఎఐ టోల్‌లు ఉన్నాయి. వీటిలో దాదాపు 78 టోల్‌లు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. బీహార్‌లో 33 జాతీయ రహదారి టోల్‌లు ఉండగా, ఉత్తరప్రదేశ్‌లో 123 టోల్ ప్లాజాలు ఉన్నాయి. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల టోల్ కు సంబంధించి కొత్త పథకాన్ని ప్రకటించారు. దీంతో ఫాస్ట్ ట్యాగ్ ఆధారిత అన్యువల్ టోల్ పాస్ స్కీం ప్రవేశపెట్టారు. ఈ పథకం ఆగస్టు 15 నుండి ప్రారంభ మవుతుంది. ఈ పాస్ ధర రూ. 3000 ఇంకా 200 ప్రయాణాలు చేయవచ్చు. ఎన్‌హెచ్‌ఎఐ అలాగే ఎన్ఇ టోల్ ప్లాజాల లో మాత్రమే చెల్లుతుంది. అయితే ప్రచారంలోకి వచ్చిన టూవీలర్లకు టోల్‌ఫీజు అన్న అంశాన్ని మాత్రం కేంద్ర మంత్రి గడ్కరీ కొట్టివేసారు.

# రూ.20లక్షల కోట్లు మార్కెట్ క్యాప్ దాటేసిన రిలయన్స్!

**ముంబయి, జూన్ 26:** రియలన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువలు ఒక్కసారిగా రెండుశాతం పెరిగాయి. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక్కసారిగా ఇంట్రాడేలో 1496.8 రూపాయలకు షేరు ధర పలికింది. దీనితో ఒక్కసారిగా 20 లక్షలకోట్లు మూలధన విలువ దాటేసినట్లు కంపెనీ ప్రకటించింది. గతేడాది సెప్టెంబరు 27వ తేదీ తర్వాత మళ్లీ 20 లక్షల కోట్ల ఒపాయలు దాటడం ఇదే మొదటిసారి. మధ్యాహ్నం సమయానికి మార్కెట్ టర్నోవర్‌ను చూస్తే 20,25,540.5 కోట్లుగా ఉంది. రిల్‌షేర్ల ధరలు 2.01 శాతం పెరిగి 1496.8 రూపాయలకు చేరింది. బిఎస్ఇ సెన్సెక్స్ కూడా 1.03 శాతంపెరిగి 83,708.71 పాయింట్లను నమోదుచేసింది. 52 వారాల గరిష్టం ధరలు రిల్‌పరంగా చూస్తే 1608.95 రూపాయలుగా ఉంది. అలాగే 52 వారాల కనిష్టం చూస్తే 1115.55 రూపాయలుగా ఉంది. ఏడాదికాలంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లధరలు నాలుగుశాతం నష్టపోయాయి. అయితే ఏడాదికాలంలో సెన్సెక్స్ మాత్రం ఐదుశాతం పెరిగింది. కంపెనీ ఛైర్మన్ ముకేష్ అంబాని ముందురోజు మాట్లాడుతూ కొత్త వృద్ధిదశలోకి వస్తోందని, కృత్రిమమేధ, డీప్ టెక్నాలజీలు ఆధారిత వృద్ధి నమోదవుతోందని చెప్పారు. ఇకపై టెలికాం, ఇంధన రంగాల్లో కూడా విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసారు. అంతేకాకుండా కంపెనీ ఇప్పటికే 5జి ఇన్‌ఫ్రా వ్యవస్థను ఇన్‌హౌస్‌గానే ఏర్పాటుచేసుకుందన్నారు. రిలయన్స్ హైరిస్క్ కేపిటల్‌ప్రాంతాలకు దూరంగా ఉంటామని, జిపియులు వంటి వాటిపై ఫోకస్ లేదని చెపుతూనే దేశ అవసరాలకు తగినట్లుగా ఈ వృద్ధి ప్రణాళికలు అమలుచేస్తామని చెప్పడం కంపెనీ షేర్ల వృద్ధికి కలిసొచ్చింది. రిల్‌కు అనుబంధంగా ఉన్న బ్లాస్ట్ ఎస్పోర్ట్స్, రైస్ వ్యవస్థలు కూడా జాయింట్ వెంచర్‌కు వస్తున్నట్లు తెలిపారు. జియో బ్లాస్ట్ ఇందుకోసం బ్లాస్ట్ ఎస్పోర్ట్స్‌కు 50 లక్షల ఈక్విటీ వాటాలను కేటాయించింది. పదిరూపాయలు ముఖవిలువతో ఐదుకోట్లకు మించకుండా కేటాయింపులకు అనుమతించింది. దీనితో రైజ్ వాటాలు జియోబ్లాస్టలో 50శాతం మేరకు ఉంటాయి. జియోబ్లాస్ట్ రిల్ అనుబంధం కాకుండా ఒక జాయింట్ వెంచర్ కంపెనీగా నిలుస్తుంది.




# రూ.860 కోట్లకు క్రిజాక్ ఐపిఒ!




**న్యూఢిల్లీ,జూన్ 26:** స్టూడెంట్ రిక్రూట్‌మెంట్ సొల్యూషన్ ప్రొవైడర్ 'క్రిజాక్' రూ.860 కోట్ల విలువైన ఐపిఒకు వసునతన్నట్లుప్రకటించింది. వచ్చేనెల రెండోతేదీ మార్కెట్లకు విడుదలయ్యే ఐపిఒ జులై 4వ తేదీను ఇష్యూ ముగు స్తుంది. అలాగే ఒకటవ తేదీ యాంకర్ ఇన్వెస్టర్లకోసం ఇష్యూ ప్రారంభిస్తారు. అయితే కంపెనీ తన ఇష్యూధరను మాత్రం వెల్లడించలేదు. ఐపిఒ పూర్తిగా ఆఫర్‌ఫర్‌సేల్‌గా ఉంటుంది. 860 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు పింకీ అగర్వాల్ మనిష్ అగర్వాల్‌లు లిస్టింగ్‌చేసారు. ఇదే మొదటిసారి తాజా ఇష్యూ అని వెల్లడించారు. ముందు రోజే వారు డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసారు. మొత్తం 723 కోట్ల విలువైన ఈక్విటీ వాటాలను పింకీ అగర్వాల్, 137 కోట్లు మనీష్ అగర్వాల్‌లు ఐపిఒకు తెస్తున్నారు. ఆఫర్ ఫర్‌సేల్ కావడంతో క్రిజాక్ ఈ ఐపిఒనుంచి భారీ మొత్తం ఆశించ లేదు. గత ఏడాది నవంబరులోనే కంపెనీ 1000 కోట్ల నిధులు సమీకరించాలని ప్రతిపాదించింది. అయితే ఐపిఒ సైజును 860 కోట్లకు కుదించింది. ఆఫర్‌సైజ్ తగ్గించడానికి గల కారణాలు మానరతం వెల్లడికాలేదు. ముందు ఐపిఒ పత్రాలను గత ఏడాది మార్చి లో సెబీకి దాఖలుచేసింది. జులైలో సెబీ దాక్యుమెంట్లు తిప్పివేసింది. తర్వాత కంపెనీ మళ్లీ నవంబరు




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.